జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 04 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 57 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: పూర్ణిమ - 22:55:30 వరకు నక్షత్రంస్వాతి - 28:35:51 వరకు కరణంవిష్టి - 10:03:09 వరకు, బవ - 22:55:30 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధి - 21:12:02 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### హర్మ్యూజ్ జలసంధిలో 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'..

**14 పాయింట్ల ప్రతిపాదనపై తీవ్ర అనుమానాలు**

**ఇరాన్‌పై దాడులకు సిద్ధమౌతున్న ట్రంప్!?**

**మరో తప్పు చేస్తే సైనిక చర్య తప్పదు!!**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్**

**ట్రంప్ హెచ్చరికలతో మళ్లీ యుద్ధమేఘాలు!**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌పై కఠిన వ్యాఖ్యలు చేసి అంతర్జాతీయ రాజకీయాల్లో ఉద్రిక్తతలను పెంచారు. ఇరాన్

మిగతా1 2లో..

### ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ పరీక్ష

**హాజరైన 20 లక్షలకు పైగా విద్యార్థులు**

దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ యూజీ 2026 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం

మిగతా 2లో..



దేశ వ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్న నాలుగు రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇవాళ వెల్లడికానున్నాయి. తమిళనాడు, కేరళం, వెస్ట్ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజల తీర్పు ఎటు వైపు ఉంటుందోనని హైటెన్షన్ నెలకొంది. సోమవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభంకానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కిస్తారు. ఆ తరువాత ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు ప్రారంభంకానుంది. ఇప్పటికే ఎగ్జిట్‌పోల్స్ రిజల్ట్స్ పోల్స్ వెలువడగా.. ఎగ్జాట్ పోల్స్‌లో ఎవరు విజేతగా నిలుస్తారో మరికాసేపట్లో తేలిపోనుంది. పశ్చిమ బెంగాల్లో మొత్తం 294 సీట్లు ఉండగా.. అధికారంలోకి రావాలంటే 148 సీట్లు సాధించాలి. తమిళనాడులో 234 సీట్లు ఉండగా.. 118 మ్యాజిక్ ఫిగర్. కేరళంలో 140 సీట్లు ఉండగా.. మ్యాజిక్ ఫిగర్ 71. పుదుచ్చేరిలో 30 సీట్లు ఉండగా 16 సీట్లు దక్కించుకున్న పార్టీ అధికారం రానుంది.

## ఎవరు విజేతగా

# నిలుస్తారో !?

## పశ్చిమ బెంగాల్, తమిళనాడులలో నెలకొన్న ఉత్కంఠ

- నేడు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
- బంగాల్ ఫలితాలపైనే అందరి చూపు
- ఫలితాలపై జాతీయస్థాయిలో ఆసక్తి
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై ఆసక్తి
- డీఎంకేకు ప్రజలు మళ్లీ పట్టంకట్టనున్నారా?



ఎన్నికల ఫలితాల వేళ, దేశవ్యాప్తంగా రాజకీయ వాతావరణం సెగలు పుట్టిస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు గడువు దగ్గరపడుతున్న కొద్దీ, అటు ఎగ్జిట్ పోల్స్, ఇటు ముంబై బెట్టింగ్ మార్కెట్ అంచనాలు హీటెక్కిస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడులలో నెలకొన్న ఉత్కంఠ ఇప్పుడు దేశం దృష్టిని ఆకర్షిస్తోంది.పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 294 స్థానాలకు గాను మెజారిటీ మార్కు 148. ముంబై బెట్టింగ్ మార్కెట్ అంచనాల ప్రకారం, ఈసారి భారతీయ జనతా పార్టీ 175-185 స్థానాలు గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసే దిశగా ఉంది. అదే జరిగితే, మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ పదేళ్ల పాలనకు ముగింపు పలకడమే కాకుండా, బెంగాల్ మట్టిపై బీజేపీ సరికొత్త రికార్డు సృష్టిస్తుంది. మమతా బెనర్జీ 127-132 స్థానాలకే పరిమితమవుతారని బుకీలు పందాలు కాస్తున్నారు.

మిగతా 2లో..

# నేడు రాష్ట్ర కేబినెట్ భేటీ

## సీఎం అధ్యక్షతన మంత్రివర్గం భేటీ

## తుమ్మిడిహెట్టి బ్యారేజీపై చర్చించే చాన్స్



రాష్ట్ర మంత్రివర్గం నేడు సమావేశం కానుంది. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన భేటీ కానుంది. తుమ్మిడిహెట్టి బ్యారేజీపై కేబినెట్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించి, శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించాలని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమావేశంలో నిర్ణయించారు. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు నాలుగు మార్గాలు ప్రతిపాదనలో ఉన్నాయి. వీటిపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఉద్యోగులు, ఫించనర్ల సమస్యలు, డిమాండ్లపై మంత్రి మండలి చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బిల్లులు వంద రోజుల్లో క్లియర్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానికి సంబంధించిన కార్యచరణపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కొత్త ఆసరా ఫించన్లు, తెలంగాణ ఉద్యమకారుల కోసం కార్యక్రమాలు, ఇందిరమ్మ బీమా పథకం వంటి అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై కూడా మంత్రివర్గంలో చర్చ జరిగే అవకాశం ఉంది.

## కరీంనగర్‌లో జ్యువెల్లరీ షాప్ లో

# కాల్పుల కలకలం

**బంగారం కొంటామని వచ్చి కాల్పులు జరిపిన దుండగులు**

**ధైర్యంగా ఎదుర్కొన్న సిబ్బంది.. దుండగుల కోసం పోలీసుల గాలింపు**

**కాల్పుల్లో గాయపడ్డ నలుగురు సిబ్బంది**

**బంగారం ఎత్తు కెళ్ళిన దుండగులు.. దొంగల కోసం 12 ప్రత్యేక బృందాల గాలింపు**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



తెలంగాణలోకి కరీంనగర్ జిల్లాలో భారీ చోరీ జరిగింది. సినీ ఫక్కీలో కేటుగాళ్లు మాస్క్‌లు ధరించి పీఎంజే జువెల్లరీ షాపులోకి ప్రవేశించారు. అక్కడున్న సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనతో షాపులో ఉన్న సిబ్బంది టెన్షన్ కు గురయ్యారు. రెప్పపాటులో దుకాణంకు చేరుకుని వివిధ ర్యాక్ లలో ఉన్న అక్కడున్న బంగారంను దోచుకుని పారిపోయారు.ఆ తర్వాత సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. మొత్తంగా ఐదుగురు దొంగలు షాపులోకి చొరబడినట్లు గుర్తించారు.

10 లో

## యాప్‌ల పేరుతో సీఎం రేవంత్ రెడ్డి

# కొత్త నాటకాలు

## కేసీఆర్ స్కీంలు, వైఎస్సార్ పథకాలను రద్దు చేస్తారా?



- పథకాలకు తూట్లు పొడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం
- వివాదాస్పద జీఓను వెంటనే రద్దు చేయాలి
- జీవో 7పై సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

కేసీఆర్ పథకాలతో పాటు కాంగ్రెస్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలుపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య రాజకీయ దుమారం చెలరేగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీఓ 7 ద్వారా నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు వెన్నుపోటు పొడుస్తోందని బీఆర్ఎస్ తీవ్రంగా మండిపడింది. గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని ఆరోపిస్తూ, ఈ వివాదాస్పద జీఓను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల కాలంలో తెలంగాణ విద్యావ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చిందని, ఇప్పుడు ఏకంగా పేద విద్యార్థుల ఉన్నత చదువులకు వెన్నుపోటు పొడుస్తోందని కేటీఆర్

మిగతా 2లో..

## మిషన్ దృష్టి' విజయవంతం

**అంతరిక్ష రంగంలో మరో చారిత్రక ఘట్టం**

అంతరిక్ష రంగంలో మరో చారిత్రక ఘట్టం నమోదైంది. భారతదేశపు అతిపెద్ద ప్రైవేట్ ఉపగ్రహం 'మిషన్ దృష్టి'ని విజయవంతంగా ప్రయోగించారు. అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి 'స్పేస్ ఎక్స్'కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. శత్రువుల కదలికలను ఇట్టే పసిగట్టే ఈ శాటిలైట్, ఇప్పుడు పాకిస్థాన్, చైనాలకు కొత్త తలనొప్పిగా మారబోతోంది. మిషన్ దృష్టి విజయవంతం కావడంతో ప్రధానమంత్రి

మిగతా 2లో..




Image Credits: SpaceX

# రైతన్నకు కన్నీళ్లు మిగిల్చిన వాన..

- నల్గొండలో భారీ వర్షం, ఈదురుగాలుల బీభత్సం
- పలు జిల్లాల్లో ఈదురుగాలుల బీభత్సం
- పలుచోట్ల నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- తడిచి ముద్దయిన రోడ్లపై ఆరబోసుకున్న వడ్లు
- పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్లు ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. గత కొద్ది రోజులుగా ఎండవేడిమితో అల్లాడుతున్న ప్రజలకు వర్షాలు కాస్త ఉపశమనం కల్పించాయి. పలు జిల్లాల్లో ఈదురుగాలుల ధాటికి చెట్లు, విద్యుత్ స్తంబాలు నేలకొరిగాయి. మంచిర్యాల జిల్లా మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాల్లో ఈదురు గాలులు ఒక్కసారిగా బీభత్సం సృష్టించాయి. ఒక్కసారిగా విపరీతమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలతో కోల్ బెల్ట్ రహదారిపై పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. పలువురి ఇంటి పైకప్పు రేకులు

మిగతా 12లో..



# సంపాదకీయం

## శాంతి చర్చల పేరుతో దొంగాట!

ప్రపంచం శాంతిగా ఉండడం అటు అమెరికాకుకు, ఇటు ఇజ్రాయిల్‌కు ఇష్టం లేనట్లుగా ఉంది. తానో శాంతి కాముకుడినని చెప్పుకున్న ట్రంప్ చేస్తున్న చర్యలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అశాంతిలోకి నెట్టాయి. దాదాపు రెండు నెలలు కావస్తుందో. ఇరాన్‌పై దాడిని ప్రారంభించిన ఫిబ్రవరి 28 నుంచి ఎప్రిల్ 28 వరకు ..పరిస్థితులు గమనిస్తూ ఇద్దరూ రావణ కుంభకర్ణుల్లా ప్రపంచం మీద విరుచుకు పడుతున్నారు. ఇరాన్ ప్రత్యక్షంగా మిగతా దేశాలు పరోక్షంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అయినా రక్తం మరిగిన పులిలా ఈ ఇద్దరూ తమ పంతాన్ని వీడడం లేదు. యుద్ద ముగింపు కోసం ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తు న్నారు. శాంతి చర్చల పేరిట ఇరాన్‌ను గుప్పిట పెట్టుకోవాలని చూస్తున్నారు. గల్ఫ్ చమురు ఉత్పత్తిలో ఎదురవుతున్న అంతరాయం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కుదిపేస్తోంది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తలెత్తడానికి ముందు ఉత్పత్తి అయిన ముడి చమురుతో పోలిస్తే రోజుకు సుమారు 14.5 మిలియన్ బ్యారల్స్ ఉత్పత్తి నిలిచిపోయింది. అంటే ఘర్షణకు ముందు జరిగిన ఉత్పత్తిలో 57 శాతం పడిపోయిందని తెలుస్తోంది. పనిలోపనిగా భారత్ చైనాలను నరక కూపాలని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన మూర్ఖత్వాన్ని బయటపెట్టాయి. ఇరాన్‌పై ఒత్తడి పెంచడం తప్ప ఇప్పటి వరకు జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. రసాయన ఆయుధాలు ఉన్నాయని గతంలో ఇరాక్‌పై దాడి చేసి, ఇరాక్ అధ్యక్షుడు సద్దం హుస్సేన్‌ను బలి తీసుకున్నారు. అక్కడ రసాయన ఆయుధాలు లేవని తేలింది. ఇప్పుడు ఇరాన్‌లో యురేనియం ఉందని, అణ్వాయుధాలు ఉన్నాయని బుకాయించి ఇరాన్‌పై పనిగట్టుకుని దాడి చేశారు. దేశాధినేత ఖమేనని మట్టుపెట్టారు. రెండు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడ్డా పట్టించుకోవడం లేదు. స్వదేశంంలో ట్రంప్‌కు విపరీతమైన వ్యతిరేకత వస్తున్నా లెక్క చేయడం లేదు. ఈ క్రమంలో ఇస్లామాబాద్ వేదికగా శాంతి చర్చలు ముందుకు సాగడం లేదు. అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మోహరింప జేస్తోంది. హర్మ్యూజ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇరాన్‌ను దిగ్బంధించే యత్నాలను యానుకో లేదు. ఇరాన్, అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అంగీకరించాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇదే అంశంపై విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయకూడదన్నదే తమ ఏకైక లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా, ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు ఓ మీడియా వెల్లడించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదన్న తన షరతును ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇరాన్ తమను టెలిఫోన్‌లో సంప్రదించవచ్చునని, వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మాట్లాడవచ్చునని ట్రంప్ చెప్పారు. హోర్ముజ్ జలసంధి నుంచి మందుపాతరలను తొలగించే పనిలో అమెరికా నౌకాదళం నిమగ్నమైందని ట్రంప్ తెలిపారు. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్‌ను పాకిస్తాన్‌కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా అన్నది అనుమాన మేనని కూడా అన్నారు. ఇకపోతే త్తిడి, బెదిరింపు, స్వాధీనాల నడుమ ఒప్పందం ఎలా సాధ్యపడుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రశ్నించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో జరిపిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారని ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ తెలిపింది. చర్చలు, కాల్పుల విరమణ సందర్భాల్లో అమెరికా పదేపదే ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నదని, నిర్బంధాలకు తెగబడుతోందని ఆయన అన్నారు. ఇరాన్ ఓడరేవులపై నిషేధం కాల్పుల విరమణ అవగాహనకు తూట్లు పొడవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను తనకు అప్పగించాలని అమెరికా కోరుతుండగా ఇరాన్ ససేమిరా అంటోంది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా ఆంక్షలు ఎత్తివేసే వరకూ హోర్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ఇరాన్ తేల్చి చెప్పింది.

### ఎవరు విజేతగా

# నిలుస్తారో !?

మొదటిపేజీ తరువాయి..

నందిగ్రామ్ వంటి కీలక స్థానాల్లో సువేందు అధికారి హవా కొనసాగుతుందని బెట్టింగ్ రాయుళ్లు నమ్మకంగా ఉన్నారు. తమిళనాడు రాజకీయాల్లో ఎప్పుడూ లేని విధంగా ముక్కోణపు పోటీ కనిపిస్తోంది. మొత్తం 234 స్థానాల్లో డీఎంకే 145-155 స్థానాలతో మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అంచనాలు చెబుతున్నాయి. అయితే, ఈసారి అందరి కళ్లు నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పైనే ఉన్నాయి. విజయ్ పార్టీ 7-9 స్థానాలు సాధిస్తుందని ప్రాథమిక అంచనాలు ఉన్నప్పటికీ, యువత ఓట్లు చీలితే ఫలితాలు తలకిందులయ్యే అవకాశం ఉంది. అటు ఏఐఏడీఎంకే కేవలం 45-65 సీట్లకే పరిమితం కావొచ్చని మార్కెట్ జోస్యం చెబుతోంది. అస్సాంలో బీజేపీ ఆధిపత్యం చెక్కుచెదరనట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ నేతృత్వంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం దిశగా దూసుకెళ్తోంది. 126 స్థానాల్లో బీజేపీ కూటమికి 85-92 సీట్లు వచ్చే అవకాశం ఉండగా, కాంగ్రెస్ 34-38 స్థానాలకే సరిపెట్టుకోవచ్చని బుకీలు అంచనా వేస్తున్నారు. ఈ దిశగా బెట్టింగ్ జోరందుకుంది. మరోవైపు, దశాబ్దాల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కేరళ ఓటరు మళ్లీ మార్పు కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఎల్‌డీఎఫ్ కు షాక్ ఇస్తూ, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 78-85 స్థానాలతో అధికారాన్ని చేజిక్కించుకోనుందని బుకీలు అంచనా వేస్తున్నారు. ఇక్కడ బీజేపీ 2-3 స్థానాలు గెలుచుకుంటాయని భావిస్తున్నారు. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో 30 స్థానాలకు గాను ఎన్డీఏ (చీణూ) 15-18 సీట్లు, ఇండియా కూటమి 14-17 సీట్లతో హోరాహోరీగా తలపడుతున్నాయి. ఇక్కడ స్వతంత్ర అభ్యర్థులు కింగ్ మేకర్లుగా మారే అవకాశం ఉంది.

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. హోరాహోరీ ప్రచారం, రికార్డు స్థాయి పోలింగ్, టీఎంసీ- బీజేపీ మధ్య గట్టిపోటీ నెలకొందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాల మధ్య సోమవారం ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు మొదలుకానుంది. నాల్గోసారి మళ్లీ అధికారం చేపట్టాలని అధికార టీఎంసీ భావిస్తుండగా, చరిత్రాత్మక విజయంతో బంగాల్ గడ్డపై తొలిసారి కాషాయ జెండా ఎగరేయాలని బీజేపీ పట్టుదలతో ఉంది. గత ఎన్నికల్లో ఉనికి కోల్పోయిన సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు కూడా ఈసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. బంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకుగానూ 293 నియోజకర్గాల ఫలితాలు సోమవారం వెలువడనున్నాయి. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని 'ఫల్తా' నియోజకవర్గంలో ఎన్నికల అక్రమాల కారణంగా పోలింగ్‌ను ఈసీ రద్దుచేసింది. అక్కడ ఈనెల 21న రీ-పోలింగ్, మే 24న కౌంటింగ్ జరగనుంది. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని 2నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో శనివారం రీపోలింగ్ ముగిసింది. 87శాతం ఓటింగ్ నమోదైంది. రెండు విడతల పోలింగ్ ముగిసిన తర్వాత కూడా బంగాల్‌లో రాజకీయంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రధానపోటీదారులైన ్వీజ, దీజీూలు కూడా తమదే విజయమని ధీమా వ్యక్తం చేశాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బంగాల్‌లో 92.47 శాతం ఓటింగ్ జరగడం ఇదే తొలిసారి. 2.5లక్షల మంది కేంద్ర పారా మిలిటరీ బలగాలు, రాష్ట్ర పోలీసుల భారీ బందోబస్తు మధ్య చెదురుమదురు ఘటనలు మినహా రెండు విడతల్లో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 77 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరగనుంది. కోల్‌కతాలోని 11 నియోజకవర్గాలకుగానూ 5 ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఈవీఎంలు ట్యాంపరింగ్ అయ్యే అవకాశం ఉందన్న టీఎంసీ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ టీవీలతోపాటు మూడంచెల భద్రత, 165మంది అదనపు కౌంటింగ్ అబ్జర్వర్లు, 77మంది పోలీస్ అబ్జర్వర్లను రంగంలోకి దించామని అధికారులు తెలిపారు. క్యూఆర్ కోడ్ పాస్ ఉన్న వారినే కౌంటింగ్ హాల్‌లోకి అనుమతించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. మొబైల్ ఫోన్లను పూర్తిగా నిషేధించారు. ఇప్పుడు అందరి దృష్టి 'భవానీపుర్' నియోజకవర్గంపైనే నెలకొంది. సీఎం మమతా బెనర్జీ, బీజేపీ సీనియర్ నేత సువేందు అధికారి ఇక్కడ బరిలో ఉన్నారు. దీనికి సంబంధించిన కౌంటింగ్ సఖావత్ మెమోరియల్ కేంద్రంలో జరగనుంది. మరోవైపు ఓట్ల లెక్కింపు నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించింది. ఎన్నికల ఫలితాల సమయంలో హింస చెలరేగే అవకాశమున్న 11 జిల్లాలను అత్యంత సున్నితమైన ప్రాంతాలుగా గుర్తించింది. ఆయా జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించి, భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు ప్రకటించింది. ఈ జాబితాలో ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, ఉత్తర 24 పరగణాలు, కూచ్ బెహార్, మాల్దా, నాడియా, బీర్‌భూం, పశ్చిమ మేదినీపూర్, హుగ్లీ వంటి జిల్లాలు ఉన్నాయి. ఫలితాలు వెలువడే సమయంలో ఎటువంటి హింస, అల్లర్లు జరగకుండా ఉండేందుకు అన్ని కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలను హై అలర్ట్‌లో ఉంచినట్లు అధికారులు వివరించారు. యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వెల్లడికి సమయం ఆసన్నమైంది. సోమవారం ఓట్ల లెక్కింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి ఎన్నికల్లో అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేతో పాటు ప్రముఖ నటుడు విజయ్ పార్టీ 'టీవీకే' రంగంలోకి దిగడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. డీఎంకేకు ప్రజలు మళ్లీ పట్టంకట్టనున్నారా? లేక ప్రతిపక్ష అన్నాడీఎంకే మళ్లీ పుంజుకుంటుందా? లేదా విజయ్ సరికొత్త చరిత్ర లిఖించనున్నారా? ఈ ప్రశ్నలకు సోమవారమే జవాబు దొరకనుంది.

ఏప్రిల్ 23న తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ ముగిసింది. 4 వేల 23 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని జుఎవీలలో ఓటర్లు నిక్షిప్తం చేశారు. సోమవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో కౌంటింగ్ ప్రారంభమవుతుంది. సరిగ్గా 8 గంటల 30 నిమిషాలకు ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది. ఈవీఎంల కోసం ప్రత్యేకంగా 234 కౌంటింగ్ హాళ్లను సిద్ధంచేశారు. పోస్టల్ బ్యాలెట్లు, జుూదీూ ఓట్లను లెక్కించేందుకు మరో 240 హాళ్లు కేటాయించారు. మొత్తం 3వేల 324 కౌంటింగ్ టేబుళ్లపై ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. ప్రతి నియోజకవర్గానికి ఒకరు చొప్పున మొత్తం 234 మంది కౌంటింగ్ అబ్జర్వర్లను ఈసీ నియమించింది. 4వేల 624 మంది మైక్రో-అబ్జర్వర్లు, 10వేల 545 మంది కౌంటింగ్ సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైన ఈ పరీక్ష, సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 552 నగరాలు, 14 అంతర్జాతీయ కేంద్రాల్లో కలిపి సుమారు 20 లక్షల మందికి పైగా విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ కోసం ఎన్‌టీఏ కట్టుదిట్టమైన



ఏర్పాట్లు చేసింది. విద్యార్థులను ఉదయం 11 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. మధ్యాహ్నం 1:30 గంటలకు గేట్లు మూసివేసి, ఆ తర్వాత వచ్చిన వారిని లోపలికి అనుమతించలేదు. పరీక్ష కేంద్రాల వద్ద డ్రెస్ కోడ్‌తో పాటు, ఇతర నిబంధనలను కఠినంగా అమలు చేశారు. అడ్మిట్ కార్డు, ఫొటో, ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉన్నవారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించారు. విద్యార్థులకు 1:45 గంటలకు ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ షీట్లు అందజేసి, 2 గంటలకు పరీక్ష ప్రారంభించారు. పరీక్ష ముగియడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## హర్మ్యూజ్ జలసంధిలో 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'..

మొదటిపేజీ తరువాయి..

తప్పుగా ప్రవర్తిస్తే మళ్లీ సైనిక దాడులు ప్రారంభించే అవకాశముందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ ఫ్లోరిడాలో ఎయిర్ ఫోర్స్ వన్ ఎక్కే సమయంలో మీడియాతో మాట్లాడిన ట్రంప్, అవసరమైతే మిలిటరీ యాక్షన్ మళ్లీ చేపట్టడాన్ని తిరస్కరించలేమన్నారు. "ఇరాన్ ఏదైనా తప్పు చేస్తే, లేదా పరిస్థితులు అదుపు తప్పితే మళ్లీ దాడులు జరగవచ్చు. అది పూర్తిగా ఒక అవకాశమే" అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితులను పరిశీలిస్తున్నామని, వెంటనే నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. ఇరాన్‌తో జరుగుతున్న చర్చల గురించి కూడా ట్రంప్ స్పందించారు. చర్చలు కొనసాగుతున్నప్పటికీ, తెహ్రాన్‌లో స్పష్టమైన నాయకత్వం లేకపోవడం సమస్యగా మారిందన్నారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ, ఈ 14 పాయింట్ల ప్రణాళిక పూర్తి వివరాలు ఇంకా తనకు అందలేదని ట్రంప్ చెప్పారు. "ప్రస్తుతం దాని కాన్సెప్ట్ గురించి మాత్రమే చెప్పారు. పూర్తి వివరాలు త్వరలో వస్తాయి. చూసి తర్వాత నిర్ణయం చెబుతాను" అని అన్నారు. ఇరాన్ ప్రతిపాదనలో యుద్ధాన్ని పూర్తిగా ముగించే విధంగా సమగ్ర ప్రణాళిక ఉందని సమాచారం. లెబనాన్ వంటి ప్రాంతాల్లో కూడా శాంతి నెలకొల్పే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది. అమెరికా ముందుగా ఇచ్చిన 9 పాయింట్ల ప్రతిపాదనలో రెండు నెలల కాలపరిమితితో కాల్పుల విరమణ సూచించగా, ఇరాన్ మాత్రం 30 రోజుల్లోనే శాశ్వత పరిష్కారం కావాలని పట్టుబడుతోంది. ఇక యూరప్‌తో అమెరికా సంబంధాల విషయానికొస్తే, ట్రంప్ వ్యాఖ్యలు మరింత వివాదాస్పదంగా మారాయి. ముఖ్యంగా ఫ్రెడ్‌రిచ్ మెర్జ్‌పై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. జర్మనీ దేశీయ సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. జర్మనీ చాన్సలర్ మెర్జ్ పనితీరు సరిగా లేదని



ట్రంప్ విమర్శించారు. "అక్కడ ఇమ్మిగ్రేషన్, ఎనర్జీ, ఉక్రెయిన్ సమస్యలు ఉన్నాయి. వాటిని చూసుకోవాలి" అని అన్నారు. ఇరాన్ విషయంలో అమెరికాను విమర్శించడం సరికాదని కూడా ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో జర్మనీలో ఉన్న అమెరికా సైనిక బలగాలను తగ్గించేందుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే 5,000 మంది సైనికులను వెనక్కి పిలవాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ, అది ఇంకా పెరిగే అవకాశం ఉందని ట్రంప్ స్పష్టం చేశారు. "మేము చాలా పెద్ద స్థాయిలో తగ్గిస్తున్నాం. 5,000 కంటే ఎక్కువే తగ్గిస్తాం" అని తెలిపారు. ఈ నిర్ణయం యూరప్ దేశాలతో అమెరికా మధ్య ఉన్న విభేదాలను మరింత పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఇరాన్‌పై సైనిక చర్యల విషయంలో యూరప్ దేశాలు పూర్తి మద్దతు ఇవ్వకపోవడం అమెరికాకు అసంతృప్తిని కలిగించినట్లు తెలుస్తోంది. ఇక ఇటలీ, స్పెయిన్ వంటి దేశాల నుంచి కూడా అమెరికా సైనిక బలగాలను ఉపసంహరించుకునే అవకాశాన్ని ట్రంప్ సూచించారు. ఈ చర్యలు నాటో కూటమిలో విభేదాలకు దారితీయవచ్చని అంతర్జాతీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### యాప్‌ల పేరుతో సీఎం రేవంత్ రెడ్డి

# కొత్త నాటకాలు

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. 'రాష్ట్రంలోని 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు కొండంత అండగా నిలిచే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వం భయంకరమైన కుట్ర చేస్తోంది. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 7 ముమ్మాటికీ ఈ పథకానికి పాతరేసేందుకు తెచ్చిన చీకటి జీఓ అని, దీనివల్ల లక్షలాది మంది పేద తల్లిదండ్రులకు కంటి మీద కునుకు కరువైంది. ఇప్పటికే గురుకుల వ్యవస్థ నిర్వీర్యం కావడం వల్ల 142 మందికి పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, కనీసం సరైన భోజనం కూడా అందించలేని చేతకాని పాలన సాగుతోందని' కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. 'గతంలో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా కొనసాగించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూశారు. కానీ నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి గ్రహణం పట్టింది. వన్ టైమ్ సెటిల్ మెంట్, టోకెన్లు, కమిటీల పేరిట కాలయాపన చేస్తూ గత 30 నెలల్లో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఇప్పుడు ఉన్నట్టుండి విద్యార్థుల ఖాతాల్లో నేరుగా ఫీజులు జమ చేస్తామనడం ప్రజలను నమ్మించే బూటకపు మాటలే. 2026-27 విద్యాసంవత్సరానికి తెచ్చిన కొత్త మార్గదర్శకాలు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా ఉన్నాయి. రూ. 3.75 లక్షల కోట్ల అప్పులు చేసినప్పటికీ రూ. 10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం. ఇప్పటికే మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టి అన్నదాతల వెన్నువిరిచిన ఈ ప్రభుత్వం.. ఇప్పుడు ఫీజుల పథకానికి మంగళం పాడేందుకు అడ్డదారులు వెతుకుతోంది. విద్యార్థుల కోసం చేసే ఖర్చును భవిష్యత్తుపై పెట్టే పెట్టుబడిగా చూడాలే తప్ప భారంగా భావించడం సిగ్గుచేటు. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండివైఖరిని వీడాలని, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే జీఓ 7ను తక్షణమే వెనక్కి తీసుకుని విద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో 14 లక్షల మంది విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున సమరశంఖం పూరిస్తామని' కేటీఆర్ హెచ్చరించింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీలను గాలికొదిలేసి, ఉన్న పథకాలను కూడా ఊడగొట్టడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. యూరియా సంక్షోభం నుంచి తప్పించుకోవడానికి యాప్‌ల పేరుతో కొత్త నాటకాలు ఆడినట్లే, ఇప్పుడు ఫీజుల పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ఈ జీఓను తెచ్చారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలో ఉన్న బడుగు బలహీనవర్గాల విద్యార్థులను ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, పేద విద్యార్థుల గొంతు నొక్కితే మంత్రులు రోడ్లపై తిరగలేరని తన లేఖలో హెచ్చరించారు.

## మిషన్ దృష్టి' విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. 190 కిలోల బరువున్న 'మిషన్ దృష్టి'ని బెంగళూరుకు చెందిన ప్రైవేట్ స్టార్టప్ సంస్థ 'గెలాక్స్‌ఐ' రూపొందించింది. భారత ప్రైవేట్ కంపెనీ నిర్మించిన ఇప్పటివరకు అతి పెద్ద ఉపగ్రహంగా నిలిచింది. ఇది ఆప్టోసార్ అనే ప్రత్యేక హైబ్రిట్ వ్యవస్థ. అందులో ఎలక్ట్రో-ఆప్టికల్ (ఈఓ) , సింథటిక్ ఎపర్చర్ రాడార్ (ఎస్‌ఏఆర్) సెన్సర్ల సాంకేతికతో పనిచేస్తుంది. ప్రపంచ అంతరిక్ష చరిత్రలో ఈ తరహా టెక్నాలజీతో పనిచేసే మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషం. సాధారణ ఉపగ్రహాలు కేవలం వెలుతురు ఉన్నప్పుడు మాత్రమే స్పష్టమైన చిత్రాలను తీయగలవు. అయితే 'మిషన్ దృష్టి' మాత్రం పగలు, రాత్రి అనే తేడా లేకుండా వాతావరణం ఎలా ఉన్నా అత్యంత స్పష్టమైన చిత్రాలను పంపే సామర్థ్యం కలిగి ఉంది. ఇందులో ఉన్న 'సింథటిక్ అపర్చర్ రాడార్' దట్టమైన మబ్బులను సైతం చీల్చుకుని, ఎలాంటి లైటింగ్ లేని కటిక చీకటిలోనూ భూమిపై ఉన్న వస్తువులను స్పష్టంగా ఫోటోలు తీయగలదు. శత్రువుల బంకర్లు, వాహనాల కదలికలు, సరిహద్దుల్లో చొరబాట్లను ఎప్పటికప్పుడు అత్యంత కచ్చితత్వంతో దృష్టి శాటిలైట్ పసిగట్టగలదు. ఇది ఏకకాలంలో ఆప్టికల్, రాడార్ డేటాను సేకరించి, అవుట్‌పుట్‌లను ఒకే చిత్రంగా మిళితం చేస్తుంది. దీంతో సాధారణ ఉపగ్రహాల కంటే 3 రెట్లు ఎక్కువ ఉపయోగకర సమాచారం లభిస్తుంది. మిషన్ దృష్టి ద్వారా ప్రకృతి విపత్తుల సమయంలో సహాయం, వ్యవసాయ పర్యవేక్షణ, సరిహద్దు భద్రత, మౌలిక వసతుల ప్రణాళిక లాంటివి మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు. భారత అంతరిక్ష సంస్థ ఇస్రో ప్రస్తుతం నిర్వహిస్తున్న 29 భూమి పరిశీలన ఉపగ్రహాలకు ఇది అనుబంధంగా పనిచేస్తుంది. 'దృష్టి' శాటిలైట్ అందుబాటులోకి రావడం పాకిస్థాన్, చైనాలకు నిజంగా పెద్ద తలనొప్పిగా మారే అవకాశం ఉంది. రక్షణ రంగంలో నిఘా కోసం ఇకపై విదేశీ




శాటిలైట్లపై ఆధారపడాల్సిన అవసరం భారత్‌కు ఉండదు. 'ఆపరేషన్ సిందూర్' వంటి సమయాల్లో బాంబు దాడుల నష్టాన్ని అంచనా వేయడానికి విదేశీ శాటిలైట్లపై ఆధారపడాల్సి వచ్చేది. ఇటీవల ఇరాన్ యుద్ధం సమయంలో దాడుల ఫోటోలను ఎవరితోనూ పంచుకోవద్దని విదేశీ సంస్థలను అమెరికా ఆదేశించింది. ఇలాంటి పరిస్థితుల్లో దేశ సార్వభౌమాధికారం కాపాడుకోవాలి అంటే సొంత కళ్లు అంతరిక్షంలో ఉండాలి.

## సేవాబారతి ఆశ్రమ విద్యార్థుల ఘన విజయం

- 10వ తరగతి ఫలితాల్లో మెరుగైన ప్రతిభ
- బీజేపీ నేతల అభినందనలు



**మంచిర్యాల, 3, మే (ప్రజాజ్యోతి) :** సేవాబారతి - ఏకలవ్య ఆశ్రమంలో చదువుతున్న మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, సేవాబారతి అధ్యక్షుడు ఒడ్నాల లక్ష్మి నారాయణ, కార్యదర్శి ఆనంద్ రావు, సభ్యురాలు సుప్రజ కలిసి శనివారం అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సేవాబారతి ఆశ్రమాల్లో మంచిర్యాల ఆశ్రమ పాఠశాలకు చెందిన మెట్టుపల్లి రాజేష్ అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవడం విశేషమని కొనియాడారు.విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశిస్తూ, సేవాబారతి సంస్థ అందిస్తున్న విద్యా సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఎఫ్, ఈఎస్ఐ నిధుల మంజూరుకు ఎమ్మెల్యేకు కార్మికుల కృతజ్ఞతలు



**మంచిర్యాల, 3, మే (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన బిల్ కలెక్టర్లు, లైన్మెన్ సహా మొత్తం 141 మంది కార్మికులకు 2019 నుంచి 2026 వరకు రావలసిన పీఎఫ్, ఈఎస్ఐ నిధులుగా రెండు కోట్ల పైచిలుకు మొత్తాన్ని మంజూరు చేసిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు అలాగే కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ కు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు సుదుమల్ల హరికృష్ణ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి సీసీ చౌరస్తాలో ఎమ్మెల్యేకు పాలాభిషేకంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాలీద్, యూనియన్ అధ్యక్షులు కొయ్యల వెంకటి, గణేష్, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై, తమకు రావలసిన నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన గాజుల రవిని సన్మానించిన దరువు భోజన్న



**సారంగాపూర్, మే 03, ప్రజాజ్యోతి :** నిర్మల్ మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నుకోబడిన కో ఆప్షన్ సభ్యులు గాజుల రవికుమార్‌కి ఉత్తమ కళాకారుడి అవార్డు, రివార్డు గ్రహీత తెలంగాణ దూందాం కళాకారులూ దరువు టేకులపల్లి భోజన్న(దరువు)మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం, పూలమొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి

- సుగుణక్కకు సావర్ కేడ సర్పంచ్ వినతి
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న డీసీసీ అధ్యక్షురాలు



**ఆసిఫాబాద్, మే 3 ప్రజాజ్యోతి :** సావర్ కేడ గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ కావుడే తులసిరామ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ అనక దేవురావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను కలిశారు. కెరమెరి మండలంలోని సావర్ కేడ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం అత్యవసరమని, మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. గ్రామస్తుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన సుగుణక్క, సమస్యలను పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జిల్లాలో ప్రశాంతంగా నీట్ పరీక్ష

**316 మందికి 313 మంది హాజరు**

**పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ హరిత**





**ఆసిఫాబాద్, మే 3 ప్రజాజ్యోతి :** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకపూర్‌లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో 316 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 313 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. అభ్యర్థులను అడ్మిట్ కార్డుతో పాటు ప్రభుత్వ గుర్తింపు గల ఒరిజినల్ ఐడీ కార్డుతో అనుమతించామని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి చేతి రుమాలు, మొబైల్ ఫోన్, చేతి గడియారం, బెల్టు, ఉంగరం, గొలుసు, చెవిపోగులు, ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్ పరికరాలు, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్‌ను అనుమతించలేదన్నారు. పరీక్ష ప్రారంభం నుంచి చివరి వరకు వీడియో రికార్డ్ చేశామని, కేంద్రంలో 22 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. 28 మంది ఇన్విజిలేటర్లు, ఒక పరిశీలకుడు, ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు విధులు నిర్వహించారని వివరించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వినూత్న రామగుండం కోల్ మైన్‌కు పర్యావరణ అనుమతులు

- ఏడాదికి 210 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో సింగరేణి భారీ ప్రాజెక్టు

**మంచిర్యాల, 3, మే (ప్రజా జ్యోతి) :** సింగరేణి సంస్థ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వినూత్న మైన రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ ప్రాథమిక అనుమతులు మంజూరు చేయడానికి అంగీకారం తెలిపింది. ఈ మేరకు శుక్రవారం సింగరేణి యాజమాన్యానికి సమాచారం అందగా, మరో 10 రోజుల్లో పూర్తి అనుమతి పత్రాలు అందనున్నాయి. సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి మార్గ నిర్దేశంలో డైరెక్టర్లు, అధికారులు చేసిన కృషి ఫలించింది.సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా ఏడాదికి 210 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యంతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు ప్రాథమిక పర్యావరణ అనుమతులు లభించడం పట్ల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. మూతపడు తున్న పాత గనుల ఉత్పత్తిని భర్తీ చేయడంతో పాటు, ఇప్పటికే అనుమతులు ఉన్న 2 ఓపెన్ కాస్ట్ గనులు, 3 భూగర్భ గనుల పరిధిలోని 314.98 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను సద్వినియోగం చేసేందుకు ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రధానంగా రామగుండం ఎన్టీపీసీతో పాటు ఇతర బొగ్గు ఆధారిత పరిశ్రమలకు సరఫరా చేయనున్నారు. ప్రకృతి వరమైన బొగ్గును గరిష్టంగా వెలికి తీయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది.మూత పడిన జీడీకే-10 ఇంక్లైన్ గనిలో మిగిలి ఉన్న 56.79 మిలియన్ టన్నుల బొగ్గు, త్వరలో మూతపడనున్న వకీల్ పల్లి గనిలో మిగిలి ఉండే 28.99 మిలియన్ టన్నుల బొగ్గును ఓపెన్ కాస్ట్ గనులుగా మార్చి తవ్వను న్నారు. అలాగే రామగుండం ఓసీ-1 విస్తరణ ఫేజ్-2 ప్రాంతంలో రక్షణ నిమిత్తం వదిలేసిన 25.98 మిలియన్ టన్నుల బొగ్గు, ఇతర ప్రాంతాల్లోని 3.90 మిలియన్ టన్నుల బొగ్గుతో పాటు ఓసీ-2 విస్తరణ, అడ్రియాల షాఫ్ట్ అండర్ గ్రౌండ్ గనుల సరిహద్దుల్లో మిగిలి ఉన్న నిల్వలను కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా తవ్వను న్నారు.ఈ ప్రాజెక్టులో ఓపెన్ కాస్ట్ ప్రాంతాల నుంచి 182.28 మిలియన్ టన్నులు, భూగర్భ గనుల నుంచి 132.70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయనున్నారు. సగటు బొగ్గు గ్రేడు జీ-10గా గుర్తించబడింది. మొత్తం 5 గనుల పరిధిలోని బొగ్గును తవ్వేందుకు అదనపు అనుమతులతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది.ప్రాజెక్టు అమలులో భాగంగా మొదట జీడీకే-10 ఇంక్లైన్ గనిని ఓపెన్ కాస్ట్ గనిగా మార్చి షావెల్- డంపర్ పద్ధతిలో తవ్వకాలు చేపడతారు. తవ్వకాలలో వచ్చే ఓవర్ బర్డెన్ మట్టిని ఇప్పటికే తవ్వకం పూర్తైన ఖాళీ ప్రదేశాల్లోనే నింప నున్నారు. అనంతరం వకీల్ పల్లి గనిని కూడా ఇదే విధంగా అభివృద్ధి చేస్తారు. ఈ ప్రక్రియ పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. లాంగ్ వాల్, కంటిన్యూయస్ మైనర్, బోర్డర్ మైనింగ్, రోడ్ హెడ్డర్ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులతో తవ్వకాలు నిర్వహించ నున్నారు. ఈ ప్రాజెక్టుకు 4326.08 హెక్టార్ల భూమి అవసరమవుతుండగా, రూ. 2,194.05 కోట్ల పెట్టుబడితో అమలు చేయనున్నారు. మొత్తం 5,403 మంది సింగరేణి ఉద్యోగులతో పాటు 600 మంది కాంట్రాక్ట్ సిబ్బంది పని చేయనున్నారు.మూత పడుతున్న గనుల నేపథ్యంలో ఉత్పత్తి లోటును భర్తీ చేయడం తో పాటు ఉద్యోగులకు ఉపాధి కల్పించడంలో ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. ముఖ్యంగా రామగుండంలోని ఎన్టీపీసీకి బొగ్గు సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు ఇది దోహదపడనుంది. సింగరేణి సంస్థకు ఆర్థికంగా, వ్యాపారపరంగా ఈ ప్రాజెక్టు ఒక వరంగా నిలవనుందని అధికారులు అభిప్రాయపడు తున్నారు.

## ఎండిపోతున్న నీటి కుంటలు రోడ్లపైకి వస్తున్న మూగజీవాలు





**నేరడిగొండ, మే 03 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలంలోని కుప్టి ఘాట్ ప్రాంతంలో 44వ జాతీయ రహదారిపై శనివారం ఒక మూగజీవానికి తృటిలో ప్రాణాపాయం తప్పింది. అటవీ ప్రాంతంలో పశుగ్రాసం కొరత, తీవ్రమైన దాహంతో నీటి కోసం జాతీయ రహదారిని దాటుతున్న క్రమంలో ఓ ఆవు (లేదాదూడ) గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదానికి గురైంది.

**ఘటన వివరాల్లోకి వెళితే..** వేసవి తాపం మరియు అటవీ ప్రాంతంలో నీటి వనరులు ఎండిపోవడంతో, అటవీ ప్రాంతంలోని పశువులు నీటి కోసం తరచుగా నేషనల్ హైవే రోడ్డును దాటుతున్నాయి. ఈ క్రమంలో వేగంగా వచ్చే వాహనాలు వీటిని ఢీకొంటున్నాయి. తాజాగా కుప్టి ఘాట్ వద్ద రోడ్డు దాటుతున్న ఆవును ఓ వాహనం ఢీకొట్టింది. అదే సమయంలో ఆ దారి గుండా వెళ్తున్న కుమారి గ్రామ యువకుడు రామెల్లి గణేష్,గాయపడి రోడ్డుపై పడి ఉన్న ఆవును గమనించాడు. వెంటనే తన బైక్‌ను పక్కన నిలిపి, మానవత్వంతో స్పందించాడు. అటుగా వెళ్తున్న లారీలను ఆపి, లారీ డ్రైవర్ల సహాయంతో గాయపడిన ఆవును సురక్షితంగా రోడ్డు దాటించి రక్షణ కల్పించాడు. సమయానికి స్పందించి మూగజీవం ప్రాణాలు కాపాడిన గణేష్‌ను స్థానికులు మరియు వాహనదారులు అభినందిస్తున్నారు. కుప్టి ఘాట్ ప్రాంతంలో పశువులు నీటి కోసం రోడ్డు దాటుతున్న క్రమంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి వన్యప్రాణులు మరియు పశువుల కోసం అటవీ ప్రాంతంలో నీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎజండా ఒక్కటే.. జండాలు వేరు.. సింగరేణిలో మొదలైన ఇసిత్రమైన పరిస్థితి



- సింగరేణిలో సంఘాల అనైక్యతే ప్రధాన అడ్డంకా.....?
- ఒకే సమస్యలు... వేర్వేరు పోరాటాలు

**మంచిర్యాల, 3,మే (ప్రజా జ్యోతి) :** సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో సమ్మెలు, పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు ఎన్నో జరిగాయి. ఆనాటి పాత రోజుల్లో ఇలాంటి వాటికి గొప్ప చరిత్ర ఉన్నది. సింగరేణిలో ఉన్న కార్మిక సంఘాలకు కూడా మరపురాని చరిత్ర కూడా ఉన్నాయి. ప్రస్తుతం సింగరేణిలో గనులు మూతపడడం, కొత్త గనులు రాకపోవడం, సింగరేణి కార్మికుల సంఖ్య 1 లక్ష 20 వేలకు పైగా నుంచి గణనీయంగా 39 వేలకు తగ్గిపోవడం దాంతో సింగరేణి పరిరక్షణ తప్పనిసరి అయింది. యువతకు ఉపాధి కల్పించాల్సిన అవసరము ప్రభుత్వంపై ఉన్నది. కానీ సమస్యల కోసం పోరాడాల్సిన సంఘాలు ఒక ఒకే జెండా అయినా కూడా వేరువేరు జెండాలతో ముందుకుపోవడం కార్మికులకు శాపమా వరమా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ బకాయిల చెల్లింపులు వంటి కీలక అంశాలపై సింగరేణిలో ఉన్న ప్రధాన కార్మిక సంఘాలు ఒకే స్వరంతో మాట్లాడుతున్నప్పటికీ, ఆ స్వరం ఒకే వేదికపై వినిపించకపోవడం వల్ల సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే కొనసాగుతున్నాయనే అభిప్రాయం కార్మిక వర్గాల్లో వ్యక్తమవుతోంది. సింగరేణిలో ప్రస్తుతం ఏఐటీయూసీ గుర్తింపు కార్మిక సంఘంగా కొనసాగుతుండగా, ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘంగా ఉంది. బిఎంఎస్, సిఐటియు, హెచ్ఎంఎస్ వంటి ఇతర జాతీయ కార్మిక సంఘాలు కూడా కార్మిక సమస్యలపై తమదైన విధానంలో పోరాటాలు కొనసాగిస్తున్నాయి. అయితే అన్ని సంఘాలు చెబుతున్న సమస్యలు దాదాపు ఒకటే అయినప్పటికీ, పోరాటాలు మాత్రం విడివిడిగా సాగుతుండటం ఏమిటో అర్థం కాని పరిస్తితి మే రెండో వారంలో సమ్మె నోటీసు ఇస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ, అవి అమల్లోకి వస్తే పని గంటలు పెరగడం, జీతాలపై యాజమాన్యం నియంత్రణ పెరగడం, ఉద్యోగ భద్రత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. అలాగే సింగరేణిలో మెడికల్ బోర్డు పునరుద్ధరణ, మారుపేర్ల సమస్య, ప్రమోషన్లు వంటి పెండింగ్ అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మరోవైపు హెచ్ఎంఎస్ సంఘం ఆరు ప్రధాన డిమాండ్లతో సమ్మె సైరన్ మోగించింది. వీఆర్ఎస్ పునరుద్ధరణ, వారసులకు ఉద్యోగాలు, స్వంత ఇంటి పథకం అమలు, కొత్త బొగ్గు గనుల ఏర్పాటు, ఇన్‌కమ్ ట్యాక్స్ రీఫండ్, ఇంటర్నల్ భర్తీలు, కార్పొరేట్ హాస్పిటల్ నిర్మాణం వంటి అంశాలను ముందుకు తెచ్చింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించింది. ఇక్కడ ముఖ్య అంశం ఏమిటంటే ప్రస్తుతం ఈ యూనియన్ కు మాజీ ఎంపి ,ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర సేన (టిఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలి హోదాలో ఈ యూనియన్ ద్వారా సింగరేణిలోని అన్ని అంశాలపై స్పందిస్తు న్నారు, పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సంస్థ ఆర్థికంగా బలహీనపడుతోందని సిఐటియు అనుబంధ సంఘం విద్యుత్ సౌధ ముట్టడి ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చింది. సింగరేణికి రావాల్సిన విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సంస్థ ఆర్థికంగా బలహీనపడుతోందని, రక్షణ పరికరాలు, సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో జెన్కో అధికారులు నెలకు 200 కోట్ల చొప్పున చెల్లింపులు చేస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం తెలిపింది. అలాగే కారుణ్య నియామకాలు, మారుపేర్ల సమస్య, సొంతింటి పథకం, ఇన్‌కమ్ ట్యాక్స్ భారం వంటి అంశాలను కూడా ప్రస్తావించింది. ఈ మూడు ప్రధాన సంఘాల డిమాండ్లను పరిశీలిస్తే ఉద్యోగ భద్రత, వారసులకు ఉద్యోగాలు, గనుల విస్తరణ, కార్మిక సంక్షేమం, ఆర్థిక బలోపేతం వంటి అంశాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని స్పష్టమవుతోంది. అయితే ఈ అంశాలపై సమిష్టి పోరాటం జరగకపోవడం వల్లే ఫలితాలు కనిపించడం లేదని కార్మికులు అభిప్రాయపడుతున్నారు.

**- కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి (జాక్ ) పోరాడలేరా....?**

గతంలో కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వంతో చర్చలు జరిపి అనేక సమస్యలను పరిష్కరించిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం మాత్రం ప్రతి సంఘం తమదైన ఎజెండాతో ముందుకు సాగుతుండటం వల్ల ఒత్తిడి విభజన అవుతూ, ప్రభుత్వంపై ప్రభావం తగ్గుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటి పరిస్థితుల్లో సమ్మెల ప్రభావం కూడా మారిపోయింది. సమ్మె జరిగితే ఉత్పత్తి నిలిచిపోవడం, సంస్థకు ఆర్థిక నష్టం కలగడం, కార్మికులకు వేతన నష్టం వాటిల్లడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. దీర్ఘకాలంలో చూస్తే సంస్థ బలహీనపడే ప్రమాదం కూడా ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఇక వేలాది యువత కొత్త గనులు ఎప్పుడు వస్తాయా, ఉద్యోగాలు ఎప్పుడు కల్పిస్తారా అని ఎదురుచూస్తోంది. కానీ సంఘాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల కొత్త నియామకాలు కూడా ఆలస్యమయ్యే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ అనుబంధాలు కూడా ఈ పరిస్థితిపై ప్రభావం చూపుతున్నాయి. ఒకవైపు రాష్ట్ర అధికార పార్టీ అనుబంధ సంఘం, మరోవైపు కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంఘం, ఇతర జాతీయ సంఘాల మధ్య పోటీ భావన ఐక్యతకు అడ్డంకిగా మారుతోందని కార్మికులు అభిప్రాయ పడుతు న్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సింగరేణి సమస్యల పరిష్కారం కోసం అన్ని కార్మిక సంఘాలు ఐక్య వేదికపైకి రావాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీని పునరుద్ధరించి, ఒకే డిమాండ్ చార్టర్‌తో ప్రభుత్వం, యాజమాన్యంతో చర్చలు జరిపితేనే స్పష్టమైన ఫలితాలు సాధ్య మవుతాయని భావిస్తున్నారు. సమ్మెలకు ముందు సమిష్టి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వడం, కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంయుక్త పోరాటాలు నిర్వహించడం ద్వారా సింగరేణి సంస్థను బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికే అవకాశముంది.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐటీడీఎ ప్రాజెక్టు అధికారి మంద మకరందు



**కొమురం భీం జిల్లా ప్రతినిధి (వాంకిడి) మే 03 ప్రజా జ్యోతి :** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ- ఉట్నూర్ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మంద మకరందం ఆదివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## కొత్తూరుపల్లెలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జన్నారం, మే 3 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మరియు జిల్లా సహాయ సహకార అధికారి సహకారంతో జన్నారం మండలంలోని కొత్తూరుపల్లె గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం దేవునిగూడ సర్పంచి రామటెంకి రాజేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎలాంటి కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతులంతా కలిసి సదాశివ రైతు మ్యాక్స్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకుని మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం ఎమ్మెల్యే సహకారాలతో నూతనంగా నిర్వాహకులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. దీంతో ఈ ప్రాంతంలో రైతులు పండించిన ధాన్యాన్ని ఇదే కొనుగోలు కేంద్రం ద్వారా కొనడం జరుగుతుందని ఆయన తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మోహన్ రెడ్డి, దేవునిగూడ ఉపసర్పంచి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంబడి చంద్రమౌళి, గ్రామ వార్డు మెంబర్ ఎంబడి పోశన్న, కాంగ్రెస్ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## అడవి పందుల దాడిలో వరి పంట ద్వాసం - రైతు ఆవేదన



**జన్నారం, మే 3 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం తపాలాపూర్ గ్రామ సమీపంలో శనివారం రాత్రి అడవి పందులు బీభత్సం సృష్టించాయి. రైతు జెల్ల భీమయ్యకు చెందిన వరి పంటను పూర్తిగా ధ్వంసం చేశాయి.చేతికొచ్చిన వరి పంటను అడవి పందుల గుంపు దాడి చేసి సుమారు రెండు ఎకరాల వరకు పనికిరాకుండా చేసిందని బాధిత రైతు జెల్ల భీమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఒక్కరాత్రిలో నాశనమైందని వాపోయారు. ఈ ఘటనపై అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి, పంట నష్టాన్ని అంచనా వేసి తగిన నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతు కోరారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో అడవి పందుల బెడద ఉందని, అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు.

## కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని



**జన్నారం, మే 3 (ప్రజాజ్యోతి) :** శనివారం హైదరాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎండి.అస్మా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిందని కళాశాల ప్రిన్సిపాల్ విజిత్ కుమార్ తెలిపారు.ప్రథమ సంవత్సరం సీఈసీ గ్రూప్ చదువుతున్న అస్మా,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందుకుంది.కళాశాలకు, జన్నారం ప్రాంతానికి అస్మా మంచి పేరు తీసుకొచ్చిందని అయన హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఎం.విజిత్ కుమార్, బాబురావు, సాయికుమార్, రవీందర్, నాగేశ్వర, మోహన్, దేవేందర్, శశికళ, స్వరూప, కరుణాకర్, కుమారస్వామి, శివరాం విద్యార్థినిని అభినందించారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన శ్యామ్ నాయక్

- యువరాజ్ మర్మట్‌కు ఘన సత్కారం
- అభివృద్ధికి సహకారం కోరిన కాంగ్రెస్ ఇంచార్జి



**ఆసిఫాబాద్, మే 03 (ప్రజాజ్యోతి) :** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా బాధ్యతలు స్వీకరించిన యువరాజ్ మర్మట్‌ను కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ భేటీలో శ్యామ్ నాయక్, యువరాజ్ మర్మట్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జిల్లాకు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ, నియోజకవర్గ అభివృద్ధికి పరిపాలనా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగిందని తెలిపారు.

## జోగులాంబ గద్వాలలో ప్రశాంతంగా నీట్ పరీక్ష నిర్వహణ

గద్వాల మే 03(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసింది.గద్వాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,బాలికల జూనియర్ కళాశాలలతో పాటు బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 930 మంది అభ్యర్థులకు గాను 911 మంది పరీక్షకు హాజరైనట్లు నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి



తెలిపారు.ఉదయం 11 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ,విద్యాశాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు.మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించగా,అభ్యర్థులను మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు బృందం పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించింది.బాలికల జూనియర్ కళాశాల కేంద్రాన్ని ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు.అన్ని కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించినట్లు సిటీ కోఆర్డినేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శంకర్,డీఎస్పీ మొగిలయ్య,ముఖ్య పర్యవేక్షకులు వీరన్న,కృష్ణ,జహీరుద్దీన్,రేణుకా దేవి,పరిశీలకులు,రెవెన్యూ,పోలీస్,మున్సిపల్ శాఖల అధికారులు తదితరులు పాల్గొని పరీక్షను సజావుగా నిర్వహించారు.

## నీట్ పరీక్షకు మహబూబ్‌నగర్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- పరీక్షా కేంద్రాల వద్ద ఎస్పీ స్వయంగా బందోబస్తు పరిశీలన

మహబూబ్‌నగర్, మే 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) నీట్ (యుజి) ప్రవేశ పరీక్ష నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ఎన్‌టీఆర్ డిగ్రీ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ దరావత్ జానకి స్వయంగా సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ




మాట్లాడుతూ జిల్లాలో జడ్చర్లలోని ఒక కేంద్రం సహా మొత్తం 12 పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన భద్రత కల్పించినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని విధాల చర్యలు తీసుకున్నామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అదనంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామని, పరీక్షా కేంద్రాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేసినట్లు వెల్లడించారు. ఆదివారం నిర్వహిస్తున్న నీట్ పరీక్ష సందర్భంగా కేంద్రాలను స్వయంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం : సంజీవ్ ముదిరాజ్

- పెద్దార్పల్లిలో ఘనంగా గృహప్రవేశ వేడుకలు

మహబూబ్‌నగర్, మే 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) "పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం" అని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీ సిసి) అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పేర్కొన్నారు. జిల్లా పెద్దార్పల్లి గ్రామంలో నిర్మించిన



ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుడు అరవండి అశోక్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు గృహవసతి కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు స్థిరమైన నివాసం కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ బుద్దారం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జిల్లాల శేఖర్ ముదిరాజ్, బురేమోని చందు యాదవ్, మేకల శివ ముదిరాజ్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 4141 మంది హాజరుతో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షలు

మహబూబ్‌నగర్, మే 3 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి నీట్ మెడికల్ ప్రవేశ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా కట్టుదిట్టమైన



భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 12 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 4,214 మంది అభ్యర్థులకు గాను 4,141 మంది పరీక్షలకు హాజరయ్యారు. 73 మంది అభ్యర్థులు గైర్హాజర య్యారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎం.వి.ఎస్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మోడల్ బేసిక్ హై స్కూల్‌లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్షల నిర్వహణను పరిశీలించి సంబంధిత అధికారు లకు పలు సూచనలు చేశారు.

## నారాయణపేట (జి హెచ్ ఎస్ ) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006-2007 (ఎస్ ఎస్ సి ) బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

నారాయణపేట ప్రతినిధి మే 03 ప్రజా జ్యోతి నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ( జి హెచ్ ఎస్) ఆవరణలో ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల సందడి నెలకొంది. 2006–2007 విద్యా సంవత్సరానికి






చెందిన పదో తరగతి విద్యార్థులు దాదాపు రెండు దశాబ్దాల తర్వాత 'ఆత్మీయ సమ్మేళనం' పేరుతో ఒకే చోట చేరి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.
ఈ కార్యక్రమనికి ఉపాధ్యాయులు విజయరామా రావు, వెంకటయ్య, బాలప్ప, వీరయ్య, సుజాత, రాధా టీచ్చర్లు హాజరై విద్యార్థులని ఉద్యేశించి మాట్లాడారు రెండు దశాబ్దాల క్రితం విడిపోయిన స్నేహితులు, నేడు వివిధ వృత్తుల్లో స్థిరపడి మళ్లీ కలుసుకోవడం భావోద్వేగానికి గురిచేసింది. ఒకరినొకరు ఆత్మీయంగా పలక రించుకుంటూ పాఠశాల రోజుల్లో చేసిన అల్లరిని, పంచుకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. గురువులకు సన్మానం: తమను క్రమశిక్షణతో తీర్చిదిద్ది, సమాజంలో ఉత్తమ పౌరులుగా నిలబెట్టిన నాటి ఉపాధ్యాయులను ఈ సందర్భంగా విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గురువుల పాదాలకు నమస్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు.
సేవా కార్యక్రమాలపై చర్చ: కేవలం కలుసుకోవ డమే కాకుండా, తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఏ విధంగా తోడ్పడవచ్చు అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. పేద విద్యార్థులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా నిర్ణయించారు.
మధ్యాహ్నం కలిసి విందు భోజనం చేసి, ఫోటోలు దిగుతూ రోజంతా ఉత్సాహంగా గడిపారు.
ఈ కార్యక్రమంలో 2006–2007 బ్యాచ్ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు మరియు నాటి ఉపాధ్యాయ బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మళ్లీ ఏటా ఇలాగే కలుసుకోవాలని ఈ సంవత్సరం 2026–10వ తరగతిలో కే. వైశాలి ఇంగ్లీష్ మీడియం 554 మార్కులు సాధించారు, పళ్ళలో అరవింద్ 505తెలుగు ఉతిర్ణ పొందిన విద్యార్థులకు సనుమానం చేయడం జరిగింది

## మే 4 నుంచి 9 వరకు జిల్లాలో 'రైతు వారోత్సవం'

- వ్యవసాయం నుంచి పశుసంవర్ధక వరకు విభాగాల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు

మహబూబ్‌నగర్, మే 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 4 నుంచి మే 9 వరకు జిల్లాలో 'రైతు వారోత్సవం' నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. ఈ వారోత్సవం ద్వారా రైతులకు వివిధ రంగాల్లో అవగాహన కల్పిస్తూ, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై మార్గదర్శనం చేయనున్నట్లు పేర్కొన్నారు.
కలెక్టర్ వివరాల ప్రకారం కార్యక్రమాల షెడ్యూల్
మే 4: నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం
మే 5: ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపు, ప్రత్యామ్నాయ పంటలు
మే 6: బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు, సహకార సంఘాలు–ఎఫ్‌పీఓల సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు
మే 7: వ్యవసాయ క్షేత్రాలు, సౌర విద్యుత్



కేంద్రాలు (పి.ఎం. కుసుమ్), యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం
మే 8: పశుసంవర్ధక శాఖ కార్యక్రమాలు, పాడి పరిశ్రమ, పశుజాతి అభివృద్ధి, దూడల ప్రదర్శన, గడ్డి విత్తనాలు, వేసవిలో పశు సంరక్షణ
మత్స్య శాఖ ద్వారా చెరువులలో కలుపు మొక్కల నివారణ, వ్యాధుల నియంత్రణ, అధికోత్పత్తి చర్యలు
నీటిపారుదల శాఖ ద్వారా గేట్ల నిర్వహణ, ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులు, కాలువల పరిశుభ్రత
మే 9: చెరువుల శుభ్రత, కంపచెట్లు, గుర్రపు డెక్క తొలగింపు, సమతుల్య నీటి వినియోగం, కార్యాలయాల పరిశుభ్రత కార్యక్రమాలు
ప్రతి రోజు షెడ్యూల్ ప్రకారం ప్రజలు, ప్రజాప్రతినిధులు, రైతులను భాగస్వామ్యులను చేస్తూ వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, నీటిపారుదల, పశుసంవర్ధక, సహకార శాఖలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## సిపిఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎస్ ను రద్దు చేయాలి ఒపిఎస్ ను పునరుద్ధరించాలి
- టీజీ సీపీఎస్ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి
-రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ,రాష్ట్ర ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి

నాగర్ కర్నూల్ మే 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) సిపిఎస్ రద్దు చేయాలి, ఓపిఎస్ ను పునరుద్ధిం చడం తో పాటు సీపీఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్క





రించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఆదివారం తీసుకొని వచ్చినట్లు టీజీ సీపీఎస్ఈయు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామితెలిపారు.టీజీ సీపీఎస్ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి మాట్లాడుతూ సీఎంఓ పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ,రాష్ట్ర ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి భేటీ అయినట్లు తెలిపారు .ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారన్నారు. సిపిఎస్ ఉద్యోగుల తరపున టిజీ సిపిఎస్ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి, టీజీఈ జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జాక్ నాయకులు పాల్గొన్నట్లు వెల్లడించారు.సిపిఎస్ రద్దు చేయాలని ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరుతూ పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించినట్లు స్పష్టం చేశారు . పదవీవిరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగుల పిఆర్ఏఎన్ అకౌంట్ లో ఫైనల్ పేమెంట్ సెటిల్మెంట్ జరగకపోవడం తో వారికి రావాల్సిన పెన్షన్ బెనిఫిట్స్ మరియు పెన్షన్ రావడం లేదని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. సీపీఎస్ ఉద్యోగులు చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ తో పాటు ప్రభుత్వం చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ సకాలం లో చెల్లించుట గురించుట గూర్చి వివరించినట్లు వెల్లడించారు.
సీపీఎస్ ఉద్యోగులకు కరువు భత్యం వాయిదాలలో కాకుండా ఏక మొత్తంగా చెల్లించాలన్నారు.
సీపీఎస్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ ను కేంద్ర ప్రభుత్వ గజెట్ నోటిఫికేషన్ ప్రకారం 14 శాతం కు పెంచుట గురించి వివరించడం తో వివిధ డిమాండ్ల తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్ర లలో సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించారని విషయాన్ని తెలిపినట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పలు డిమాండ్లపై సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టీజీ సిపిఎస్ఈ యు గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్ లు పాల్గొన్నట్లు తెలిపారు.

## పాతేర్చేడ్ గ్రామంలో చెరువులో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

నర్వ మే 03 ప్రజా జ్యోతి : నారాయణపేట జిల్లా నర్వ మండలం పాతేర్చేడ్ గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వృద్ధురాలు చెరువులో దూకి





ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్.ఐ పబ్బతి రమేష్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతేర్చేడ్ గ్రామానికి చెందిన రోడ్డపొల్ల సాయమ్మ అలియాస్ కొత్తపల్లి సాయమ్మ (63) మే 1వ తేదీన గ్రామంలో జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి గుడిలోనే నిద్ర చేస్తానని తన కుటుంబ సభ్యులకు తెలిపింది. అయితే కుటుంబ సభ్యులు శనివారం వద్దు, మంగళవారం రోజు వెళ్ళమని సూచించారు. ఈ విషయంలో మనస్తాపానికి గురైన సాయమ్మ, మే 2వ తేదీ సాయంత్రం 5:30 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి బయటికి వెళ్ళిపోయింది. ఆమె గుడికే వెళ్లి ఉంటుందని కుటుంబ సభ్యులు భావించారు.కాగా, ఈరోజు (ఆదివారం) ఉదయం గ్రామంలోని చెరువులో ఒక గుర్తు తెలియని మహిళ శవం తేలుతున్నట్లు సమాచారం రావడంతో, సాయమ్మ కుమారుడు రోడ్డపొల్ల నరసింహులు అక్కడికి వెళ్లి చూడగా, అది తన తల్లి సాయమ్మ మృతదేహంగా గుర్తించాడు. గుడికి వెళ్లే విషయంలో గొడవ జరగడంతో మనస్తాపం చెంది సాయమ్మ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు కుమారుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. తమకు ఎవరిపైనా అనుమానం లేదని ఆయన తెలిపారు.నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ పబ్బతి రమేష్ వెల్లడించారు

## నీట్ పరీక్షా కేంద్రాలపై రెవెన్యూ అదనపు కలెక్టర్ తనిఖీ

- పాలమూరు యూనివర్శిటీ, పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాట్లపై సమీక్ష

మహబూబ్‌నగర్, మే 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ ఆదివారం తనిఖీ చేశారు. పాలమూరు యూనివర్శిటీ మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను అర్బన్ తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు సంబంధించిన సదుపాయాలు,



భద్రతా ఏర్పాట్లను సమీక్షించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అభ్యర్థుల ప్రవేశ సమయంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయడంతో పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరు నమోదు, అడ్మిట్ కార్డ్ ధృవీకరణ, ఫోటో ఐడీ కార్డ్ తనిఖీ వంటి ప్రక్రియలను కచ్చితంగా అమలు చేసినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లోకి నిషేధిత వస్తువులు రాకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు.
అదనంగా ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, వైద్య సదుపాయాలు, మెడికల్ క్యాంప్, నిరంతర విద్యుత్ సరఫరా వంటి ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## ప్రజలకు చేరువగా సమస్యల పరిష్కారానికి కొత్త నిర్ణయం

- ప్రతి సోమవారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమం ప్రారంభం
–

మహబూబ్‌నగర్, మే 3 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లా ప్రజలకు మరింత సౌలభ్యం కల్పిస్తూ, వారి సమస్యలను దగ్గరలోనే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో "ప్రజావాణి" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 4వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో మాత్రమే కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని విస్తరించి, డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను సంబంధిత ఆర్డీఓ కార్యాల యాల్లోనే సమర్పించుకునే విధంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు




పేర్కొన్నారు. డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) నోడల్ అధికారిగా వ్యవహరించనున్నా రని తెలిపారు. కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు అవసర మైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓలను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా డివిజనల్ పంచాయతీ అధికారులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో, వ్యవసాయ శాఖ అధికారులు, డిస్కం, ఆర్ & బి, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, సీడీపీవో, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభివృద్ధి అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు.
అదేవిధంగా జిల్లా స్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన సిబ్బంది ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజల సమస్యలు త్వరితగ తిన పరిష్కారం పొందే అవకాశాలు మెరుగవుతాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- ఆలస్యంతో రైతుల ఆందోళన – వర్షాల భయం వెంటాడుతోంది

మహమ్మదాబాద్, మే 3 ( ప్రజా జ్యోతి ) మహమ్మదాబాద్ మండలం కంచంపల్లి గ్రామంలో ఉన్న వరి ధాన్యం



కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండ టంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజులు గడుస్తున్నా తమ ధాన్యం కొనుగోలు కాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో సరిపడ సిబ్బంది లేకపోవడం, రవాణా సౌకర్యాల లోపం కారణంగా కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతోందని రైతులు తెలిపారు. ఇదే సమయంలో వర్షాల కారణంగా ధాన్యం తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని వారు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. రైతులు మాట్లాడుతూ, "త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేసి, మా ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి" అని అధికారులను కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇంటితో పేదల కల సాకారం: సర్పంచ్ రాంలాల్

మహమ్మదాబాద్, మే 3 ( ప్రజా జ్యోతి ) మహమ్మదాబాద్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్స వాన్ని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాంలాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల



సొంతింటి కలను ఇందిరమ్మ ఇళ్ల పథకం సాకారం చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎస్.కే. రహీం, కేశవులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారు వెంకటమ్మకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చలివేంద్రం ప్రారంభం

- విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేసిన సర్పంచ్ సనత్..
- ముఖ్య అతిథిగా ఎస్సై పవన్



**పరకాల, మే 03, (ప్రజాజ్యోతి) :** పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో గ్రామ ప్రజలు, బాటసారుల సౌకర్యార్థం శాతరాసి సుధాకర్ రావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శాతరాశి సనత్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో పరకాల ఎస్సై పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. సర్పంచ్ సనత్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వేసవి కాలంలో పాఠశాలలు లేక విద్యార్థులు ఈతలకు పోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారని, మొబైల్ ఫోన్లకు అలవాటు పడకుండా క్రీడలపై ఆసక్తి పెంచేందుకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రతిరోజూ విద్యార్థులతో కలిసి తాను కూడా మైదానంలో పాల్గొంటానని పేర్కొన్నారు. అలియాబాద్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, గ్రామ ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకాలపల్లిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- మక్కల కొనుగోలు కేంద్రాలు పెంచాలి-మండల పార్టీ డిమాండ్



**నర్సంపేట మే 3 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట రూరల్ మండలంలోని ఆకుల తండా గ్రామంలో రైతులు ఆరబోసిన మక్కలను బిఆర్ఎస్ మండల నాయకులు పరిశీలించారు.ఈ సమావేశం లో మండల కన్వీనర్ కొమళ్ల గోపాల్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ రాములు మాట్లాడుతు గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం తో మాజీ ఎం.ఎల్.ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గం లో 42 కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసి రైతులకు మక్కల కొనుగోలు లో ఇబ్బంది లేకుండ చూసుకున్నారని తెలిపారు.ప్రస్తుతం నియోజకవర్గం మొత్తం లో కేవలం 6 కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేసి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుంది అని విమర్శించారు.వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు.ఇటుకాలపల్లి సమీప గ్రామంలో చాలా పెద్ద ఎత్తున రైతులు మక్కలు సాగు చేశారని ఇటుకాలపల్లి లో మక్కలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జిలు కోడారి రవి,మోటూరి రవి,భూక్యా వీరన్న,సర్పంచ్ కూకట్ల రవి,వళ్ళల కర్ణకార్, భూక్యా వీరు నాయక్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ తాళ్ల పెల్లి అశోక్,రావవరం గ్రామ పార్టీ అధ్యక్షులు జీనుకల విజేందర్,నాయకులు బొడిగె వినయ్,లకిడే రాజేశ్వరరావు,దోనికల కుమార్,పాసికంటి శంకర్ లింగం,మండల రాజమౌళి,వాడికారి గోపాల్, ఉప్పునూతల విరాచారి , బోయిని సమ్మలు మూడు బిఖ్య,కర్దూరి హరీష్,మాజీ ఉపసర్పంచ్ జమాల్ల చంద్రమౌళి,ఊరటి శీను,అజయ్ బాబు,పిట్టల సురేందర్,దేశిని రవి,పుల్లేరావు సాంబయ్య,గజ్జి మహేష్,గజ్జి బాబు,రతపురం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దుక్కులతో ప్రయోజనాలెన్నో

**కొడకండ్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి**



**కొడకండ్ల మే 03 (ప్రజాజ్యోతి) :** వేసవి కాలంలో పొలాలను వేసవి దుక్కులు దున్నటం రైతులకు అనేక విధాలుగా లాభదాయకం అని కొడకండ్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌కు ముందుగా ఈ దుక్కులు వేయడం వల్ల భూమి సారవంతం పెరగడంతో పాటు, పంటల దిగుబడులు గణనీయంగా మెరుగుపడతాయని, ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతలు ఉండటం వల్ల నేలలో దాగి ఉన్న చీడపీడలు, పురుగుల గుడ్లు, కలుపు మొక్కల విత్తనాలు నశిస్తాయని, ఈ ప్రక్రియను సహజ శుద్ధి విధానంగా కూడా జరుగుతుందన్నారు.

**నేల ఆరోగ్యం మెరుగుదల :** వేసవి దుక్కుల వల్ల నేల పొరలు తిరగబడతాయని. దీని ద్వారా గాలి ప్రసరణ మెరుగుపడుతుంది. గాలి సరిగా ప్రవేశించడం వల్ల మొక్కల వేర్లు బలంగా పెరుగుతాయని. అదేవిధంగా నేలలోని సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరిగి, పంటలకు అవసరమైన పోషకాలు అందుబాటులోకి వస్తాయని. నేల గట్టిపడకుండా మెత్తబడుతుందని, దీని వల్ల విత్తనాల మొలకలు సులభంగా ఏర్పడతాయని తెలిపారు. తేమ నిల్వ సామర్థ్యం పెరుగుదల: వేసవి దుక్కులు వేయడం వల్ల వర్షాకాలంలో పడే నీరు నేలలోకి సులభంగా చొరబడి, నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, పంటలకు అవసరమైన తేమ ఎక్కువకాలం అందుబాటులో ఉంటుందని, దీని వల్ల నీటి వినియోగం తగ్గి, ఎండకాల ప్రభావం తగ్గుతుందని తెలిపారు. కలుపు మొక్కల నియంత్రణ: పొలంలో పెరిగే కలుపు మొక్కలు పంటలకు పోటీగా పోషకాలు, నీరు, కాంతి తీసుకుంటాయని, వేసవి దుక్కులు వేయడం వల్ల ఈ కలుపు మొక్కలు నేలలోనే పూడిపోతాయి లేదా ఎండిపోతాయని, దీని వల్ల తదుపరి సీజన్‌లో కలుపు మొక్కల సమస్య గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. చీడపీడల నివారణ: వేసవి కాలంలో నేలను దున్నడం ద్వారా మట్టిలో దాగి ఉన్న పురుగుల గుడ్లు, లార్వాలు పైకి వచ్చి ఎండ వేడికి గురై నశిస్తాయని, పంటలకు హానికరమైన ఫంగస్, బ్యాక్టీరియా ప్రభావం కూడా తగ్గుతుందని, దీని వల్ల రసాయన మందుల అవసరం కొంతవరకు తగ్గుతుందని తెలిపారు. సేంద్రియ పదార్థాల కలయిక: పంట కోత తరువాత పొలంలో మిగిలే అవశేషాలు వేసవి దుక్కుల సమయంలో నేలలో కలిసిపోతాయని, ఇవి క్రమంగా కుళ్ళి సేంద్రియ ఎరువులుగా మారి నేల సారాన్ని పెంచుతాయని, పచ్చి ఎరువులు వేసి దుక్కులు వేస్తే మరింత మంచి ఫలితాలు పొందవచ్చని తెలిపారు. నీటి సంరక్షణ మరియు నేల క్షయం నివారణ : వేసవి దుక్కులు వేయడం వల్ల వర్షపు నీరు నేలలోకి చొరబడి నిల్వ అవుతుందని, ఇది భూగర్భ జలాలను పెంచడంలో సహాయపడుతుందని, అలాగే నేల క్షయం తగ్గి, పై పొర నిల్వ ఉంటుందని తెలిపారు. దిగుబడుల పెరుగుదల: పై అన్ని ప్రయోజనాల వల్ల పంటలు ఆరోగ్యంగా పెరిగి, దిగుబడులు మెరుగుపడతాయని, రైతులు ఖర్చులను తగ్గించుకుని, లాభాలను పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

రైతులకు సూచనలు: వేసవి కాలంలో కనీసం 1-2 సార్లు దుక్కులు వేయాలని, మే నెలలో లోతుగా దున్నడం ఉత్తమం అని, పచ్చి ఎరువులు లేదా పంట అవశేషాలు నేలలో కలపాలని, వర్షాలు పడకముందే దుక్కులు పూర్తి చేయాలని, నీటి నిల్వ కోసం నేలను సమంగా చేయాలని సూచించారు.

# నిద్రలో నిఘా నేత్రాలు... నగర భద్రతపై పెరుగుతున్న ముప్పు







- పనిచేయని సీసీ కెమెరాలతో నేర నియంత్రణకు పెద్ద అడ్డంకి
- నిర్వహణలో నిర్లక్ష్యం... లక్షల రూపాయల వ్యవస్థ వృథా
- ఘటనల తర్వాత ఆధారాల కోసం పోలీసుల ఆరాటం

**వరంగల్, మే 03 (ప్రజాజ్యోతి) :** గ్రేటర్ వరంగల్ మహా నగరంలో భద్రతను బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రస్తుతం పనికిరాని స్థితిలో ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు నేరాలను అరికట్టడంలో, ఘటనలను త్వరగా ఛేదించడంలో కీలకంగా నిలిచిన ఈ నిఘా వ్యవస్థ, ఇప్పుడు చాలా ప్రాంతాల్లో పనిచేయకపోవడంతో భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే జంక్షన్లు, ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాల్లో కెమెరాలు ఉన్నప్పటికీ అవి పనిచేయకపోవడం పరిస్థితిని మరింత ఆందోళనకరంగా మారుస్తోంది. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఈ సమస్యను మరింత స్పష్టంగా బయటపెట్టాయి.

**ఘటనల తర్వాత ఆధారాల కోసం తండ్లాట.. :** ఇటీవల నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి 42వ డివిజన్ రంగశాయిపేట గవిచెర్ల క్రాస్ రోడ్ వద్ద జరిగిన ప్రమాదంలో ఒక యాక్టివా వాహనం బాటసారిని ఢీకొట్టి పరారైన ఘటనలో బాధితుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ కేసులో నిందితుడిని గుర్తించడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అదే విధంగా మహంకాళి ఆలయ జంక్షన్‌లో బండిపై వెళ్తున్న వ్యక్తిని ఓ కారు ఢీ కొట్టి ఆపకుండా వెళ్ళింది. ఈ ప్రమాదంలో బండిపై వెళ్తున్న వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదంలో కూడా సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నిందితుడిని గుర్తించడం కష్టంగా మారింది. ఈ రెండు ఘటనలు మాత్రమే కాకుండా నగరంలో ఇలాంటి అనేక కేసులు వెలుగులోకి రాకపోయినా, పోలీసుల విచారణలో ఇబ్బందులు పెరుగుతున్నాయని సమాచారం.

**నిర్వహణలో నిర్లక్ష్యమే ప్రధాన కారణం...:** సీసీ కెమెరాలు కేవలం ఒక పరికరం మాత్రమే కాదు, అవి నగర భద్రతకు కళ్లుగా పనిచేయాలి. కానీ ప్రస్తుతం అవి ఉండటానికే ఉన్నట్లుగా మారిపోవడం గమనార్హం. కొన్ని ప్రాంతాల్లో కెమెరాలు పూర్తిగా పనిచేయకపోవడం, మరికొన్ని చోట్ల రికార్డింగ్ వ్యవస్థ పనిచేయకపోవడం, ఇంకొన్ని చోట్ల విద్యుత్ సరఫరా సమస్యల వల్ల నిలిచిపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. సాంకేతిక లోపాలు వచ్చినప్పుడు వాటిని సమయానికి సరిచేయకపోవడం, పర్యవేక్షణ లోపించడం వంటి అంశాలు ఈ పరిస్థితికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఇంకా ముఖ్యంగా, కెమెరాలు ఏర్పాటు చేసిన తర్వాత వాటి నిర్వహణపై సరైన దృష్టి పెట్టకపోవడం పెద్ద లోపంగా మారింది. ప్రారంభంలో భారీగా నిధులు వెచ్చించి కెమెరాలు ఏర్పాటు చేసినా, తర్వాత వాటి మెయింటెనెన్స్‌కు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదు. దీంతో కొద్ది నెలల్లోనే పరికరాలు పనికిరాకుండా పోతున్నాయి. కొన్నిచోట్ల కెమెరాలు ధ్వంసమై ఉండగా, మరికొన్ని చోట్ల వైర్లు తెగిపోయినా ఎవరూ పట్టించుకోని పరిస్థితి ఉంది. ఈ నిర్లక్ష్యం వల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది.

**పోలీసులకు పెరుగుతున్న సవాళ్లు...:** సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలపై గణనీయమైన నియంత్రణ సాధ్యమవుతుంది. ఒకవైపు నేరస్థులు కెమెరాల భయంతో నేరాలకు పాల్పడకుండా వెనక్కి తగ్గుతారు. మరోవైపు, ఏదైనా సంఘటన జరిగినా వెంటనే ఆధారాలు లభించడం వల్ల పోలీసులు త్వరగా చర్యలు తీసుకోవచ్చు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల విశ్లేషణ, ప్రజా భద్రత వంటి అంశాల్లో కూడా ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అయితే ఇవి పనిచేయకపోతే ఈ ప్రయోజనాలన్నీ పూర్తిగా కోల్పోతాయి. పోలీసుల పరంగా చూస్తే, సీసీ కెమెరాలు లేకపోవడం లేదా పనిచేయకపోవడం పెద్ద సవాలుగా మారుతోంది. ప్రత్యక్ష సాక్ష్యాలు లేకపోవడంతో కేసులు క్లిష్టమవుతున్నాయి. నిందితులను గుర్తించడానికి ఎక్కువ సమయం పడుతోంది. కొన్ని సందర్భాల్లో నిందితులు తప్పించుకునే అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. దీంతో న్యాయ ప్రక్రియ ఆలస్యం అవడంతో పాటు బాధితులకు న్యాయం అందడంలో కూడా జాప్యం జరుగుతోంది. ప్రజలలో కూడా ఈ పరిస్థితి భయాన్ని పెంచుతోంది. ముఖ్యంగా రాత్రివేళల్లో లేదా రద్దీ ప్రాంతాల్లో జరిగే సంఘటనల విషయంలో భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "కెమెరాలు ఉన్నాయన్న నమ్మకం ఉంది కానీ అవి పనిచేయవని తెలిసినప్పుడు భయం పెరుగుతోంది" అని పలువురు నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం భద్రత సమస్య మాత్రమే కాదు, ప్రజల నమ్మకాన్ని కోల్పోయే అంశంగా కూడా మారుతోంది.

**తక్షణ చర్యలు అవసరం..:** ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. నగరంలోని అన్ని సీసీ కెమెరాలపై సమగ్ర సర్వే నిర్వహించి, పనిచేయని కెమెరాలను గుర్తించి వెంటనే మరమ్మతు చేయాలి. రెగ్యులర్ మెయింటెనెన్స్ విధానం అమలు చేయడంతో పాటు, ఆధునిక సాంకేతికతను ఉపయోగించి పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి. అలాగే ప్రతి జంక్షన్‌లో కెమెరాల పనితీరును పర్యవేక్షించే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మొత్తం మీద నగర భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం అత్యంత అవసరం. లేకపోతే అవి కేవలం అలంకారంగా మిగిలిపోతాయి. పోలీసు అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ వ్యవస్థను పునరుద్ధరిస్తేనే నగరంలో భద్రతపై నమ్మకం పెరుగుతుంది. లేదంటే 'నిద్రపోతున్న నిఘా నేత్రాలు' అనే విమర్శ మరింత బలపడే అవకాశముంది.

సీసీ కెమెరాలు తక్షణమే పునరుద్ధరణ చేయాలి...

- మండల రాజేందర్, ఉద్యోగి, రంగశాయిపేట

నగరంలో సీసీ కెమెరాలు ఉన్నాయనే నమ్మకంతోనే మేము ధైర్యంగా తిరుగుతున్నాం. కానీ అవి పనిచేయడం లేదని తెలిసినప్పుడు నిజంగా భయం వేస్తోంది. రోడ్డు ప్రమాదాలు, చోరీలు లేదా ఇతర నేరాలు జరిగితే కనీసం ఆధారాలు కూడా లభించకపోవడం బాధాకరం. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ఇలా పనికిరాకుండా ఉండటం సరైంది కాదు. అధికారులు వెంటనే స్పందించి కెమెరాలను సరిచేసి, రెగ్యులర్‌గా పరిశీలిస్తేనే ప్రజలకు భద్రతపై నమ్మకం వస్తుంది. లేదంటే ఈ కెమెరాలు ఉండటం, లేకపోవడం ఒక్కటే అన్న భావన కలుగుతోంది.

అధికారులు దృష్టి సారించాలి...

- ఎండి ఫసి, సామాజిక వేత్త, శంభునిపేట.

సీసీ కెమెరాలు పనిచేయకపోవడం చిన్న సమస్యగా చూడలేం. ఇది నగర భద్రతా వ్యవస్థలో పెద్ద లోపాన్ని సూచిస్తుంది. ప్రజల పన్నుల డబ్బుతో ఏర్పాటు చేసిన వ్యవస్థ ఇలా నిర్లక్ష్యం కావడం బాధాకరం. కెమెరాలు సక్రమంగా ఉంటే నేరాలపై గణనీయమైన నియంత్రణ సాధ్యమవుతుంది. అవి పనిచేయకపోతే నేరస్థులకు ఇది ఒక అవకాశంగా మారుతుంది. పోలీసుల దర్యాప్తు కూడా ఇబ్బందికరంగా మారుతోంది. బాధితులకు న్యాయం ఆలస్యం అవుతోంది. ప్రజల్లో భద్రతపై నమ్మకం తగ్గుతోంది. అధికారులు కెమెరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. తక్షణ చర్యలతోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యం.

## వరి వేస్తే ఉరి అన్నవారు... ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారు

రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



**హసన్‌పర్తి, మే 3(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి పర్యటించారు. వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కే.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని తెలిపారు. రైతుల పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలతో రైతుల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తున్నాయని విమర్శించారు. రైతుల విషయాల్లో రాజకీయాలు చేయవద్దని సూచించారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో యాసంగి పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో రైతులకు సరైన మద్దతు ధర లేక ఇబ్బందులు ఎదురయ్యాయని గుర్తు చేశారు. తాలు, మట్టి పేరుతో దళారులు రైతులను నష్టపరిచిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. చెల్లింపుల కోసం నెలల తరబడి తిరిగిన రోజులు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం బిల్లులను సమయానికి చెల్లిస్తోందని చెప్పారు. కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్ద కార్మికుల కొరత కారణంగా కొలతల్లో ఆలస్యం జరుగుతుందని, దీనిలో ఎలాంటి ఇతర ఉద్దేశం లేదని వివరించారు. ఒకటి రెండు రోజుల్లో వరి, మక్కజొన్న కొనుగోలు పూర్తవుతుందని తెలిపారు. రైతులు సంయమనం పాటించి అపోహలకు లోనుకావద్దని విజ్ఞప్తి చేశారు. సన్న ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 అదనపు బహుమతి కూడా చెల్లిస్తామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ చందరాజు లావణ్య, సంతోష్, కార్మిక సంఘ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మతం మారిన గిరిజనులకు ఎస్టీ హోదా తొలగించాలి

- 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఏటూరునాగారం మే 03 ప్రజాజ్యోతి :** మతం మారిన గిరిజనులకు షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) హోదా తొలగించాలని డిమాండ్ చేస్తూ మే 24న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వనవాసి కళ్యాణ పరిషత్ కార్యదర్శి డా. సంతోష్ కుమార్ మైపతి తెలిపారు. జనజాతి సంస్కృతి సమాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఢిల్లీలోని లాల్‌కిలా మైదానంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వనవాసి గిరిజనుల సంస్కృతి సనాతన ధర్మంతో ముడిపడి ఉందని, భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం వంటి పంచభూతాలను ఆరాధించడం వారి జీవన విధానమని చెప్పారు. అయితే ఇటీవల కాలంలో మత మార్పిడుల కారణంగా గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో గిరిజన తెగల రక్షణ కోసం న్యాయస్థానాలు, పార్లమెంట్ కమిటీలు గతంలో పలు సూచనలు చేశాయని పేర్కొన్నారు. గిరిజనులు తమ మూల సంస్కృతిని విడిచి ఇతర మతాల్లోకి మారితే వారికి ఎస్టీ హోదా ఇవ్వకూడదనే అంశంపై చట్టపరమైన చర్చలు జరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా గిరిజన జనాభా కోట్లలో ఉండగా, అందులో కొంతమంది మత మార్పిడులకు గురవుతున్నారని పేర్కొన్నారు. దీంతో అసలు గిరిజనులకు అందాల్సిన విద్య, ఉద్యోగ, ప్రభుత్వ పథకాల లబ్ధులు మతం మారిన వారికి వెళ్లిపోతున్నాయని ఆరోపించారు.

వనవాసి సంస్కృతి పరిరక్షణ కోసం 2006లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయ్‌పూర్‌లో జనజాతి సురక్షా మంచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సంస్కృతి, సంప్రదాయాల రక్షణ కోసం ఈ ఉద్యమం కొనసాగుతున్నదని చెప్పారు. మే 24న భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నిర్వహించే ఈ సమావేశానికి దేశవ్యాప్తంగా గిరిజనులు, సామాజిక కార్యకర్తలు, మహిళలు, యువజనులు, మేధావులు హాజరవుతారని తెలిపారు. దేశంలోని వందలాది జనజాతి తెగలు తమ సంప్రదాయాలను ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజన సంస్కృతి పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాల్సిన సమయం ఇదేనని అన్నారు.

## సీజన్-2 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ఏటూరునాగారం మే 03 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం మండలంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఎస్‌పీఎల్ సీజన్-2 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు యువతలో ఐక్యత భావాన్ని పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని యువతకు సూచించారు. ఇటువంటి క్రీడా పోటీలు గ్రామీణ యువతలో ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, మండల యూత్ ఉపాధ్యక్షులు సయ్యద్ ముస్తఫా, పోలబోయిన గోపాల్, కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## భూటారం గ్రామానికి 17 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- మంత్రి సీతక్కకు గ్రామస్థుల కృతజ్ఞతలు



**ఏటూరునాగారం మే 03 ప్రజాజ్యోతి :** మండలంలోని, భూటారం మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో భూటారం గ్రామానికి 17 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో సమావేశమయ్యారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన గుడ్ల దేవేందర్, ప్రభుత్వం పేదల గృహావసరాలను తీర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. మంత్రి సీతక్క కృషి వల్లే ఈ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంత్రి సీతక్క సేవలను కొనియాడుతూ ఆనందం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ఇండ్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఇదే సమయంలో గ్రామంలో పెండింగ్‌లో ఉన్న మరో 22 ఇందిరమ్మ ఇండ్లను కూడా అతి త్వరలో మంజూరు చేస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులు మంజూరైన ఇండ్లను త్వరితగతిన నిర్మించుకొని గృహప్రవేశం చేయాలని మంత్రి సీతక్క జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నీట్ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 03 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆదివారం జిల్లాలో నీట్ పరీక్ష జరుగుతున్న ఏబీవీ డిగ్రీ కాలేజ్, పెంబర్తిలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ వినియోగించిన విధానాన్ని పరిశీలించి పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరు అయ్యారు, గైర్హాజరు శాతం వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి అంతరాయం, సమస్యలు ఉత్పన్నం కలుగకుండా ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల నిఘాతోపాటు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్ష పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతరులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించ కూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఇతర పోలీసు అధికారులు, నీట్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 6న జరిగే రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట మే 3 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట రైతు సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఉదయం 8 గంటలకు సభాప్రాంగణంకు చేరుకోవాలి, పార్టీ ప్రతినిధులు, రైతులతో ఈ సదస్సును నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమకొండ హంటర్ రోడ్డులో మే 6న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నా రైతు సదసుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు.కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ పేట్టి రైతులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను మోసం చేసింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ, బోనస్, ధాన్యశీ కొనుగోలు ఇలా అనేకరకాలైన హామీలతో రైతులను మోసం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు యూరియా కష్టాలు కరెంటు కష్టాలు సాగునీటి కష్టాలు ధాన్యం కొనుగోలు కష్టాలు అనేక రకాలుగా రైతులను కాంగ్రెస్ పార్టీ కష్టాలపాలు చేసింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలతో రైతులను, రైతుకూలీలను, మహిళలను, యువకులను, వృద్ధులను నమ్మించి మోసం చేసింది. నాటి కెసిఆర్ పాలనలో రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేసింది. నేడు కాంగ్రెస్ పార్టీ రైతులను కష్టాలపాలు చేసింది. ప్రతిపక్షాల సమావేశాలకు పోటీగా అధికార పార్టీ సమావేశాలు పెట్టి,బిఆర్ఎస్ పార్టీ గొంతునొక్కలని చూస్తున్నాడు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్, ఒడిసిఎంస్ ఛైర్మన్, నియోజకవర్గ కో ఆర్డినేటర్, రాష్ట్ర ఖనిజా జాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్, బిఆర్టీయు జిల్లా అధ్యక్షులు, మండల పార్టీ కన్వీనర్, మాజీ జడ్పీటీసీ మాజీ ఎంపీపీ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, రూరల్ పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, కాన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ పార్టీ బాధ్యులు, సర్పంచులు, ముఖ్యనాయకులు, మహిళా నాయకురాలు, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కేవలం రూ.999లకే 65 రక్త పరీక్షలు

## మెగా రక్త పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## హెల్త్ ప్లస్ డయాగ్నిక్ సెంటర్ నిర్వాహకుడు సుంకరి లింగయ్య

తుంగతుర్తి, మే 2(ప్రజాజ్యోతి): తుంగతుర్తి మండల కేంద్రంలో నేడు హెల్త్ ప్లస్ డయాగ్నిక్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా రక్త పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సుంకరి లింగయ్య అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...అరవై ఐదు రకాల రక్త పరీక్షలు కేవలం 999/- రూపాయలకు మాత్రమే అందిస్తున్నట్లు తెలిపారు. మన శరీరంలో ఏం జరుగుతుందో మనకు తెలియక ప్రతిరోజు రోజువారిగా పని చేసుకుంటున్నటువంటి వ్యక్తి ఉన్నట్టుండి అనుకోకుండా గుండెపోటు, పక్షవాతం, లివర్ ప్రాబ్లమ్స్,కిడ్నీ సమస్యలు, షుగర్ లాంటి వ్యాధులకు గుర్రై అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పూర్తి బాడీ చెకప్ చేసుకోవడం ద్వారా మన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చన్నారు. అందుకోసం తుంగతుర్తి మండల కేంద్రంలో నాగారం రోడ్డు శ్రీ వెంకటేశ్వర హోటల్ (బీర పూల నారాయణ)పక్కన హెల్త్ ప్లస్ రక్త పరీక్ష కేంద్రం వద్ద రూ.3500 /- రూపాయల విలువగల టోటల్ బాడీ చెకప్, 65 రకాల (సిబిపి – 23,డయాబెటిక్ ప్రొఫైల్ – 3,లిపిడ్ ప్రొఫైల్ –9,లివర్ ఫంక్షన్ టెస్ట్ – 12,కిడ్నీ ప్రొఫైల్– 6,ఎలక్ట్రోలైట్ ప్రొఫైల్ – 3,క్యాల్షియం – 1,ఫాస్ఫరస్ – 1, ఐరన్ ప్రొఫైల్ – 4,థైరాయిడ్ ప్రొఫైల్ – 3 )రక్త పరీక్షలను కేవలం రూ.999/– రూపాయలకే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 8790195691 ఫోన్ నెంబర్ కు సంప్రదించాకలని కోరారు.

# ఉపాధిహామీ కూలీలకు టెంట్, మంచినీరు ఏర్పాటు

## మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్

మర్రిగూడ, మే 02(ప్రజాజ్యోతి ): మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ ఉపాధిహామీ కూలీలు పనులు చేసే ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం కూలీల రిపోర్ట్ పెరుగుటకు గ్రామంలో ఉన్న కూలీలను పెంచాలని సూచించారు. అనంతరం సర్పంచ్ ఎండ తీవ్రత దృష్ట్యా కూలీల కోసం టెంట్,మంచి



నీటి క్యాన్లు,శీతల పానీయాలు అందజేశారు.

ఉపాధి హామీ కూలీలకు ఇబ్బంది కలగకుండా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను గ్రామ ఆశా వర్కర్లు అందరు, గ్రామ పంచాయతీలాల్లో జరిగే పని ప్రదేశాలు వద్ద కూలీలకు పంపిణీ చేయాలని, మన మండలం వైద్య శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యూసుఫ్, ఫీల్డ్ అసిస్టెంట్ శారద, వార్డుసభ్యులు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం రేష్మ

ఆలేరు, మే 2, ప్రజాజ్యోతి: క్రీడలతోపాటు చదువు చదువుతూ అత్యధిక మార్కులు సాధించి మట్టిలో మాణిక్యంగా పేరు పొందిన నోముల రేష్మ అని మాజీ సర్పంచ్ కోటగిరి పాండరీ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు



మండలంలోని మందనపల్లి మాజీ వార్డు నెంబర్ నోముల భాస్కర్ భాగ్య కుమార్తె రేష్మ ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలో సారాజిపేట ప్రభుత్వ పాఠశాలలో 554 /600 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. రేష్మ కు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారి వీరస్వామి, నోముల రాజు, బండి బిక్షపతి, గుండు బాబు, మహేశ్వరి, సురేష్, బాబు ,శేఖర్ ,సత్యనారాయణ, మహేష్, శేఖర్, రాగులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆగ్రహం

ఆలేరు మే 2 ప్రజాజ్యోతి: గ్రామాలలో శానిటేషన్ విషయంపై పోలీస్ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు నిజాలు మాట్లాడాలని వైద్య అధికారులు గ్రామాలలో చేస్తున్న సర్వే నిజాయితీగా చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అధికా



రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించి ఈ సమావే శానికి వారు హాజరై మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు చాలా పెండింగ్ లో ఉన్నాయన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను అడుగుతున్న సమయంలో ఒక్కసారిగా కాంగ్రెస్ కార్యకర్తలు వారిపై గొడవకు దిగారు. ఇక్కడ మాట్లాడవలసింది పార్టీలు కాదని ప్రజల సమస్యలు తెలుసుకుని మాట్లాడాలని సమాధానం ఇచ్చారు. పోలీస్ శాఖ వారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గొడవ సద్దిపుచ్చేందుకు చూశారు.

# ప్రతి గడపకు సంక్షేమం చేరుస్తున్నాం: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, మే 2, (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నా




కార్యాచరణ కార్యక్రమం దేవరకొండ నియోజక వర్గంలో విజయవంతంగా కొనసాగుతోందని ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆర్డీవో శ్రీ రమణారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. "ప్రజల వద్దకే పాలన" అనే యని పేర్కొన్నారు.సమీక్షా సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు నియోజకవర్గంలో గత రెండున్నర సంవత్సరాలుగా అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై సమగ్ర నివేదికలు సమర్పించారు.వ్యవసాయం, విద్య, వైద్యం, మిషన్ భగీరథ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత వంటి పథకాల అమలు తీరును వివరించారు.ఎమ్మెల్యే అధికారులు ఇచ్చిన నివేదికలను పరిశీలిస్తూ, పనుల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పారదర్శకంగా పని చేయాలని ఆదేశించారు.దేవరకొండ నియోజక వర్గంలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, గ్రామీణ రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయాల కల్పన వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు.గ్రామీణ ప్రాంతాల



అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు.సమీక్ష అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల ప్రదర్శన స్టాల్‌ను సందర్శించారు. రైతులకు అందిస్తున్న ఎరువుల నాణ్యత, వినియోగ విధానం గురించి తెలుసుకుని, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు.అలాగే గిరిజనుల చేతితో తయారైన వస్తువుల ప్రదర్శన స్టాళ్లను పరిశీలించి, వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజన కళాకారుల ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, వ్యవసాయ, వైద్య, విద్య, పంచాయతీరాజ్, ఆర్అండ్బీ, మిషన్ భగీరథ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు కలగొద్దు

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య – పెన్షన్ పంపిణీలో అవ్యవస్థలపై ఆగ్రహం

నకిరేకల్, ప్రజాజ్యోతి: నకిరేకల్ మున్సిపాలిటీలో పెన్షన్ పంపిణీ విధానంపై మాజీ ఎమ్మెల్యే





చిరుమర్తి లింగయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒకే కేంద్రంలో పెన్షన్లు పంపిణీ చేయడంతో వృద్ధులు, వికలాంగులు ఎండలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో దాదాపు 3 వేల మంది పెన్షన్‌దారులు ఉండగా, ఒకే కేంద్రంలో పంపిణీ చేయడం సరైన విధానం కాదన్నారు. బాబాసాహెబ్ గూడెం, మూసీ రోడ్, చీమలగడ్డ ప్రాంతాలతో పాటు మరో అదనపు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పోస్టాఫీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌కు సూచించినట్లు తెలిపారు. పెన్షన్ కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సదుపాయాలతో సక్రమంగా పెన్షన్ పంపిణీ జరిగేదని గుర్తు చేశారు. పెన్షన్ తీసుకునేందుకు వచ్చిన వృద్ధులు, వికలాంగులు కూడా తమకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు గౌరవప్రదంగా, ఇబ్బందులు లేకుండా పెన్షన్ పంపిణీ చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# వారం రోజుల్లో ధాన్యం తరలింపు పూర్తి చేయాలి

## రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు : వేముల హెచ్చరిక

నకిరేకల్, ప్రజా జ్యోతి: వారం రోజుల్లో పిఎ సి ఎస్, పిపిసి సెంటర్లలో ఉన్న వరి ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు త్వరగా తరలించాలని ప్రభుత్వ విప్ క్రిమినల్ కేసులు పెడతామని ఎమ్మెల్యే తెలిపారు. లారీల కొరత బాగా ఉండటంతో లారీ కాంట్రాక్టర్ ని పిలిచి రోజుకు 5 నుండి 6 లారీలను ప్రతి సెంటర్ కు పంపించాలని లేనియెడల కాంట్రాక్ట్





వేముల వీరేశం ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకుడు శీలం నాగరాజుకు సూచించారు. ఈరోజు నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని నోముల, చీమల గడ్డలోని ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలోని రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతుల వద్ద నుండి నిర్వాహకులు డబ్బులు వసూలు చేస్తున్నారా అనే విషయంపై ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుండి డబ్బులు వసూలు చేయడానికి ఎవరు ప్రయత్నించిన వారిపై క్యాన్సిల్ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మిల్లులో లారీ యజమాన్యానికి ఇబ్బంది కలగకుండా వెంటనే అన్లోడ్ చేసేలా చూడాలని అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటివరకు 113 లారీలలో రైస్ మిల్లులకు ధాన్యం చేరవేయగా, 45 లారీలకు 150 మంది రైతులకు 3 కోట్ల 50 లక్షల 68 వేల 753 రూపాయలు బిల్లులు వచ్చి రైతులకు వారి అకౌంట్లో జమ అయ్యాయని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. అనంతరం ధాన్యం కొనుగోలు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు, రైతు వారి రిజిస్టర్లు, సీరియల్ రిజిస్టర్లు, మ్యాచర్ రిజిస్టర్లు తనిఖీ చేశారు.

# యువత చెడు అలవాట్లు, వ్యసనాలను దూరంగా ఉంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మే 02(ప్రజాజ్యోతి ప్రతినిధి): యువత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే చెడు అలవాట్లు, వ్యసనాలను దూరంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగం నివారణపై అవగాహన కల్పించేందుకు పోలీస్ మరియు ఉమెన్ & చైల్డ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి అతిథులుగా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే చెడు అలవాట్లు, వ్యసనాలను దూరంగా ఉంచుకోవాలని సూచించారు.




యువత క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుంటేనే విజయాన్ని సాధించగలరని తెలిపారు. యువత "మత్తు పదార్థాలకు నో చెప్పండి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరండి" అని సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం మరియు సమాజానికి తీవ్ర హానిని కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు స్నేహితుల ప్రభావం, ఆసక్తి లేదా ఒత్తిడి కారణంగా డ్రగ్స్ వైపు మళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు, గుండె, కాలేయం వంటి ముఖ్య అవయవాలు దెబ్బతింటాయని, మానసికంగా ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అలాగే చదువుపై దృష్టి కోల్పోవడం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడ వచ్చని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ ఆఫర్ చేసినప్పుడు స్పష్టంగా "కాదు" అని చెప్పాలని, చెడు స్నేహితులను దూరంగా ఉంచుకోవాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే 100 లేదా 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ వినియోగం చట్టపరంగా నేరమని, దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం డ్రగ్స్ వినియోగం పై వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, ఉమెన్ & చైల్డ్ సేఫ్టీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికతో అభివృద్ధికి దిశానిర్దేశం : ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ప్రజా జ్యోతి: నకిరేకల్‌లోని నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో



నిర్వహించిన నియోజకవర్గ స్థాయి "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ, మండల, నియోజక వర్గ స్థాయి సభలు నిర్వహిస్తోంద న్నారు. గత ప్రభుత్వం భారీ అప్పులు చేసి అభివృద్ధిని విస్మరించిందని విమర్శించారు. జూన్ నెల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు రూ.1 కోటి ప్రమాద బీమా, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నామని చెప్పారు. త్వరలో అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు



వెల్లడించారు. ప్రభుత్వ భూములను ప్రజాప్రతినిధులు, అధికారులు సంరక్షించాలని, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్లు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రీజినల్ స్థాయి మేజర్ లీగ్ బేస్
# బాల్ పోటీలకు సత్యశోధక్ జట్టు ఎంపిక



**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే 3** సిరికొండ మండలంలోని సత్యశోధకు పాఠశాల విద్యార్థులు బేస్ బాల్ పోటీలకు ఎంపిక ఈ నెల 4 నుండి 6 వరకు (సోమవారం నుండి బుధవారం) మహారాష్ట్రలోని కోపర్గావ్ లో జరిగేహమేజర్ లీగ్ బేస్ బాల్ (ఏం. యల్. బి.) ఇండియా–2026 కప్ అండర్ 13హరీజినల్ స్థాయి పోటీలకు సత్యశోధక్ పాఠశాలహా జట్టు ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. సత్యశోధక్ పాఠశాల జట్టులో బి. హర్షిత్, కె. అజయ్, యస్. సాత్విక్, ఆర్. నరేంద్ర, జి. విశాల్, సిచ్. శ్రీహిత్ రెడ్డి, బి. సాత్విక్ ,డి. రిశ్వంత్, జి. శరత్ చంద్ర, యస్. స్నేహిత్, డి. శ్రీకాంత్, డి. అన్వేష్ లు సభ్యులుగాహా కోచ్, మేనేజర్లుగా బాధవత్ సంతోష్, ఒరగంటి అంకిత్ వ్యవహరిస్తున్నారు . ఆదివారం కోపర్గావ్ రీజినల్ స్థాయికి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల జట్టు విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించడమైనది. ఈ సందర్భంగాహాపాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్యహావిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో మెలకువలను పాటిస్తూ ఉత్తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి విజయం సాధించుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, జట్టు కోచ్, మేనేజర్లుహసంతోష్, అంకిత్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### హైడర్ లోడుతో ప్రమాదకరంగా
# దూసుకెళ్తున్న ట్రాక్టర్లు: స్పందించని అధికారులు



**ఇందల్వాయి, మే 03(ప్రజా జ్యోతి ):** నిబంధనలకు విరుద్ధంగా సామర్థ్యానికి మించి లోడుతో ప్రయాణిస్తున్న ట్రాక్టర్లు.ప్రమాదాల భయం: అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం వల్ల స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర ముప్పు అధికారుల మౌనం ఎందుకు? సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై వ్యక్తమవుతున్న ఆగ్రహం.ఇందల్వాయి మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల వ్యవహారంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించిన లోడుతో తిరుగుతున్న ఈ వాహనాల వల్ల నిత్యం ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అయినా, అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా హైడర్లు, ఇతర సామగ్రిని అధిక మొత్తంలో తరలిస్తున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ఈ వాహనాలు అదుపుతప్పి పడిపోయే ప్రమాదం ఉండటంతో పాదచారులు, ఇతర వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల వల్ల రోడ్లు సైతం దెబ్బతింటున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

### రైతంగా పోరాట నాయకుడు అమరుడు
# కామ్రేడ్ రాజేందర్ స్ఫూర్తిని కొనసాగిద్దాం

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ



**సిరికొండ ప్రజా జ్యోతి మే 3** రైతంగా పోరాట నాయకుడు అమరుడు కామ్రేడ్ రాజేందర్ స్ఫూర్తిని కొనసాగిద్దామని, సిపిఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ అన్నారు. సిరికొండ మండలం లోని హుస్సేన్ నగర్ లో సిపిఐ(ఎం. ఎల్) మాస్ ఆధ్వర్యంలో 5వ, వర్ధంతి ని ఆదివారం నాడు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు బి దేవారంలు మాట్లాడుతు: కామ్రేడ్ మూలుగు రాజేందర్ 20ఏళ్ళు గా విప్లవిద్యమం లో కృషి చేశాడు అన్నారు. విద్యార్థి దశ నుండి విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులై ఆయన పని చేశారన్నారు . మొదట పిడిఎస్ యూలో విద్యార్థి నాయకుడిగా పని చేశాడు అని అన్నారు. బీడీకార్మికోద్యమంలో కూడా పని చేసి, రైతుసంఘం లో ప్రధాన భూమిక పోసించారు అన్నారు. సిరికొండ మండలం తొ పాటు జిల్లలో జరిగిన భూ పోరాటల్లో కీలకం గా పని చేశారు అన్నారు. మొండి వాడిగా ఉంటూ ఉద్యమాలు చేసినటువంటి మహానాయకుడు అన్నారు. నీటిలో చేపలాగా ప్రజల్లో కలిసి పని చేసాడు అన్నారు.సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ రమేష్ అధ్యక్షత వహించగా, కార్యక్రమం లో జిల్లా నాయకులు బి దేవారం, వి సత్తేవ్వ, డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, బి బాబన్న, ఎం సాయరెడ్డి, బి కిశోర్ మండల నాయకులు ఎం లింబాద్రి ఎస్ కిశోర్, ఆర్ పుష్పలత, ఆర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### సూపర్ మార్కెట్‌ను
# ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి







**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 3** ఇందల్వాయి మండల కేంద్రంలోని సూర్య నాయక్ కు చెందిన సూపర్ మార్కెట్ను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త స్వయంకృషితో ఎదగాలని సూచించారు. మీ సామర్థ్యాన్ని మీరు గుర్తించి దాని అభివృద్ధి చేసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామని ఆయన అన్నారు. కష్టపడి పని చేస్తే ప్రతి ఒక్కరికి అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తింపు తీసుకురావాలని ప్రతి ఒక్కరిని కోరారు. ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ముందు ఉండాలంటే అందరూ కలిసి పని చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ గంగారం తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ సంగీత దిలీప్ తిరుమల్ పల్లి సర్పంచ్ కిషన్ పార్టీ తండా సర్పంచ్ గంగారం ఇందల్వాయి సర్పంచ్ గంగమని గంగారం కాంగ్రెస్ నాయకులు లీడర్లు పాల్గొన్నారు.

# కమ్మర్‌పల్లిలో నేటి నుండి 'రైతు వారోత్సవాలు'

వానాకాలం సాగుపై వేదికలో అవగాహన - మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ

**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి )మే 03:** ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కమ్మర్ పల్లి మండల కేంద్రం లోని రైతు వేదిక లో సోమవారం నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రమ్యశ్రీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా, మొదటి రోజైన సోమవారం మండలంలోని అందరు రైతులకు ప్రత్యేక రైతు సభలు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సభలకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరై రైతులకు కీలక సూచనలు చేయనున్నారు. ముఖ్యంగా రాబోయే వానాకాలం సీజన్‌కు సమాయత్తం కావడం, నేల ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల యాజమాన్యం చేపట్టడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. అలాగే ప్రస్తుతం మార్కెట్‌లో వినియోగదారులు ఆసక్తి చూపుతున్న సన్న వరి రకాల సాగు లాభాలు, ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత గురించి వివరించనున్నారు.ఈ వారోత్సవాల్లో మండలంలోని రైతులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు.

# బ్యాంకులో క్లర్కు ఉద్యోగాలు సాధించిన మాలవత్ సుగుణ

- ఉత్తీర్ణమైన విద్యార్థులకు సన్మానించిన సర్పంచ్ తాండ గ్రామపంచాయతీ పాలకవర్గం





**సిరికొండ (ప్రజాజ్యోతి)మే 3** సిరికొండ మండలంలో సర్పంచ్ తండా గ్రామపంచాయతీలో గ్రామానికి చెందిన యువత విజయాలను ఘనంగా సత్కరించిన ఆనందకరమైన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామానికి గర్వకారణంగా నిలిచిన మాలావత్ సుగుణ గారు వాదీ× బ్యాంకులో క్లర్క్‌గా, భదావత్ శ్రీకాంత్ గారు ం+దీ బ్యాంకులో క్లర్క్‌గా ఉద్యోగాలు సాధించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ మలావత్ శోభ జీవన్ నాయక్ గారు, ఉపసర్పంచ్ గేని రామచందర్ గారు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు కలిసి వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అలాగే ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో జడ్పీహెచ్ఎస్ కొండాపూర్ పాఠశాలలో టాపర్‌గా నిలిచిన సర్పంచ్ తండాకు చెందిన భూక్యా ఇందు 563 మార్కులతో స్కూల్ టాపర్ గా సాధించడం. అంతేకాకుండా మాలావత్ ప్రణవి 559, మేఘావత్ సంధ్య 555, మేఘావత్ శివప్రసాద్ 547, మలవత్ ఆంజనేయులు 532 మార్కులు సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులను గ్రామపంచాయతీ తరఫున సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మలావత్ శోభ జీవన్ నాయక్ గారు మాట్లాడుతూ..చదువే మన భవిష్యత్తుకు బలమైన ఆయుధం. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా, అది చదువు పరమైనదైనా, ఆర్థిక పరమైనదైనా గ్రామపంచాయతీ తరఫున మేము మీకు అండగా ఉంటాం. మన గ్రామం నుంచి మరెందరో ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు. ఉద్యోగాలు సాధించిన సుగుణ, శ్రీకాంత్‌లను అభినందిస్తూ, "మీరు ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి ఆదర్శంగా నిలవాలి" అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాదావత్ మోహన్ గారు, బాదావత్ మహిపాల్ గారు మాట్లాడుతూ..."కష్టపడి చదివితే విజయం తప్పక లభిస్తుంది. ఈరోజు సత్కారం పొందిన యువత, విద్యార్థులు రేపటి తరాలకు స్ఫూర్తి. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి" వారు పడ్డ కష్టాలను ఇబ్బందులను కూడా వివరించి ప్రోత్సాహకరమైన సందేహాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తండా గ్రామ సర్పంచ్ మలావత్ శోభ జీవన్ నాయక్ గారు, ఉప సర్పంచ్ బాదావత్ గేని రామచందర్, పాలకవర్గ సభ్యులు మేఘావత్ రావు జి , మోహన్ నాయక్, సుశీల రమేష్, భూక్యా పూనా, బాదావత్ మోహన్ టీచర్, బాదావత్ మహిపాల్ టీచర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉమాకాంత్, జఖీు వినోద్, తండా నాయకులైన మలావత్ లింబనాయక్,బలరాం, చంద్ర, రవి మరియు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

### కామారెడ్డి రూరల్ కాంగ్రెస్ పార్టీ
# మండల అధ్యక్షుడిగా ధర్మగోని రాజగౌడ్ నియామకం

- పార్టీ బలోపేతానికి కీలక అడుగు



**కామారెడ్డి రూరల్ మే 3 ప్రజా జ్యోతి** కామారెడ్డి రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ధర్మగోని రాజగౌడ్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అధికారికంగా ప్రకటించగా, పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమైంది. రూరల్ మండల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించడం వంటి లక్ష్యాలతో ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ నియామకాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహేష్ కుమార్ మాట్లాడుతూ, ధర్మగోని రాజగౌడ్ పార్టీ పట్ల విశ్వాసం, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల అంకితభావం కలిగిన నాయకుడని కొనియాడారు. ఆయన నాయకత్వంలో కామారెడ్డి రూరల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టం అవుతుందని, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలు వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన బాధ్యతలు స్వీకరించిన ధర్మగోని రాజగౌడ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం గ్రామం గ్రామం తిరిగి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ విధానాలను ప్రజలకు చేరవేసి, ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతు కృషి పూర్తి స్థాయిలో అందిస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ధర్మగోని రాజగౌడ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా అభినందించారు. ఆయన నియామకంతో మండలంలోని పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామీణ స్థాయిలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ధర్మగోని రాజగౌడ్ నియామకం కామారెడ్డి రూరల్ కాంగ్రెస్ పార్టీలో నూతన శక్తిని నింపుతూ, పార్టీ భవిష్యత్ కార్యాచరణకు బలమైన పునాది వేస్తుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

# సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- గర్గుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు
- పాల్గొన్న కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ చింతాల దివ్య రవి తేజ గౌడ్
- పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు





**కామారెడ్డి రూరల్ మే 3 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మించబడిన గృహాల్లో లబ్ధిదారులు గృహప్రవేశం చేయడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. నూతన గృహాల్లో అడుగుపెట్టిన కుటుంబాల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది. గ్రామమంతా పండుగ వాతావరణంలో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ పరమావధి అని అన్నారు. ప్రతి పేద కుటుంబం గౌరవప్రదమైన నివాసంలో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు.గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతాల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. గూడెం గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నాయకులు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త ఇళ్లలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.గృహప్రవేశం సందర్భంగా గ్రామ ప్రజలు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువస్తున్న పథకమిదేనని అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు సురక్షితమైన నివాసం లభించడం గ్రామీణ అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గర్గుల్ గ్రామంలో నిర్వహించిన ఈ గృహప్రవేశ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతను, అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తూ ఆదర్శ కార్యక్రమంగా నిలిచింది.

### బోధన్ ఆత్మ ప్రమాదంలో ఉంది వంద స్తంభాల గుడిపై
# ఉదయ్ కుమార్ మహారాజ్ సంచలన వ్యాఖ్యలు




**ప్రజా జ్యోతి. బోధన్. మే.3.** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని భీముని బస్తీలో నిర్వహించిన హిందూ సమ్మేళనం ఆధ్యాత్మికం చైతన్యంతో వెలివేరిసింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మల్లారం శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ యోగాధారణ ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ మహారాజ్ మాట్లాడుతూ హిందువులందరూ ఐక్యమత్యంతో ఉండాలని సనాతన ధర్మాన్ని రక్షించుకుంటూ బలమైన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బోధన్ ఆత్మ వంటి 100 స్తంభాల గుడి పునర్నిర్మానానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని మతమార్పిడులు లవ్ జిహాద్ వంటి సామాజిక సవాళ్లపై అప్రమత్తంగా ఉండాలని ప్రసంగించారు సుమారు 2000 మందికి పైగా భక్తులు భారీ సంఖ్యలో తాలి రావడంతో ఈ సమ్మేళనం పట్టణంలో చర్చ నీ అంశంగా మారింది ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా విజయవంతం చేసిన నిర్వాహకులు వక్తలు ప్రజలకు ప్రత్యేకంగా అభినందించారు హిందూ ధర్మాన్ని ఎవరు మనకూడదని అలాగే ప్రతి ఒక్కరు కూడా తమ వంతు బాధ్యత గా తీసుకొని 100 స్తంభాల గుడి కి పూర్వ వైభవం తీసుకురావాలని అన్నారు

# అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవం



**ముప్కాల్ ( ప్రజా జ్యోతి ) మే 3:** ముప్కాల్: మండల కేంద్రంలోని దూలగుట్ట వద్దగల శుక్రవారం అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినట్టు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈనెల 4 నుండి 6వ తారీకు వరకు ఉత్సవ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన, అన్నదానం చేపడం జరుగుతుందని అన్నారు.

# సమాజం తీరే ఇంత..!

- అక్రమాలపై రాస్తే ఆగ్రహం... రాయకపోతే విమర్శ..!
- పాత్రికేయుడి బాధ్యతపై పౌరసమాజం ద్వంద్వ వైఖరి

**(నర్సాపూర్ -- ప్రజాజ్యోతి, ప్రతినిధి)** సమాజం పోకడ విచిత్రంగా మారింది. తప్పును తప్పు అని ఎత్తిచూపితే ఒక బాధ.. ఎత్తిచూపకపోతే మరో ఆవేదన. ముఖ్యంగా నర్సాపూర్ లాంటి పట్టణ కేంద్రాల్లో విలేకరి వృత్తి 'కత్తి మీద సాము'లా తయారైంది. సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అక్రమాల్ని ఎండగడితే సమాజం స్పందిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది.

**కల్తీపై రాస్తే.. చిరువ్యాపారులపై ప్రతాపమా?**

పట్టణంలోని పలు ప్రాంతాల్లో చిరు వ్యాపారులు తమ పొట్టకూటి కోసం వ్యాపారాలు చేసుకుంటున్న మాట వాస్తవమే. అయితే, వీరిలో కొందరు లాభాపేక్షతో ఆహార పదార్థాలను కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. బాధ్యతాయుతమైన పాత్రికేయుడిగా ఈ అక్రమాలను వెలుగులోకి తెస్తే.. "పాపం చిన్న వ్యాపారుల పొట్ట కొడతారా? వారిపైనే మీ ప్రతాపమా?" అంటూ సమాజంలోని కొందరు మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ కల్తీ అనేది నేరం అని తెలిసినా, సానుభూతి ముసుగులో ఆ తప్పును కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోంది.

**రాయకపోతే.. 'నాలుగో సింహం' నిద్రపోతుందా?**

అదే సమయంలో.. ఒకవేళ ఏదైనా కారణంతో వార్త ప్రచురితం కాకపోతే, ప్రజలే మళ్ళీ గొంతు ఎత్తుతున్నారు. "ప్రజారోగ్యం పాడవుతుంటే విలేఖరులు ఏం చేస్తున్నారు? వ్యవస్థలో నాలుగో సింహం నిద్రపోతుందా?" అంటూ మరో మారు ప్రశ్నిస్తారు. అంటే, అక్రమాలను రాస్తే ఒక గొడవ, రాయకపోతే మరో గొడవ అన్నట్లుగా పరిస్థితి తయారైంది.

**మారాల్సింది ఎవరు?**

సమాజ హితం కోరి వార్తలు రాసినా, వ్యక్తుల ప్రయోజనాల కోసం నిజాలను దాచాలని చూడటం ఎంతవరకు సమంజసం? నలుగురికి మేలు జరిగే పని చేసినప్పుడు అండగా ఉండాల్సింది పోయి, తప్పు చేసే వారికి వత్తాసు పలకడం విచారకరం. సమాజం తన పోకడను మార్చుకోనంత కాలం, వ్యవస్థలో మార్పు రావడం కష్టమే. అక్రమాల్ని ప్రశ్నించే గొంతుకను ప్రోత్సహించాల్సింది పోయి, ప్రశ్నార్థకం చేయడం పౌరసమాజం విజ్ఞతకే వదిలేయాలి.

# మండలంలో పక్కదారి పడుతున్న భారత్ గ్యాస్

- సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతోనే భారత్ గ్యాస్ బ్లాక్ మార్కెట్కు
- కొండాపూర్ గ్రామానికి భారత్ గ్యాస్ బందే - గ్రామానికి రావాల్సిన భారత్ గ్యాస్ పక్కదారి పడుతుందంటున్న ప్రజలు
- రెండు నెలలుగా అవస్థలు పడుతున్న ప్రజలకు భారత్ గ్యాస్ అందడం లేదంటున్నారు
- భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యంతో బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారని అనుమానాలు




**మనోహరాబాద్, మే 03 (ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా చేగుంట నుంచి భారత్ గ్యాస్ సరఫరా చేస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యంతో మనోహర మండలంలోని గ్రామాలకు రావలసిన భారత్ గ్యాస్ పక్కదారి పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలో పక్కదారి పడుతున్న భారత్ గ్యాస్ కొండాపూర్ గ్రామానికి రెండు నెలలు కావస్తున్న వినియోగదారులకు భారత్ గ్యాస్ సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని ఆ గ్రామ ప్రజలు భారత్ గ్యాస్ ఏజెన్సీ పై మండిపడుతున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కల్లకల్ గ్రామంలో ఇతర రాష్ట్రాల వారు ఉండటంతోనే ఈ భారత్ గ్యాస్ తప్పుదోవ పడుతుందని పలువురు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండాపూర్ గ్రామానికి ఇతర కంపెనీలకు చెందిన గ్యాస్ సర్ఫరలేఖ ముందే మొట్టమొదటి గ్యాస్ భారత్ గ్యాస్ అని మహిళలు భారత్ గ్యాస్ ఏజెన్సీ పై పలు ఆరో స్తున్నారు. భారత్ గ్యాస్ ఏజెన్సీ చేగుంట నుంచి దాదాపు 40 కిలోమీటర్లు చేస్తున్నారు అయినప్పటికీ బ్లాక్ మార్కెట్కు తరలించి అధిక సొమ్ము చేసుకొని వినియోగదారులకు భారత్ గ్యాస్ సరోఫరల్ నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సివిల్ సివిల్ సప్లై అధికారులు పట్టించుకోకపోవడం మరొక నిదర్శనం అని చెప్పుకోవచ్చని సివిల్ సప్లై అధికారులపై పలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు హోటళ్లలో కమర్షియల్ గ్యాస్ వాడాల్సి ఉన్న ఎల్పిజి గ్యాస్ వాడుతున్న సివిల్ సప్లై అధికారులు గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్నారని పలువురు మహిళలు అధికారులపై మండిపడుతున్నారు.

# వాలీబాల్ వేసవి శిబిరం ప్రారంభం

- ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్





**కౌడిపల్లి, ప్రజా జ్యోతి, మే 3:** కౌడిపల్లి మండల కేంద్రంలో వాలీబాల్ వేసవి శిబిరాన్ని స్థానిక ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ శిబిరం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ సెంటర్ ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు జరుగుతుంది. ఈ శిబిరం ముఖ్య ఉద్దేశం పిల్లలు ఫోన్లు, టీవీలకు అలవాటు పడకుండా దూరంగా ఉంచి, శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా తయారుచేయడం అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ, వాలీబాల్ వంటి క్రీడలు పిల్లలలో క్రమశిక్షణ, ఆరోగ్యం, సమన్వయం పెంపొందించడానికి ఉపయోగపడతాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ శిబిరానికి పంపించి సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ, 14 సంవత్సరాల లోపు ఆడ, మగ పిల్లలకు వాలీబాల్ కోచింగ్ అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 7989883389 నంబర్ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవేందర్, నాగరాజు, వీరేశం గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రుచి వెనక రోగం.. పట్టించుకోని యంత్రాంగం!

- నర్సాపూర్లో వీధి వ్యాపారుల ఇష్టారాజ్యం.!



**నర్సాపూర్, మే 03 (ప్రజాజ్యోతి)** చూడగానే ఊరించే రంగులు.. నోరూరించే రుచులు.. కానీ ఆ రుచి వెనుక రోగాల ముప్పు పొంచి ఉందన్న నిజాన్ని నర్సాపూర్ పట్టణ ప్రజలు విస్మరిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్ పరిసరాల్లో వెలుస్తున్న చిరు వ్యాపార కేంద్రాల్లో పారిశుధ్యం పడకేసింది. నిబంధనలు పాటించాల్సిన వ్యాపారులు కాసుల వేటలో పడి సామాన్యుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.

**నిబంధనలు బేఖాతరు..**

ఆహార భద్రతా ప్రమాణాల ప్రకారం విక్రయదారులు పాటించాల్సిన కనీస జాగ్రత్తలు ఇక్కడ ఎక్కడా కానరావడం లేదు. పానీపూరి, చాట్ మసాలా వంటి పదార్థాలను వడ్డించేటప్పుడు చేతులకు గ్లౌజులు ధరించడం తప్పనిసరి. కానీ, వ్యాపారులు నేరుగా చేతులతోనే వడ్డిస్తున్నారు. శీతల పానీయాలు, లస్సీలు మరియు పానీపూరి తయారీలో వాడుతున్న నీరు ఎంతవరకు సురక్షితమో ఎవరికీ తెలియదు. రోడ్ల పక్కనే ఉండటంతో వాహనాల నుంచి వచ్చే దుమ్ము, ధూళి నేరుగా ఆహార పదార్థాలపై పడుతున్నా.. మూతలు పెట్టే నాథుడే కరువయ్యాడు.

**అధికారుల 'చిరు' నిర్లక్ష్యం!**

వీరు చిరు వ్యాపారులు కదా అనే ఉదాసీనత మున్సిపల్ అధికారుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణంలో ఇన్ని ఆహార కేంద్రాలు నడుస్తున్నా, కనీసం ఒక్కసారి కూడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి అపరిశుభ్రం, నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## తెలంగాణ తొలి మాజీ డిప్యూటీ స్పీకర్

# పద్మ దేవేందర్ రెడ్డి దంపతులకు కళ్యాణ శుభలేఖ అందజేత



**హవేలి ఘనపూర్ (ప్రజాజ్యోతి) మే: 03** హవేలిఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప. సాయిలు కుమార్తె వివాహం ఈ నెల 10వ తేదీన మెదక్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరగనుంది. ఈ నేపథ్యంలో గురువారం సాప.సాయిలు, గ్రామ నాయకులతో కలిసి హైదరాబాద్లోని కొంపల్లిలో మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి దంపతులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి,వివాహానికి విచ్చేసి ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాప. శ్రీనివాస్ ,సురేష్,శ్యామ్ తదితరులు ఉన్నారు.

# చేర్యాలలో 'దళిత రత్న' రాజేందర్కు ఘన సన్మానం



**చేర్యాల మే 03(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డును అందుకున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ ను ఈరోజు చేర్యాలలో మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం అందించే ఈ పురస్కారాన్ని రాజేందర్ అందుకోవడం పట్ల కుల సంఘం పెద్దమనుషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ.. దళిత సమాజం పట్ల తాను చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య,మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ముస్త్యాల నాగేశ్వరరావు,కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ముస్త్యాల కిష్టయ్య,కుల అధ్యక్షుడు మల్లిగారి యాదయ్య,సీనియర్ అడ్వకేట్ భూమిగారి మనోహర్, భూమిగారి రత్నం, ఎర్రోళ్ల శ్రీనివాస్, మల్లిగారి సూరయ్య, రామగల్ల బాబు, మల్లిగారి శ్రీనివాస్, భూమిగారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం

- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ








**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మే 03:** మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చారనాల నడుమ పట్టు వస్త్రాలు తలంబ్రాలతో అంగరంగ వైభవంగా జరిపించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ఒడిబియ్యం పోశారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని పల్లెగడ్డ గోపాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. మంత్రిని ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బస్వరాజ్ , వైస్ చైర్మన్ ఘటంగారి ఈశ్వరప్ప పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వీరభద్ర స్వామి భద్రకాళి గుళ్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా విలేకరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్ష





**సిద్దిపేట, మే 03, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో నీట్-2026 పరీక్ష ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహించారు. మొత్తం 937 మంది అభ్యర్థుల్లో 916 మంది హాజరుకాగా, 21 మంది గైర్హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ స్వయంగా పరీక్ష కేంద్రాలను సందర్శించి నిర్వహణను పర్యవేక్షించారు. ముందస్తు ప్రణాళికతో పాటు ఆర్డీఓ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేయడంతో పరీక్ష విజయవంతంగా ముగిసిందన్నారు. పరీక్ష నిర్వహణలో పాల్గొన్న అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

# రేవంత్ డూప్లికేట్ రైతుబిడ్డ

- నిబంధనల పేరుతో ఇబ్బందులా - రైతుల ఉసురు పోసుకుంటున్న రాష్ట్ర సర్కార్
- రాజీవ్ రహదారి మల్లారంలో రైతుల రాస్తారోకో - సంఘీభావం తెలిపిన హరీష్ రావు







**చిన్నకోదూరు, మే03,(ప్రజాజ్యోతి):** రైతు బిడ్డనని చెప్పుకుంటూ రైతుల పంటలను కొనుగోలుచేయకుండా ఇబ్బంది పెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి డూప్లికేట్ రైతుబిడ్డ అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. దాదాపు నెల రోజులు కావస్తున్న పంటల కొనుగోలు ప్రారంభం చేయటం లేదంటూ రాజీవ్ రహదారి మల్లారం లో రైతులు రాస్తారోకో చేపట్టారు. అదే వైపుగా వెళ్లిన హరీష్ రావు రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదేశపూర్వకంగా రైతుల పంటలను కొనుగోలు చేయొద్దని నిబంధనలు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను గోస పెడుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలను మాత్రం పేరుకే ప్రారంభించారు తప్పితే ఇప్పటివరకు ఒక గింజ కూడా కొనలేదన్నారు. మల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పోసి 28 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు గింజ కూడా కొనకపోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారన్నారు. వడ్ల లో తాలు ఉందంటూ కోతల పేరుతో బస్తాకు అదనంగా రెండు కిలోలు తూకం వేయాలంటూ అధికారులు రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గత నాలుగు రోజులుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో సంచులు లేవని అదేవిధంగా పక్క జిల్లాలైన ఖమ్మం, అదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డిలలో రైతు లేదా అన్ని బ్యాగులను కొనుక్కొని రావాలంటూ అధికారులు చెబుతున్నారని ఈ విషయంలో రైతులు కన్నీరు పెడుతున్నారని హరీష్ రావు తెలిపారు. మండల కేంద్రంలోని అల్లిపూర్ సొసైటీలో పొద్దుతిరుగుడు పంటను తీసుకువచ్చి ఎప్పుడు తూకం వేస్తారో అని రైతులు ఎదురుచూస్తున్నారని, 22 రోజులైనా పొద్దుతిరుగుడు పంటను ఇంకెప్పుడు కొంటామో అని అధికారులు చెప్పడం లేదన్నారు. ఈ యాసంగిలో 90 లక్షల టన్నుల వడ్లను కొనుగోలు చేస్తామని చెప్పి నేటికీ 10 పైసల మందం వడ్లను కూడా కొనుగోలు చేయలేదన్నారు. మండుతున్న ఎండలతో రైతులు వడదెబ్బ తగిలి కుప్పల వద్ద రాలిపోతున్నారని, పంటను కొనుగోలు చేయకపోవడంతో క్వింటాలుకు 400 నుండి 500 ల తక్కువ రేటుకు బయట అమ్ముకుని రైతన్న నష్టపోతున్నడన్నారు. పంటలు ఎప్పుడు కొంటారని అధికారులను అడిగితే పైనుంచి ఆదేశాలంటారని, మొత్తంగా పంటలను కొనుగోలు చేయొద్దనేదే ప్రభుత్వ ఉద్దేశం అంటూ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ఏ విధంగా అయితే నిబంధనలు లేకుండా కొనుగోలు జరిగాయో ఇప్పుడు కూడా అదే విధంగా పంట కొనుగోళ్ళ చేపట్టాలన్నారు. మొక్కజొన్న రైతులకు వెంటనే గన్ని బ్యాగులను అందించి అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో పేరుకుపోయిన పొద్దు తిరుగుడు, వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రైతులు, మల్లారం సర్పంచ్ హరీష్,పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## పెళ్లికూతురు వివాహానికి పుస్తే మెట్టెలు అందజేసిన సర్పంచ్

- మీ సహకారం ఎన్నటికీ మర్చిపోలేం
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు కుటుంబ సభ్యులు



**తాండూరు మే 3 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సిరిగిరి పేట గ్రామానికి చెందిన తిమ్సన్ పల్లి లక్ష్మి,మల్లేశం దంపతుల కూతురు సరస్వతి,మహేష్ శ్రీ వివాహం ఆదివారం రోజు గ్రామంలోని పెళ్లికూతురు నివాసంలో ఘనంగా జరిగింది. ఇట్టి వివాహ మహోత్సవంలో భాగంగా గ్రామ సర్పంచు పరశురాం, కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పెళ్లికూతురు సరస్వతి, మహేష్ నూతన దంపతుల వివాహానికి అత్యంత పవిత్రమైనటువంటి తాళిబొట్టు కాలిమెట్టెలు కానుకగా అందజేసి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో ఏ వివాహం జరిగిన కూడ గ్రామ సర్పంచుకు మొదటి పెళ్లి పత్రిక ఇవ్వడం ఆయన ఆశీస్సుల కోసం ఎదురు చూస్తారు అక్కడి ప్రజలు. పెళ్లి జరిగే కుటుంబానికి ఓ అన్నయ్యగా గ్రామ సర్పంచ్ పరుశురాం నేనున్నానంటూ అభయమిచ్చే నాయకుడిగా ముందుకు వెళుతున్నాడు. సర్పంచ్ కు తోడుగా కట్ట మైసమ్మ దేవాలయం కమిటీ అండగా నిలవడంతో శుభకార్యాలలో సందడి నెలకొంటుంది. ఈ వేడుకలలో గ్రామ పెద్దలు లక్ష్మప్ప, రాజశేఖర్, రమేష్, అఖిల్ కుటుంబ సభ్యులు బంధువులు స్థానికులు ఉన్నారు.

## దేశాభివృద్ధికి విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయమే కీలకం : నాగవర్ధన్



**పరిగి, మే 03 (ప్రజాజ్యోతి) :** దేశ అభివృద్ధికి విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం అనే నాలుగు ప్రధాన రంగాల బలోపేతమే మూలాధారమని వికారాబాద్ జిల్లా రాపోలు గ్రామానికి చెందిన నాగవర్ధన్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో పలు సూచనలు చేశారు. కులాల పేరుతో పాఠశాలలను విభజించకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను కేజీ నుంచి పీజీ వరకు అందించాలని సూచించారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలని అన్నారు. ఉచిత పథకాల కంటే ప్రజల్లో స్వయం సమృద్ధి భావన పెంపొందేలా విధానాలు ఉండాలని పేర్కొన్నారు. యువతకు ప్రతి సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా నేరాలను నియంత్రించవచ్చని తెలిపారు. వ్యవసాయాన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు. మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం, సాగు రంగాలపై ప్రభుత్వాలు అధిక పెట్టుబడులు పెట్టినప్పుడే దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని నాగవర్ధన్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

- డీసీఎంస్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**పెద్దేముల్ మే 3 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో డీసీఎంస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధార సింగ్,స్థానిక నాయకులతో కలిసి తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించడంతో డబ్బులు సకలంలో రావడంతో పాటు భద్రత కూడ ఉంటుందన్నారు. నగదు చెల్లిస్తారని దళాలను ఆశ్రయిస్తే మొదటికే మోసం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దీనికి సంబంధించిన విధివిధానాలను స్థానిక వ్యవసాయ అధికారుల ద్వారా తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య,వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి. రాష్ట కన్వీనర్ టిపిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ యం.డి.రియాజ్,వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, డిసిఎంఎస్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## టీచర్స్ కాలనీలో జనరల్ మీటింగ్ మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ హాజరు

సమస్యల పరిష్కారానికి హామీ



**బోయిన్‌పల్లి, మే 3 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లిలోని టీచర్స్ కాలనీ వాసుల జనరల్ మీటింగ్ ఆదివారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్ల అభివృద్ధి, నీటి సమస్యలపై పరిశీలన చేసినట్లు ఆయన తెలిపారు. ఇకపై కాలనీ ప్రజలకు అవసరమైన షేడ్ నిర్మాణం కూడా చేపడతామని పేర్కొన్నారు.ముద్దం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ, కాలనీ వాసులు మతాలకు అతీతంగా ఐక్యతతో జీవించాలని, ఏ సమస్య వచ్చినా ఎప్పుడైనా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా కాలనీ ఎన్నికలను సమరస్యంగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు.కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, మట్టి శ్రీను, చందు యాదవ్, శేఖర్ యాదవ్ ,రాజు, ఉదయ్, బుర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ సిమెంట్ కర్మాకారంలో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం!





ఫైల్ ఫోటో

- ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులతో శ్రమ దోపిడీ
- దినసరి వేతనంలో కోతలు పెడుతున్న కాంట్రాక్టర్ కమల్ పాండే
- కార్మిక శాఖ అధికారులు స్పందించాలి
- ఏఐటియుసి కార్మిక సంఘం అధ్యక్షుడు దస్తప్ప

**తాండూరు మే 3 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామ శివారులో కొనసాగుతున్న సిసిఐ (సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కంపెనీలో ప్యాకింగ్ ప్లాంట్ విభాగంలో కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికుల దినసరి వేతనంలో నుండి కమల్ పాండే అనే కాంట్రాక్టర్ కోతలు పెడుతున్నాడు. సిసిఐ సిమెంట్ కర్మాగారంలో (కంపెనీలో)ని ప్యాకింగ్ ప్లాంట్ విభాగంలో ఉన్న కాంట్రాక్టర్ కమల్ పండే ఇక్కడ పనిచేసే కార్మికులకు ఇచ్చే రోజు వారి వేతనం రూ 610 రూపాయలు చెల్లించేవారని ఏఐటీయూసీ కార్మిక సంఘం అధ్యక్షుడు దస్తప్ప చెప్పారు. కార్మికులకు చెల్లించె రోజువారి వేతనంలో నుండి వంద రూపా యలు కోత విధించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కార్మికులపై పెత్తనం చెలాయిస్తూ కార్మికులు చెమటోడ్చి పనిచేసిన వేతనంలో నుండి కోతలే మిటి ఏమిటి అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమీపములోని ఇతర కంపెనీలతో పోలిస్తే సగానికి సగమే అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. బెల్కటూరు గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఆదాని సిమెంట్ కంపెనీలో ప్యాకింగ్ ప్లాంట్ కార్మికులకు రోజువారి వేతనం రూ 974,అలాగే మల్కా పూర్ సిమెంట్ కర్మాగారంలో ప్యాకింగ్ ప్లాంట్ లో పనిచేసే కార్మికులకు రోజువారి వేతనం రూ 1050 చెల్లిస్తున్నారని కార్మిక సంఘం నాయకుడు గుర్తు చేశారు. ఇదంతా కూడా కార్మిక శాఖ పరిధిలోకి రాధా అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు కార్మికుల శ్రమ దోపిడిని దోచుకు నేందుకు కమల్ పాండే రెచ్చిపో తున్నాడని చెప్పారు.

## ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం బడుగు వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక

- బకాయిలపై గందరగోళం విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళనలు
- టిపిజెఎంఏ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాస్



**వికారాబాద్ ప్రతినిధి, మే 03 (ప్రజాజ్యోతి) :** ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని బడుగు వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని, దీన్ని యథావిధిగా కొనసాగించాలని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారనివి ద్యావేత్త, టిపిజేఎం ఏ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే. శ్రీనివాస్ ప్రభుత్వానికి సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై గందరగోళం విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళనలు జరిగే అవకాశం ఉందనే హెచ్చరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కాలర్‌షిప్--ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ పథకం ద్వారా లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి అవకాశాలు పొందిన విష యం తెలిసిందే. అయితే, గత ప్రభుత్వాలు చెల్లింపులను సకాలంలో చేయ కపోవడంతో భారీగా బకాయిలు పేరుకుపోయాయి. ప్రస్తుతం సుమారు రూ.8 వేల కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు సమాచారం. ఈ బకాయిల చెల్లింపులో జాప్యం కారణంగా ప్రభుత్వం మీద ఆర్థిక భారం పెరిగిందని, అదే సమయంలో విద్యార్థులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నిబంధనలు సమస్యలను పరిష్కరించేలా కాకుండా మరింత గందరగోళానికి దారి తీస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫీజులను నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేసి, ఆ తరువాత విద్యాసంస్థలకు చెల్లించాలనే విధానం సరైనది కాదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం చెల్లింపులు ఆలస్యం చేస్తే విద్యార్థులు, కాలేజీల మధ్య ఘర్షణలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు.

విద్యార్థులు కోర్సు పూర్తి చేసే నాటికి ఫీజులు పూర్తిగా చెల్లించక పోతే, వారి సర్టిఫికెట్లను నిలిపివేయడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందుకే విద్యాసంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, విద్యార్థుల సర్టిఫికెట్లను ఆపకూడదని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం బకాయిల చెల్లింపుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని, నిర్దిష్ట కాలపరిమితిలో చెల్లింపులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పథకాన్ని రద్దు చేసే ఆలోచన ఉంటే వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే ఇది మెజార్టీ వర్గాల భవిష్యత్తుపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాకుండా బడుగు వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక అని, దీన్ని యథావిధిగా కొనసాగించాలని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడుతున్నారని స్పష్టం చేశారు.

## ఆర్టీసీ బస్సులు ఢీకొని ప్రయాణికులకు స్వల్ప గాయాలు





**అబ్దుల్లాపూర్ మెట్టు మే 03(ప్రజాజ్యోతి) :**

హయత్ నగర్ బస్ స్టేషన్ కు చేరుకుంటున్న మూడు ఆర్టీసీ బస్సులు ఢీకొనడంతో బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. హయత్ నగర్ లో సుమారు ఉదయం 10 గంటల సమయంలో ఎల్బీనగర్ వైపు నుండి హయత్ నగర్ బస్ స్టేషన్ వైపు మూడు ఆర్టీసీ బస్సులు చేరుకుంటున్న క్రమంలో హయత్ నగర్ బస్ స్టేషన్ పక్కన గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వరకు చేరుకున్న క్రమంలో ఆర్టీసీ బస్సులకు ముందుగా వెళుతున్న ఒక కారు సడన్ గా బ్రేక్ వేయడంతో వెనుక వైపు నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ సైతం బ్రేక్ వేయడంతో బస్సులు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి.ఈ కుదింపుతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్పంగా గాయాలైనట్లు తెలుస్తోంది. గాయాల పాలైన ప్రయాణికులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లుగా స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంతో విజయవాడ జాతీయ రహదారిపై సుమారు గంటపాటు వాహనాల రాకపోకలు స్తంభించి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## పిల్లల వేసవి శిబిరం ప్రారంభోత్సవం చేసిన డాక్టర్ కె నారాయణ




**శేరిలింగంపల్లి, మే 03 (ప్రజాజ్యోతి) :** పిల్లలకు వేసవి శలవులలో వివిధ నైపుణ్యాలు నేర్చుకుంటూ వేసవి సమయాన్ని సద్వినియోగం చేసుకోటానికి నీలం రాజశేఖర రెడ్డి రీసెర్చ్ సెంటర్,చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్,సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీ లోని ఛిల్డ్రన్స్ లైబ్రరీ లో పిల్లలకు మంచి కార్యక్రమాలు రూపొందించబడినాయి. డ్రాయింగ్ ఌ పెయింటింగ్, క్రాఫ్ట్ వర్క్స్, సింగింగ్, స్టోరీ రైటింగ్, స్టోరీ టెల్లింగ్, రీడింగ్, క్లే వర్క్, డ్రామా రైటింగ్ ఌ ప్లేయింగ్ మొదలైన సృజనాత్మక కార్యక్రమాలు ఆదివారం ఉదయం 10.00 గంటలకు సి ఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె నారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది పిల్లలు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలకు కాగితంతో క్రాఫ్ట్ చేయటం,ఫాబ్రిక్ పెయింటింగ్ నేర్పించడం తో పాటు క్యారమ్స్, చెస్ వంటి ఆటలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డా. కె.నారాయణ మాట్లాడుతూ... వేసవి సమయము లో పిల్లలు సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని ఇటువంటి క్యాంపు లకు వెళ్ళడం ఎంతో ఉపయోగకరముగా ఉంటుందని, పిల్లలు అందరూ దీని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.జ్యోత్స్న ఫాబ్రిక్ పెయింటింగ్, సునీత,కె.జ్యోత్స్న పేపర్ క్రాఫ్ట్‌లో పిల్లలకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి నీలం రాజశేఖర్ రెడ్డి పరిశోధన కేంద్రం డైరెక్టర్ సురేష్ బాబు, కన్వీనర్ అజయ్ కుమార్, కమిటీ మెంబర్స్ డా.బి వి విజయ లక్ష్మి,డా.కె.పూర్ణచంద్ర రావు, సుబ్బరామన్, వెల్లంకి అనిల్, సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీ కన్వీనర్ రాజగోపాల్ రెడ్డి, కొ కన్వీనర్ కె.జ్యోత్స్న,మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జే.కల్పన,మంజరి,సి ఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమం నివాసులు తదితరులు పాల్గొన్నారు. వేసవి శిబిరం ద్వారా మే నెలలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని వాటిని పిల్లలు తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో శాస్త్రి నగర్ బస్తీలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటన





**బోయిన్ పల్లి,మే 03. (ప్రజా జ్యోతి) :** నవ కంటోన్మెంట్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వార్డు-7 పరిధిలోని శాస్త్రి నగర్ బస్తీలో ఆదివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల లోపాలు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు వంటి అంశాలను ఎమ్మెల్యే శ్రద్ధగా విన్నారు. సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రత్యేకంగా బస్తీ ప్రజలకు కమ్యూనిటీ హాల్ అవసరం ఉందని గుర్తించిన ఎమ్మెల్యే, దాని నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించి త్వరలో పూర్తి చేయిస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, మెరుగైన కంటోన్మెంట్ నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జమీల్, నాయకులు మురళీ ముదిరాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానీ, గణేష్ టెంపుల్ ఛైర్మన్ ప్రభాకర్ యాదవ్, శాంసన్ సూర్యకాంత్, చాముండేశ్వరి తదితరులు, కార్యకర్తలు మరియు బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాలనీలలో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్
- 16వ వార్డులో జేసీబీతో పారిశుద్ధ్య పనులు



**పరిగి, మే 03 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని 16వ వార్డులో జేసీబీ సహాయంతో మురుగు కాలువల శుభ్రత పనులు నిర్వహించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరిచే చర్యలు చేపట్టారు. అదేవిధంగా కాలనీవాసులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, ఆహార వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయ కూడదని, వంట నూనెను నేరుగా సింక్‌లో పోయవద్దని సూచించారు. ఇంటి మురుగు వెళ్లే చోట జాలీలు ఏర్పాటు చేసుకోవాలని, తెరిచి ఉన్న కాలువలకు మూతలు ఉండేలా చూడాలని తెలిపారు. వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా మళ్లిస్తే కాలువలపై భారం తగ్గుతుందని చెప్పారు. మురుగు కాలువలు సరిగా లేకపోతే డెంగ్యూ, మలేరియా, డయేరియా, కలరా వంటి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుల నియామకం





**పరిగి, మే 03 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) పరిగి నియోజకవర్గంలోని మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ధార సింగ్ జాదవ్‌తో సంప్రదింపుల అనంతరం ఈ నియామకాలను ఖరారు చేశారు. ఈ మేరకు పరిగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా జి. వెంకట్ రాములు, పరిగి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి నియమితులయ్యారు. అదేవిధంగా పూడూర్ మండలానికి సీతారాం సురేందర్ ముదిరాజ్, దోమ మండలానికి శాంత్ కుమార్, కుల్కచర్ల మండలానికి గోపాల్ నాయక్, చౌడాపూర్ మండలానికి వి.చెందర్ శేఖర్ నియమితులయ్యారు. నూతన అధ్యక్షులు క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ ఆశాభావం వ్యక్తం చేసింది.

## సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ వైద్య సంస్థ ఘనంగా ప్రారంభోత్సవం

- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజాజ్యోతి) ప్రతినిధి :** కొత్తపేట డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో నూతనంగా ప్రారంభమైన సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ వైద్య సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు. దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి యూరాలజీ మరియు నెఫ్రాలజీ వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా యూరాలజీ, కిడ్నీ సంబంధిత చికిత్సలు ఒకే వేదికపై ఆధునిక సదుపాయాలతో అందించబడటం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. వైద్యరంగంలో ఇటువంటి ప్రత్యేక సంస్థలు పెరగడం సమాజ ఆరోగ్యాభివృద్ధికి దోహదపడుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు సూర్య ప్రకాష్ గారి వైద్య బృందాన్ని సుధీర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, భారస నాయకులు మహేష్ రెడ్డి మరియు ఇతర నాయకులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం - కాంగ్రెస్ నాయకుల హాజరు

ముస్తాబాద్, మే 3 ( ప్రజా జ్యోతి):
గూడూరు గ్రామంలో చాకలి శ్రావణి కృష్ణ దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి , మాజీ ఎంపిటిసిలు రాజు, శీను గార్లు, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు రంజాన్ నరేష్, మిరుదొడ్డి బాను పాల్గొన్నారు.
అలాగే గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు చాకలి బాబు , కొల్లాపురం రాజు , బీసీ సెల్ మండల అధ్యక్షుడు ప్రశాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరాజు, రాజేందర్, ఉమేష్, గణేష్ తదితరులు పాల్గొని గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## నీడనే ప్రాణం... గొడుగు కింద అవ్వ తిప్పలు

ముస్తాబాద్, మే 3 ( ప్రజా జ్యోతి):
తెలంగాణ ఎండలంటే మామూలు కాదు గదా! పొద్దుగాల పది దాటిందంటే చాలు... సూర్యుడు నిప్పుల కుప్పలా మండిపోతాడు. నెత్తి మీద అగ్గి పోసినట్టుగా, ఒళ్లు మొత్తం చెమటతో తడిసి ముద్దవుతుంది. రోడ్ల మీద ఎండమావులు కనిపిస్తున్నాయి గానీ, మనుషులే కనిపించని పరిస్థితి. గాలి కూడా వేడి వేడిగా తగిలి, ముఖంపై సెరపలు కొట్టినట్టుగా అనిపిస్తుంది. ఈ మండుటెండల్లో సామాన్యుల పరిస్థితి ఆగమాగంగా మారుతోంది. ఇలాంటి పరేషాన్ ఎండల మధ్యలో, ఓ వృద్ధ అవ్వ తన



బతుకుదెరువు కోసం రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకుంటోంది. కానీ ఎండ తీవ్రత తట్టుకోలేక, ఉన్న ఒక్క పాత గొడుగు కింద ఒదిగి కూర్చుంది. ఆ గొడుగు ఇచ్చే పిసరంత నీడే ఆమెకు ఇప్పుడు కొండంత ఆసరా. "ఈ ఎండలల్లో ఎట్ల బతకాలయ్యా బిడ్డా?" అన్నట్టుగా ఆమె ముఖం చూస్తేనే అర్థమవుతుంది. చుట్టూ మండే వేడి మధ్య, ఆ చిన్న నీడనే ప్రాణంగా భావిస్తూ కూరగాయలు అమ్ముకుంటోంది. వాడిపోతున్న కూరగాయలు... ఆరిపోతున్న గొంతు! అవ్వ దగ్గర ఉన్న పచ్చిమిర్చి, టమాటాలు కూడా ఎండ తట్టుకోలేక వాడిపోతున్నాయి. గిరాకీ లేకపోయినా పట్టుదలతో కూర్చున్న ఆమె గొంతు ఎండిపోతుంది. అప్పుడప్పుడు ఓ ముద్ద నీళ్లు తాగుతూ, గొడుగు నీడలో తల దాచుకుంటుంది. ఆమె కళ్లల్లో కనిపించే అలసట, ఈ ఎండల తీవ్రతకు అద్దం పడుతోంది. కష్టపడితేనే కడుపు నిండే జీవితం కాబట్టి, ఈ మండుటెండల్లో కూడా గొడుగునే ఆశ్రయంగా పెట్టుకుని కూర్చుంది. జర భద్రం... ఎండ దెబ్బ తగలకూడదంటే! అవ్వ లాంటి వాళ్లే కాదు, బయట తిరిగే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి: బయటకు వెళ్తే గొడుగు లేదా టోపీ తప్పనిసరి నీళ్లు, మజ్జిగ వంటి ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలి మధ్యాహ్నం వేళ అవసరం లేకుండా బయట తిరగకూడదు ఆ అవ్వ కష్టం చూస్తుంటే "ఎండకు ఎండి, వానకు తడిసి" అనే మాట అక్షరాల నిజమని అనిపిస్తుంది. ఆ చిన్న గొడుగు నీడ ఆమెకు తోడుగా ఉండాలని మనసారా కోరుకుందాం.

## సహకార సంఘ అభివృద్ధికి పాటుపడండి

తిమ్మాపూర్ మే 3 (ప్రజాజ్యోతి)
మత్స్యశాఖ సంఘ సభ్యులు ఒకరి కొకరు సహకరించుకుంటూ సహకార సంఘాల అభివృద్ధికి పాటుపడాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామానికి చెందిన మత్స్యశాఖ సహకార సంఘ సభ్యులు ఆదివారం కేంద్ర మంత్రి ని కలిసారు.ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో చైర్మన్ గా గెలిచినటువంటి బోళ్ల శంకర్, కోశాధికారి దాసరి తిరుపతి, డైరెక్టర్ లు గంగు రాజమల్లు,గోనెల



పర్శరాములు,పందుగ శ్రీనివాస్,కోతి మల్లేశం,కోతి రాజుకుమార్ లకు కేంద్ర మంత్రి శాలువాలతో సన్మానం చేసి అభినందించారు.అనంతరం గ్రామంలో ఉన్నటువంటి చెరువుల అభివృద్ధి కి కేంద్ర నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ద్వారా మంత్రి ని కోరారు. బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగు తిరుపతి, పండుగ రాజయ్య,గంగు లక్ష్మణ్ తదితరులు కేంద్ర మంత్రిని కలిసివారిలో ఉన్నారు..

## బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

### పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్ మే 3 (ప్రజాజ్యోతి)
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఒకటవ వార్డు సభ్యులు చిలుకూరు రాజు, ఎనిమిదో వార్డు సభ్యురాలు జక్కని నవ్యా సతీష్. బిజెపి సీనియర్ నాయకులు జక్కుల కుమార్,బూర్ల విద్యాసాగర్,మర్రి రాజు,జనగం సతీష్ ఇతర నాయకులు మానకొండూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి రసమయి బాలకిషన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, సీనియర్ నాయకులు ఎడ్ల బుచ్చిరెడ్డి,నాయిని వెంకట్ రెడ్డి,పాశం అశోక్ రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్,



మాతంగి లక్ష్మణ్,రామంచ రామిరెడ్డి , బోర్ర రవీందర్,వార్డు సభ్యులు గడ్డి రమేష్, నాయకులు మాదన రాజేందర్,వేల్పుల మల్లయ్య,మాదన రాజేందర్,పోతుగంటి వీరేందర్,దుండె మోహన్, మారం వీరేష్, కుక్కల రాజయ్య,తుమ్మేటి రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఓదెల్, కసాడి కుమార్, న్యాలం తిరుపతి, నాయిని రమేష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతురాజుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పి ఎం జె జ్యువెల్లరీ షాప్ లో కాల్పుల కలకలం

- బంగారం కొంటామని వచ్చి కాల్పులు జరిపిన దుండగులు
- ధైర్యంగా ఎదుర్కొన్న సిబ్బంది..
- దుండగుల కోసం పోలీసుల గాలింపు
- కాల్పుల్లో గాయపడ్డ నలుగురు సిబ్బంది
- బంగారం ఎత్తు కెళ్ళిన దుండగులు

కరీంనగర్ బ్యూరో, క్రైమ్, మే 3( ప్రజాజ్యోతి )
కరీంనగర్ నగరంలోని జ్యోతినగర్ ప్రాంతంలో ఆదివారం ఉదయం 10:45 గంటల సమయంలో జరిగిన జ్యువెలరీ షాపు కాల్పుల ఘటన తీవ్ర సంచలనానికి దారితీసింది. బంగారం కొనుగోలు చేస్తున్నట్లు నటిస్తూ షాపులోకి ప్రవేశించిన ఐదుగురు దుండగులు తుపాకులతో బెదిరించి బంగారు ఆభరణాలు దోచుకెళ్లేందుకు యత్నించగా, అడ్డుకున్న సిబ్బందిపై కాల్పులు



జరిపిన ఘటన కలకలం రేపింది.ఈ ఘటనలో గాయపడిన సిబ్బందిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ప్రస్తుతం వారి ప్రాణాలకు ప్రమాదం లేదని వైద్యులు వెల్లడించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

ఘటన ఎలా జరిగింది?
పోలీసులు, షాపు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... సాయంత్రం సమయంలో ఒక వ్యక్తి ముందుగా షాపులోకి వచ్చి "20 గ్రాముల గోల్డ్ చైన్ చూపించండి" అంటూ మాట్లాడాడు. కొద్దిసేపటికే మరో ఇద్దరు వచ్చి బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తామని చెప్పారు. సిబ్బంది ఆభరణాలు చూపిస్తున్న సమయంలో మరో ఇద్దరు షాపులోకి ప్రవేశించారు.అంతలోనే ఐదుగురు కలిసి తుపాకులు బయటకు తీసి సిబ్బందిని బెదిరించారు. తెలుగు, హిందీ భాషల్లో మాట్లాడుకుంటూ షాపులోని బంగారు



ఆభరణాలను బ్యాగుల్లో నింపేందుకు ప్రయత్నించారు. అయితే షాపు సేల్స్ మేనేజర్‌తో పాటు ఇతర సిబ్బంది ధైర్యంగా ఎదురుదాడి చేసి వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. కాల్పుల్లో కొంతమంది సిబ్బందికి గాయాలయ్యాయి. అయితే సిబ్బంది ప్రతిఘటనతో ఒక బ్యాగ్‌ను అక్కడే వదిలేసి దుండగులు పరారైనట్లు సమాచారం. హుటాహుటిన ఘటనాస్థలికి బండి సంజయ్

ఘటన సమాచారం అందుకున్న వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులతో కలిసి జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలరీ షాపుకు చేరుకున్నారు. షాపులోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన ఆయన, సిబ్బందిని పరామర్శించి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్‌తో మాట్లాడి దర్యాప్తు పురోగతిపై ఆరా తీశారు.

"దుండగులను కచ్చితంగా పట్టుకుంటాం"
బండి సంజయ్ మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఘటనను "అనుకోని, అత్యంత దురదృష్టకర సంఘటన"గా అభివర్ణించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఘటన జరిగే సమయానికి కేవలం పది నిమిషాల ముందు నేనే అదే ప్రాంతంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నాను. పోలీసులు కూడా అక్కడే ఉన్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమై కరీంనగర్ నగరాన్ని జల్లెడ పడుతున్నారు. దుండగులను కచ్చితంగా పట్టుకుంటారనే నమ్మకం ఉంది" అని తెలిపారు.అలాగే షాపు సిబ్బంది చూపిన ధైర్యాన్ని ఆయన ప్రత్యేకంగా





అభినందించారు.
"తుపాకులు చూపించి బెదిరించినా సిబ్బంది వెనక్కి తగ్గలేదు. ఎంతో ధైర్యంగా ప్రతిఘటించారు. అదే సమయంలో వారికి గాయాలయ్యాయి" అని పేర్కొన్నారు.

నగరమంతా హై అలర్ట్
ఘటన అనంతరం నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. నగరంలోని ప్రధాన రహదారులు, అవుట్ స్కర్ట్స్ ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషిస్తున్నారు. క్లూస్ టీం ఆధారాలు సేకరిస్తోంది. దుండగులు ఎలాంటి వాహనంలో వచ్చారు? ఎంత మేర బంగారం తీసుకెళ్లారు? స్థానికుల సహకారం ఉందా? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

వ్యాపారుల్లో ఆందోళన
పట్టపగలు జరిగిన ఈ కాల్పుల ఘటనతో నగరంలోని జ్యువెలరీ వ్యాపారులు, వ్యాపార వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రజలు భారీ సంఖ్యలో ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులు ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని భద్రత కట్టుదిట్టం చేశారు.
పి.ఎం.జె. జ్యువలర్స్ షాపును పరిశీలించి, బాధితులను పరామర్శించిన ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి
తెలంగాణ: మల్టీజోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి చోరీ ఘటన జరిగిన ప్రాంతంలో పర్యటించారు. ముందుగా ఆయన క్రైమ్ సీన్‌ను (ఘటనా స్థలాన్ని) క్షుణ్ణంగా పరిశీలించి, దర్యాప్తు పురోగతిపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.అనంతరం, ఐజీపీ స్థానిక ఆసుపత్రిని సందర్శించి, ఈ ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచిస్తూ, వారికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో ఆయన వెంట కరీంనగర్ సీపీ గౌష్ ఆలం పలువురు పోలీస్ ఉన్నతాధికారులు ఉన్నారు.

## ప్రశాంతంగా నీట్ పరీక్ష

### పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

కరీంనగర్ బ్యూరో, మే 3( ప్రజాజ్యోతి )
వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ పరీక్ష (నీట్) ఆదివారం కరీంనగర్ లో ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఆదివారం కరీంనగర్ లోని మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ఆర్ కళాశాల, కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్




సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వహణ తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా కరీంనగర్లో నిర్వహించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లతో వసతులు అభ్యర్థుల హాజరు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్లో ఏడు కేంద్రాల్లో పరీక్షలుజరిగాయని, మొత్తం 2928 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారనీ. అందులో 2865 మంది హాజరు కాగా 63 మంది గైర్హాజరయ్యారనీ తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాలలో 725 మంది అభ్యర్థులు, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజీలో 704 మంది కేంద్రీయ విద్యాలయంలో 376 మందిమహిళా పాలిటెక్నిక్ కాలేజీలో 305 మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో 283 మంది టీజీఎస్ డబ్ల్యు ఆర్ చింతకుంట బాలికల కళాశాలలో 239 మందిసెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో 233 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని పేర్కొన్నారు. అభ్యర్థులను సునిశిత పరిశీలన తర్వాతనే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. పోలీసులు పకడ్బందీగా తనిఖీలు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్ష జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.
పరీక్షకు దరఖాస్తు చేసుకున్న మొత్తం అభ్యర్థుల్లో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు హాజరై పరీక్ష రాశారనీ. హాజరు శాతం సంతృప్తికరంగా నమోదయిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నియమించిన నోడల్ తహసీల్దార్లు పరీక్ష నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారనీ తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖ, ట్రాఫిక్, పోలీసు, మున్సిపల్ శాఖల అధికారులు



సమన్వయంతో పనిచేసి పరీక్ష సజావుగా జరిగేలా సహకరించారనీ కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు 100 శాతం పూర్తైందన్నారు. భౌతిక హాజరు బయోమెట్రిక్ హాజరు వివరాలు పూర్తిగా సరిపోలాయనీ, మొత్తం ప్రక్రియను ఎన్‌టీఏ (NTA) బృందంతో సమన్వయం చేస్తూ జిల్లా యంత్రాంగం పర్యవేక్షణలో పరీక్ష విజయవంతంగా పూర్తయ్యిందనీ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రత వంటి అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పరీక్ష ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# హిందూ ఏక్తా యాత్రతో చరిత్ర సృష్టిద్దాం

- హిందువుల సంఘటనా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి
- ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి యాత్రకు ఆహ్వానించండి
- మండలాల వారీగా వేలాదిమంది ని తరలించాలి

కరీంనగర్ బ్యూరో,మే 03 (ప్రజాజ్యోతి )
కరీంనగర్‌లో ఈనెల 12న నిర్వహించనున్న "హిందూ ఏక్తా యాత్ర"ను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేసి మరోసారి చరిత్ర సృష్టిద్దామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ యాత్రలో చిన్నా, పెద్దా, మహిళలు, యువత, వృద్ధులు అనే తేడా లేకుండా ప్రతి హిందువు భాగస్వామి కావాలని కోరారు. హిందూ సంఘటనా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పే వేదికగా ఈ యాత్ర నిలవాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, వారికి తగిన రవాణా ఏర్పాట్లు చేసి భారీ సంఖ్యలో పాల్గొనేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈనెల 12న నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లు, జన సమీకరణపై ఆదివారం కరీంనగర్‌లో రెండు విడతలుగా సమావేశాలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో గాయత్రినగర్ బ్యాంకెట్ హాల్‌లో జిల్లా నాయకులతో ఉదయం సమావేశం జరగగా, సాయంత్రం జ్యోతినగర్‌లోని శ్రీ మహాశక్తి బ్యాంక్వెట్ హాల్‌లో కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో పాటు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్టీ సీనియర్ నేతలు బాస సత్యనారాయణ, డి. శంకర్, కోమాల ఆంజనేయులు, గుగ్గిళ్ల రమేష్, నల్లాల ఒదేలు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్, ప్రచారం మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ప్రతి వార్డు, డివిజన్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, వాల్





రైటింగ్ చేపట్టాలని సూచించారు. రేపటి నుంచే మండలాలు, గ్రామాలు, పోలింగ్ బూత్‌ల వారీగా సమావేశాలు నిర్వహించి ప్రజలను యాత్రలో భాగస్వాములను చేయాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన హిందూ సమ్మేళనాలు విజయవంతమైన నేపథ్యంలో అదే స్ఫూర్తితో ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని బండి సంజయ్ అన్నారు. మండలాల నుంచి అధిక సంఖ్యలో యువతను తీసుకురావడం ద్వారా హిందుత్వ భావజాలం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.పండుగ వాతావరణంలో యాత్ర నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకుని పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. యాత్రపై విస్తృత ప్రచారం నిర్వహించాలని పార్టీ నాయకులకు సూచించారు. ముఖ్యంగా ప్రతి వార్డు, గ్రా మం, మండలంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు బొట్టు పెట్టి యాత్రకు ఆహ్వానించాలని చెప్పారు. "మే 12న సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ వైశ్యా భవన్ నుంచి హిందూ ఏక్తా యాత్ర ప్రారంభమవుతుందనే విషయం ప్రతి ఒక్కరి మదిలో నిలిచేలా ప్రచారం చేయాలి" అని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా

## మంథనిలో జె కె ఏ షోటో ఖాన్ కరాటే గ్రేడింగ్ టెస్ట్

మంథని, మే 03 (ప్రజాజ్యోతి): మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మి భారతి ఫంక్షన్ హల్ లో శనివారం విద్యార్థులకు మంథని షోటో ఖాన్ కరాటే గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. కరాటే మాస్టర్ కోంఢ్ర నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఈ టెస్ట్ లో 40 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. గ్రేడింగ్ టెస్ట్ జెకెప షోటో ఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా షోటో ఖాన్ ఇనిస్టూట్ కరాటే క్రీడాకారుల్లో చదువులో ప్రతిభ కనబరిచి పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన వడ్లకొండ శ్రీనిత 576, అక్షిత 560, సాయి కారుణ్య 525, మౌనిక 508 ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో హాసిని 458, మణిదీపిక 420, విద్యార్థులను సన్మానించారు.



ముఖ్య అతిథులుగా మంథని మున్సిపల్ 2 వార్డు కౌన్సిలర్ నూకల కమల్, మాజీ మార్కెట్ కమిటి చెర్మన్ అజీమ్ ఖాన్, సీనియర్ కరాటే మాస్టర్ మారగోని శంకర్ గౌడ్, సంజీవ్, రాజేందర్ లు అభినందనలు తెలిపారు.

## సామాజిక సేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్న..తూడి లచ్చన్న.

### సమాజమే కుటుంబం అనే భావన.

గంగాధర మే 03:(ప్రజా జ్యోతి):
గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త తూడి లచ్చయ్య (లచ్చన్న) పలు సేవా కార్యక్రమాలు చేస్తూ చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నత పేరును సంపాదించుకున్నారు. లచ్చయ్య నియోజకవర్గ వ్యాప్తంగా పలు ఆలయాల నిర్మాణానికి మరియు అభివృద్ధికి విరాళాలు అందజేశారు. అంతే కాకుండా ప్రజలు ఎవరైనా అనారోగ్యంతో లేదా ప్రమాద వశాత్తు ఇబ్బందులు ఎదురుకొంటే చేయూత నివ్వడం తన నైజాం. నియోజకవర్గంలో సామాన్యులు,



కుటుంబ పెద్దలు ఎవరైనా మృతి చెందిన విషయం లచ్చయ్య దృష్టికి వస్తే తప్పకుండా హాజరై కుటుంబీకులకు అండగా నిలుస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ పేరును సంపాదించుకున్నాడు. నిరుపేద ఆడబిడ్డల పెళ్ళిలకు అన్ని తను అయ్యి ఓ అన్నగా అండగా ఆయన ఉంటున్నాడు. అలాగే తమ సొంత గ్రామంలో ఆడ పిల్ల బంగారు తల్లి అనే పేరుతో మల్లాపూర్ గ్రామంలో ఆడపిల్ల ఏ గడపాలో పుట్టిన వారి పేరు పై 5,000/- రూపాయలు పోస్ట్ ఆఫీసు ద్వారా సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా ఆయన ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఇలాంటి ఉత్తమ పనులు చేసే ఆయనను నియోజవర్గం ప్రజలు ప్రేమగా పిలిచే పేరు లచ్చన్న..

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

ఇల్లంతకుంట మే 3(ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో గీత విద్యాలయం లో 2002...2005 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి నాగరాజు మృతి చెందగా వారి కుటుంబానికి ఆదివారం రోజు 2002-2005 బ్యాచ్ కి చెందిన మిత్రులు కలిసి 66వేల రూపాయలు నాగరాజు భార్యకి అందజేశారు. మృతుని కుమార్తె పేరు పై 50.000వేల రూపాయలు డిపాజిట్ చేసి మిగతా 16.000వేల రూపాయలు నాగరాజు భార్య కు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో గీత



విద్యాలయం బ్యాచ్ మిత్రులు. ఉపాధ్యాయులు సన బాబు. తూముకుంట రాంలింగారెడ్డి.. పొన్నాల రాజు. కంకణాల శ్రీనివాస్. సందీప్ రెడ్డి. బాలకిషన్. లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు

## దక్షిణ కాశీ వేములవాడలో మరో అద్భుతం.

వేములవాడ,మే,3:ప్రజాజ్యోతి.
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజన్న క్షేత్రం త్వరలో మరో ఆధ్యాత్మిక అద్భుత సోబగును అద్దుకోనుంది భక్తులకు మరియు వేములవాడ ప్రజలకు ఆధ్యాత్మిక అనుభూతిని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే లక్ష్యముతో వేములవాడ పట్టణంలో చేపట్టిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ప్రస్తుతము శరవేగంగా



జరుగుతున్నాయి ఈ ప్రాజెక్టులో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న భారీ శివుడి విగ్రహం నిర్మాణం ప్రస్తుతము చివరి దశకు చేరుకుంది అత్యంత కళాత్మకంగా రూపుదిద్దుకుంటున్న ఈ విగ్రహం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా చుట్టుపక్క జిల్లాల ప్రజల దృష్టిని ఆకర్షిస్తుంది గంభీరమైన రూపంతో ధ్యానముద్రలో ఉన్నట్టుగా కనిపిస్తున్న ఈ శివుని విగ్రహం పూర్తయితే వేములవాడకే తలమానికంగా విలువనుంది మిడి ట్యాంక్ బండ్ పనులు చేరుకోవడంతో రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఇది ఒక పర్యాటక కేంద్రంగా మారనుంది చెరువుగట్టు వెలపరా వాకింగ్ ట్రాక్ పచ్చని చెట్లు కూర్చున్నందుకు వీలుగా బెంచీలు ఏర్పాటు చేస్తున్నారు సాయంత్రం వేళల్లో విద్యుత్ శివుడి విగ్రహం ముందు కనివిందు చేయనున్నాయి ఈ పనులు పూర్తయితే రాజన్న క్షేత్రానికి వచ్చే భక్తులకు కేవలం దర్శనమే కాకుండా మనసుకు ప్రశాంతత నిచ్చే ఒక అద్భుతమైన వేదిక అందుబాటులోకి రానుంది జిల్లా యంత్రాంగం పనులు వేగవంతం చేయడంతో త్వరలోనే ఈ దృశ్యం భక్తులకు సాక్షాత్కరించనుంది

### నేడు నిర్వహించు మెగా జాబ్ మేళాను

# యువత సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

– 93 కంపెనీల భాగస్వామ్యంతో 4000కు పైగా ఉద్యోగ అవకాశాలు లభ్యం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 గంటల నుండి ఎస్.ఆర్.గార్డెన్స్, ఖమ్మంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో సుమారు 93 కంపెనీలు పాల్గొంటున్నాయని, 4000కు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ఐటీ, ఫార్మా, తయారీమార్కెటింగ్, టెలికమ్యూనికేషన్, కస్టమర్ కేర్,లాజిస్టిక్స్ తదితర విభిన్న రంగాల్లో ఈ అవకాశాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.జిల్లాలోని యువతకు నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించడం,నైపుణ్యాలను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించడం ఈ జాబ్ మేళా ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.ఈ నేపథ్యంలో 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఎస్ఎస్సి ,ఇంటర్,ఐటిఐ ,డిప్లొమా,డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, పీజీ తదితర అర్హతలు కలిగిన ప్రతి యువకుడు, యువతి ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.అభ్యర్థులుతమ రెజ్యూమ్‌లతో హాజరుకావడంతో పాటు http://satg.telangana.gov.in/prajapalana వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.యువత ఉపాధి పొందడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటంతో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.ఈ దిశగా జిల్లా పరిపాలన యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విరమణ ఉద్యోగం కే..సేవలకు కాదు..

– విధుల పట్ల అంకిత భావంతో పని చేసిన భవాని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



నేలకొండపల్లి, మే 3 ప్రజా జ్యోతి : పదవి వీరమణ ఉద్యోగాలకే కానీ సేవలకు కాదని...రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని అప్పలనరసింహాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.ఎన్.వి.ఎల్. భవాని ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అదివారం మండల కేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఉపాధ్యాయురాలు గా అనేక మంది విద్యార్థుల జీవితాలను మార్చారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తితో పాటు అనేక ' సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అమె ఉద్యోగం విరమణ పొందినప్పటికీ సేవలు కొనసాగించాలని సూచించారు. అమె 'భర్త దుర్గారావు ఉపాధ్యాయుడు గా, సంఘం ప్రతినిధి గా అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. ఇరువురు ప్రజా సేవలో మరింత సేవలు అందించాలని కోరారు. ఈ సభలో వివిధ ఉపాధ్యాయ సంఘాల "ప్రతినిధులు పాల్గొని ఆమె చేసిన సేవలను ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర యువజన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తొర్తి సురేష్. టి.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఐఎన్‌టియుసి ఎమ్మెల్యే రాగమయి

– ఘనంగా ఐఎన్‌టియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సత్తుపల్లి మే03(ప్రజా జ్యోతి) ఐ.ఎన్.టి.యు.సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, సెక్రటరీ జనరల్ మినిమం వేజెస్ చైర్మన్ జన ప్రసాద్ సూచన మేరకు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వి.ఎన్.ఆర్ కాలనీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 79వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుపుకోవడం ఎంతో అభినందనీయమని, భారతదేశ స్వతంత్రం రాకముందే ఐఎన్టియుసి ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించింది అని,కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసిన ఘనత ఐ ఎన్ టి యు సి కె దక్కిందని అన్నారు. భారతదేశంలో 3 కోట్ల 50 లక్షల పై సభ్యత్వం కలిగిన అతిపెద్ద యూనియన్ ఐ ఎన్ టి యు సి అని, కార్మికుల హక్కుల కోసం యూనియన్ ముందు ఉంటుందని తెలిపారు. కనీస వేతనాల భద్రత, ఉద్యోగ భద్రత, సింగరేణి డిపెండెంట్ కార్మికుల ఉద్యోగాల కోసం,పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం, రిటైర్డ్ ఉద్యోగుల కార్మికుల పెన్షన్ పెరుగుదల కోసం,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా ఇప్పించిన ఘనత ఐ.ఎన్.టి.యు.సికి దక్కిందని అన్నారు. అదేవిధంగా వైస్ ప్రెసిడెంట్ సూచన మేరకు అసిస్టెంట్ సెక్రటరీ ఫిట్ సెక్రెటరీ బాలాజీ,శ్రీధర్ అధ్యక్షతన కిష్టారం ఓసీలో, సి హెచ్ పి ఫిట్ సెక్రటరీ నగేష్ అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, బ్రాంచ్ సెక్రటరీ నాగ ప్రకాష్ నాయకులు సందీప్, హరికుమార్, అశోక్, ఇక్బాల్, సుదర్శన్, శ్రీనివాస్, గోపి, వెంకటేష్, హమీద్, వెంకటేశ్వర్లు, మోరే సుదర్శన్, రామచందర్, షద్రగ్ బాబు, కనకయ్య, బాలు,రాజ్ కుమార్,దాసరి శ్రీనివాస్, రవికాంత్, శ్రీకాంత్, రాజేందర్, సుకురు, షణ్ముఖచారి, కాంటాక్ట్ కార్మికుల ఇంచార్జి సుభాని, దీపక్, శ్రీపాటి శ్రీను, శోభన్ బాబు, తన్నీరు శ్రీనివాస్, ఇతర ఐఎన్టియు ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# నీట్-యూజీ 2026 పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి వైద్య, విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే నీట్–యూజీ 2026 పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్త్, భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి,పరిశీలించారు.ఆదివారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ఆంక్షలు అమలులో ఉంటుందన్నారు.శాంతి నగర్ కాలేజ్, కేంద్రీయ విద్యాలయం సందర్శించిన పోలీస్ కమిషనర్ టౌన్ ఏసీపీ రమణమూర్తి కి పలు సూచనలు చేశారు.



### పాత్రికేయులకు ప్రపంచ

# పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూలస్థభం, ప్రజల స్వరాన్ని వినిపించే ప్రతిబింబం, నిజాన్ని నిగ్గు తేల్చే నిశ్శబ్ద తరంగం,సమాజానికి దారి చూపే జ్ఞానదీపం, సత్యం నిలిచేలా,స్వేచ్ఛ నిలబడేలా అక్షరసేద్యం చేస్తున్న పాత్రికేయులందరికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.




# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షాన అనేది మాటలకే పరిమితం

– కల్లాల్లో 30 రోజులుగా మొక్కజొన్నల బస్తాల దీనా దుస్థితి

– నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి లేదంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం బీఆర్ఎస్ హెచ్చరిక



ప్రజాజ్యోతి ప్రతినిధి :ఖమ్మం చింతకాని, మే 3: "కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షాన ఉంటుందని చెప్పేది మాటలకే పరిమితం అనడానికి నిదర్శనం కల్లాల్లో కొట్టుమిట్టాడుతున్న మొక్కజొన్నల బస్తాల దుస్థితే" అంటూ బీఆర్ఎస్ పార్టీ చింతకాని మండల నాయకులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రైతులకు జరిగిన పంట నష్టం, కరెంట్ షాక్‌తో మృతి చెందిన గేదెల ఘటన, అలాగే కల్లాల్లో 20 నుంచి 30 రోజులుగా నిల్వ ఉన్న మొక్కజొన్నల బస్తాల దుస్థితిపై ఆదివారం కోదుమూరు గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శుక్రవారం చింతకాని మండలంలో చెలరేగిన మంటల్లో చింతకాని గ్రామానికి చెందిన దేశబోయిన వెంకటేశ్వర్లుకు చెందిన ఐదు లక్షల విలువైన ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమైందని, ఆయనకు లక్ష రూపాయల పంట నష్టం కూడా వాటిల్లిందని తెలిపారు. అదే ఘటనలో కొమ్మిని పుల్లయ్య, పొనుగోటి ప్రసాద్ అనే ఇద్దరు రైతులకు చెందిన పంటలు కలిపి 2 లక్షల మేర కాలి బూడిదయ్యాయని చెప్పారు. పంట కాలిపోయి రెండు రోజులు అవుతున్నా ఇప్పటివరకు అధికారులు నష్టం అంచనా వేయలేదని మండిపడ్డారు. వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా నష్టాన్ని అంచనా వేయించి బాధిత రైతులకు ప్రభుత్వమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం, లచ్చగూడెం, తిమ్మినేనిపాలెం, బస్వాపురం గ్రామాల్లో అగ్నికి ఆహుతైన పంటలను కూడా లెక్కించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. ఇక లచ్చగూడెం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల కరెంట్ షాక్‌తో గేదెలు మృతి చెందిన ఘటనపై స్పందిస్తూ, బాధితులకు ప్రభుత్వమే న్యాయం చేయాలని కోరారు.కాటాలు వేసి 20 నుంచి 30 రోజులు గడుస్తున్నా ఇంకా కల్లాల్లోనే మొక్కజొన్న బస్తాలు ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే వాటిని గమ్యస్థానానికి చేర్చాలని అన్నారు. బస్తాలు,లారీల కోసం టెండర్ వేసిన వ్యక్తులు ఏమయ్యారని,ఓట్లప్పుడు వీధులు తిరిగిన నాయకులు ఎక్కడికి వెళ్లారని నిలదీశారు. ప్రభుత్వ అలసత్వం వల్ల దళారులు తక్కువ ధరకు ధాన్యం కొంటున్నారని ఆరోపించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామని చింతకాని మండల బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంకెన రమేష్, బొడ్డు వెంకట రామారావు, బొగరపు రాంబాబు, చిట్టినగర్ రాంబాబు, గురజాల హనుమంతరావు, గడ్డం శ్రీనివాసరావు, పొనుగోటి రత్నాకర్, వంకాయలపాటి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యవసాయంపై ప్రణాళిక లేదు

- చలనం లేని చెత్త దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులకు లేని ఉపయోగం
- రైతుల పోరాటంతోనే కొనుగోలు కేంద్రాలు వచ్చాయి
- మళ్లీ రైతుల పోరాటంతోనే కొనుగోలు కేంద్రంలో బస్తాలు కదులుతాయి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు
- కొనుగోలు కేంద్రంలో కాటా వేసి తరలించకుండా ఉన్న బస్తాలను పరిశీలిస్తున్న పోతినేని, బొంతు
- ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను నాయకులకు వివరించిన రైతులు..





బోనకల్, మే 3 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యవసాయంపై చిత్తశుద్ధి లేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు మండిపడ్డారు. రైతుల పంటను కొనుగోలు చేయలేని చెత్త, చేతకాని, దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యవసాయ రంగంపై ఏమాత్రం ప్రణాళిక లేదని, రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. మండల పరిధిలోని లక్ష్మీపురం, రావినూతల సొసైటీ పరిధిలోనే కొనుగోలు చేసి కల్లాలలో నిల్వ ఉన్న మొక్కజొన్న బస్తాలను, కల్లాలలో ఉన్న మొక్క జొన్నలను ఆదివారం పోతినేని సుదర్శన్ రావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, రైతులతో కలిసి ఆదివారం పరిశీలించారు. అనంతరం గోవిందాపురం ఎల్, రావినూతల మొక్కజొన్న రైతులు తమ బాధలను వారికి వివరించారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ మొక్కజొన్నలను కొనుగోలు చేయకుండా తమను కొనుగోలు కేంద్రం అధికారులు, ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను వారికి వివరించారు. తామే బస్తాలు తెచ్చుకుంటున్నామని చివరికి లారీలు కూడా తామే తెచ్చుకుంటున్నామని రైతులు వారికి వివరించారు.రైతుల సమస్యలను వారు సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ.. రైతుల పోరాట ఫలితంగానే బోనకల్ మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారన్నారు. కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఎంతో ఆర్భాటంగా ప్రారంభించి ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రకటించారన్నారు. కానీ మొక్కజొన్నలను కొనుగోలు చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఘాటుగా విమర్శలు వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి తప్పుకొని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం లో మొక్కజొన్న రైతుల పరిస్థితి ఈ విధంగా ఉండటంతో ప్రతి రైతు కన్నీరు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా నియోజకవర్గాలలో పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థమవుతుందన్నారు. రైతులే బస్తాలు కొనుగోలు చేసుకుని తెచ్చుకుంటున్నారని, చివరకు లారీలను కూడా రైతులే కిరాయి చెల్లించి తెచ్చుకునే దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిందని విమర్శించారు. లారీ డ్రైవర్ బస్తా కి రూ. 40 రూపాయలు వసూలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు కళ్ళు లేవా? ఉంటే ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మాట్లాడితే ముఖ్యమంత్రి ఫీచర్ సిటీ అంటున్నారని, రైతుల గురించి పట్టించుకోవటం లేదని విమర్శించారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఊక దంపుడు ఉపన్యాసాలు చేసిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో రైతులకు అన్నీ కష్టాలనే ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బోనకల్ మండలంలో కొనుగోలు కేంద్రాల పరిధిలో కల్లాలలో వేలాది బస్తాలు, మొక్కజొన్నలు ఉన్నాయన్నారు. ఒకవైపు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుంటే రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అయినా ప్రభుత్వం చలించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కొరత, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల కొరత, మొక్కజొన్నల కొనుగోళ్ళు పై పరిమితి విధిస్తూ రైతులను ఆర్థికంగా తీవ్రంగా నష్టపరుస్తుందని విమర్శించారు. ఆరు గాలం అనేక కష్టాలు పడి పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి తెలియజేస్తుందన్నారు. గోడౌన్ల సౌకర్యం కల్పించవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా అని ఆయన ప్రశ్నించారు. రైతులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలకు గతంలో ఏ గతి పట్టిందో కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా భవిష్యత్తులో అదే గతి పడుతుందని ఆయన హెచ్చరించారు. రోజు రోజుకి వాతావరణంలో వస్తున్న మార్పులకు అన్నదాతలు తీవ్ర ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, అయినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, రెవిన్యూ శాఖ మంత్రి జిల్లాలో ఉన్నప్పటికీ రైతులకు జరిగిన ఉపయోగం మాత్రం శూన్యం అన్నారు.రైతులందరూ కదిలితేనే బోనకల్ మండలానికి మొక్కజొన్న కనుగోల కేంద్రాలు మంజూరయ్యాయని, మరల రైతులు కదిలితేనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలు కదులుతాయని, రైతుల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వారి వెంట గోవిందాపురం ఎల్ సర్పంచ్ మంద కరుణ, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ, రైతులు మాదినేని వీరభద్రరావు, జొన్నలగడ్డ సునీత, ఏడునూతల లక్ష్మణరావు, దొండపాటి సత్యనారాయణ, జోనిబోయిన గురవయ్య, ఎర్రగాని నాగరాజు, షేక్ నన్నేసాహెబ్, గుగులోత్ నరేష్, గుద్దూరి ఉమ, గుద్దురి వెంకట నరసయ్య రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జిల్లా ఐయన్‌టీయుసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు

# అధ్యక్షతన ఘనంగా ఐయన్‌టీయుసీ ఆవిర్భావధినోత్సవం

– ముఖ్యఅతిథిగా హాజరై ఐయన్‌టియుసి జండాను ఎగురవేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. జిల్లా, నగర ఐ యన్ టి యు సి బాధ్యుల ప్రమాణ స్వీకార జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు అధ్యక్షతన ఐ యన్ టి యు సి ఆవిర్భావధినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించనైనది.ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఐ యన్ టి యు సి జెండాను ఎగురవేసినారు,అనంతరం జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు,జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,కార్పొరేటర్ కమర్తపుమురళీ,పాల్వంచ కృష్ణ మరియు ఐ యన్ టి యు సి వివిధ విభాగాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, ఐ యన్ టి యు సి శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఐ యన్ టి యు సి జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కొత్తా సీతారాములు కి ఐ యన్ టి యు సి సోదర సోదరీమణులకు ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.నిరంతరం ఐ యన్ టి యు సి శ్రేణులకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఖమ్మం కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ కార్మిక సోదర సోదరీమణులకు ఐ యన్ టి యు సి ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గతంలో ఐ యన్ టి యు సి శ్రేణులకు అందుబాటులో ఉన్నామని,ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామన్నారు.అనంతరం జిల్లా, నగర ఐ యన్ టి యు సి నూతన కమిటీ బాధ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.తదనంతరం శ్రమశక్తి అవార్డ్ గ్రహీత కొత్తా సీతారాములు, మిషన్ భగీరథ శ్రమశక్తి అవార్డ్ గ్రహీత తలారి రాములు ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు శ్రేణులతో కలిసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, గజ్జి సూర్యనారాయణ మహ్మద్ ఫజల్,కలిమేల భద్రం,కొంగర సంగయ్య,రత్నాకర్,కోసూరి ప్రసాద్ , యం ఎస్ ఎన్ రెడ్డి,సిద్ధాల గణేష్,రంగధం, ఎస్ వి రమణ,హనుమంతరావు,హరిబాబు,రామగిరి సాంబశివరావు,అమ్మాజీ,పూతగాని రమణ, అంజు బేగం,వీరేంద్ర రెడ్డి, సైదులు ,వివిధ హోదాలలో ఉన్న ఐ యన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

## "కాంగ్రెస్ నేతలు చిప్ప పట్టుకుని ఢిల్లీ వెళ్తున్నారు": ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :

ఈ నెల 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ కు రానున్నారు ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిజెపి కార్యాలయంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు...."తెలంగాణ రాజకీయాల్లో నిధుల రగడ ముదురుతోంది. కేంద్రం వర్సెస్ రాష్ట్రం అన్నట్లుగా సాగుతున్న మాటల యుద్ధంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి




సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నిధులపైనే బతుకుతోందని, కాంగ్రెస్ నేతలు చిప్ప పట్టుకుని ఢిల్లీ వెళ్తున్నారంటూ ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి."బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడి పెంచారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకులు నిధుల కోసం చిప్ప చేతబట్టుకుని ఢిల్లీ వీధుల్లో తిరుగుతున్నారని, కేంద్ర మంత్రుల కాళ్లవేళ్ల పడుతున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణలో రైతు ఇంకా బతికున్నాడంటే అది కేవలం మోదీ ప్రభుత్వం పుణ్యమేనని ఆయన స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, ఆ నిధులన్నీ కేంద్రమే ఇస్తోందని గుర్తు చేశారు."కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన ఈ 'చిప్ప' వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఎలా స్పందిస్తాయో చూడాలి. మొత్తానికి నిధుల అంశం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది."

## యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

వేసవి సెలవులు, ఆదివారం కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. సుమారు 40వేల మంది భక్తులు స్వయంభువులను దర్శించుకోగా, ప్రత్యేక దర్శనానికి గంట సమయం, ధర్మదర్శనానికి 2గంటల సమయం పట్టింది. ప్రధానాలయం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, ప్రసాద టికెట్ కౌంటర్లు, విక్రయశాలల వద్ద భక్తుల సందడి నెలకొంది. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.41,81,364 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈవో జే.భవానీశంకర్ తెలిపారు.

## తెలంగాణలో బోటింగ్‌పై కఠిన నిబంధనలు

మధ్యప్రదేశ్‌లోని బార్గి రిజర్వాయర్‌లో ఇటీవల జరిగిన ఘోర పడవ ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. పర్యాటకుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలోని అన్ని బోటింగ్ కేంద్రాల్లో కఠినమైన భద్రతా చర్యలను అమలు చేయాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థనిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో పర్యాటకుల రద్దీ పెరుగుతున్నందున, బోటింగ్ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇకపై ఏ చిన్న పొరపాటు జరిగినా



సంబంధిత యూనిట్ మేనేజర్లు, ఇన్‌ఛార్జ్‌లే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. వారాంతాలు, సెలవు దినాలు, పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అధికారులు తప్పనిసరిగా బోటింగ్ యూనిట్ల వద్ద భౌతికంగా హాజరు కావాలని ఆదేశించింది. బోట్లలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం (ఓవర్ లోడింగ్), ప్రయాణికులకు లైఫ్ జాకెట్లు అందించకపోవడం వంటి ఉల్లంఘనలను ఏమాత్రం సహించేది లేదని ప్రభుత్వం తేల్చిచెప్పింది. నిబంధనలు అతిక్రమించిన వారిపై సస్పెన్షన్‌తో సహా కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నప్పుడు బోటింగ్ సర్వీసులను తక్షణమే నిలిపివేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రతి బోటింగ్ యూనిట్‌లో ప్రథమ చికిత్స కిట్లు, రెస్క్యూ పరికరాలు, అత్యవసర ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని ఆదేశించింది. ప్రయాణికుల భద్రతే తమకు ముఖ్యమని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ కొత్త మార్గదర్శకాలను జారీ చేశామని అధికారులు తెలిపారు.

## ఆదిలాబాద్ సిసిఐ పునః ప్రా రంభం పై ఎంపీ, ఎమ్మెల్యే లు స్పష్టత వెల్లడించాలి

### మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో,మే 3, (ప్రజా జ్యోతి)

గత కొన్ని సంవత్సరాలుగా మూసి ఉన్న ఆదిలాబాద్ సి మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇం డియా (సిసిఐ) పరిశ్రమ పునః ప్రారంభం పై ఆదిలాబాద్ ఎం పీ గోడం నగేష్, ఎమ్మెల్యే పా యల్ శంకర్ స్పష్టతను ఇవ్వా లని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న డిమాండ్ చేశారు.




ఆదిలాబాద్ అభివృద్ధి వెనకా ల అసలు రహస్యం ఏమిటి అనే అంశంపై పట్టణంలోని యాదవ సంఘం భవనంలో ఆదివారం "సీసీ పరిశ్రమ కొత్త పరిణామాలు – మన కర్త వ్యం" అనే చర్చా వేదికను ఏ ర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి మాజీ మంత్రి జోగు రామ న్న ముఖ్య అతిథిగా హాజరై తన అభిప్రాయాలను వెల్లడిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీఐ భూ ని ర్వాసితులకు న్యాయం చేస్తూ సీసీ పరిశ్రమల పునః ప్రారం భం పై స్పష్టమైన ప్రకటనను ఎంపీ, ఎమ్మెల్యేలు మీడియా ముఖంగా వెల్లడించాలని డి మాండ్ చేశారు. పరిశ్రమ పున రుద్ధరణతో యువతకు ఉపా ధి అవకాశాలు లభించడంతో పాటు అనేక కుటుంబాలు జీ వనోపాధి పొందుతాయని తెలిపారు.

ప్రస్తుతం ఉన్న పరి శ్రమను తుక్కు కింద అమ్మే ప్రయత్నాలు చేస్తే ఎట్టి పరిస్థి తుల్లోనూ సహించబోమని హె చ్చరించారు. అవసరమైతే భూ నిర్వాసి తులతో కలిసి ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లను ము ట్టడి చేస్తామని తెలిపారు. అలాగే మున్సిపాలిటీకి సం బంధించిన రూ.5 కోట్ల నిధు లు పెండింగ్‌లో ఉండటంపై ప్రశ్నించారు. సమస్యలు పరి ష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపడతామని చెప్పారు.ఈ చర్చా వేదికలో విజ్జగిరి నారాయణ (సీసీఐ సాధన కమిటీ కో-కన్వీనర్), కో-కన్వీనర్లు కొండ రమేష్, బండి దత్తాత్రి, మునిగేల నర్సింగ్, అరుణ్ కుమార్, బీడీ చారి (కాంగ్రెస్), లంక రాఘవులు, కిరణ్ (సీపీఎం), అరుణ్ కుమార్ (సీపీఐ), రత్నపురి రమేష్ (బీఎస్పీ), వెంకట్ నారాయణ (న్యూ డెమోక్రసీ), రైతు సంఘం నా యకులు లోకారి పోశెట్టి, మె ట్టు ప్రహ్లాద్, భూ నిర్వాసితు లు అరుణ్, కస్తాల ప్రేమల, బొల్లు ఈశ్వర్, ఉజిగిరి విట్టల్, యువజన సంఘం సభ్యులు ఎర్రం నర్సింగ్, బుట్టి శివా, న వతె శ్రీనివాస్ తదితరులు సు మారు 60 మంది పాల్గొన్నా రు.

## రైతన్నకు కన్నీళ్లు మిగిల్చిన వాన..

మొదటిపేజీ తరువాయి..

ఎగిరిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు గంట పాటు భారీ వర్షం కురవడంతో జన జీవనం కాసేపు స్తంభించింది. మహబూబ్‌నగర్ జిల్లా కురవి మండలం సూదనపల్లిలో విషాదం చోటుచేసుకుంది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో పిడుగుపడి కార్మికుడు మృతిచెందాడు. కొనుగోలు కేంద్రంలో కూలిపోయింది. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో రైతులు రోడ్లపై ఆరబోసుకున్న వడ్లు తడిచి ముద్దయ్యాయి. తిరుమలగిరి (సాగర్), పెద్దవూర, గుర్రంపోడు మండలాల్లో ఆకాశం మేఘావృతమై స్వల్ప జల్లులు కురిశాయి. ఈదురుగాలుల ధాటికి పలుచోట్ల చెట్లు, కొమ్మలు విరిగిపడి రాకపోకలకు అంతరాయం కలిగింది.



ధాన్యంపై టార్పాలిన్లు కప్పుడుతుండగా పిడుగుపాటు సంభవించింది. ఈ క్రమంలోనే అక్కడ పనిచేస్తున్న నీలం వెంకన్న ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఇద్దరు రైతులు అస్వస్థతతకు గురయ్యారు.ద్ధిపేట జిల్లాలోని హుస్నాబాద్ లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. దీంతో హుస్నాబాద్ మార్కెట్ యార్డులో ధాన్యం, మొక్కజొన్న తడిసిముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షార్పణం అవ్వడంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మార్కెట్ అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ధాన్యం తెచ్చి 15 రోజులు దాటినా కొనుగోలు చేయట్లేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలు కురిసి ధాన్యం తడుస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఈదురుగాలుల బీభత్సం సృష్టించింది. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. నిడమనూర్ మండలం బంకాపురం గ్రామంలో బలమైన ఈదురుగాలులు వీయడంతో రాములు అనే వ్యక్తి ఇంటి పై రేకులు ఎగిరిపోయాయి. అనుముల మండలం అంగడి బజార్‌లో ఈదురుగాలులతో విద్యుత్ స్తంభం వాతావరణం చల్లబడటంతో రైతులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా పలుచోట్ల భారీ ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. కొన్ని రోజులుగా ఎండలకు ఇబ్బందిపడ్డ ప్రజలకు కొంత ఉపశమనం కలిగింది. ఈదురుగాలులకు పలు గ్రామాల్లో ఇళ్ల పైకప్పు రేకులు ఎగిరిపోగా.. పలు చోట్ల చెట్లు, మామిడి చెట్లు కూలిపోగా.. పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో చాలా చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కోదాడ, యాదాద్రి జిల్లాలో బలమైన గాలులకు మామిడి పంట దెబ్బతింది. కాతకు వచ్చిన మామిడి కాయలు కిందపడ్డాయి.హాలియాలోని వజ్రతేజ రైస్ ప్రైవేట్ లిమిటెడ్ ఓపెన్ ఏరియాలో గాలివాన బీభత్సం సృష్టించింది. రైస్ మిల్లులో నిలిపి ఉంచిన ధాన్యంతో కూడిన లారీలపై పట్టాలు ఎగిరిపోయాయి. దీంతో ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు రైతులు కవర్ల కోసం పరుగులు పెట్టారు. పంట చేతికొచ్చే తరుణంలో ప్రకృతి ప్రకోపంతో దిక్కుతోచని స్థితిలో రైతులు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## త్వరలో మంత్రివర్గ విస్తరణ!?

### పలువురు మంత్రులపై వేటు పడే చాన్స్! వారి వ్యవహారశైలిపై అధిష్ఠానం అసంతృప్తి మరో ఇద్దరికి మంత్రివర్గంలోకి అవకాశం! నివేదిక సిద్ధం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి!!

మంత్రివర్గ ప్రక్షాళన, విస్తరణకు మరింత సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, ప్రత్యేకించి కేరళలో యూడీఎఫ్‌కు మెజార్టీ వస్తే ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రి ఎవరన్నది తెలిసిన తర్వాతే కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై దృష్టి చూపే అవకాశం ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి మాటకే ఆమోద ముద్ర వేసే అవకాశం ఉన్నప్పటికి కొందరు మంత్రుల వ్యవహారశైలిపై అధిష్ఠానం అసంతృప్తితో ఉన్నందున వారిని మార్చాలని సూచించివచ్చని తెలుస్తోంది.మంత్రివర్గంలోకి మరో ఇద్దరిని తీసుకోవడానికి అవకాశం ఉంది. ఒక స్థానాన్ని ఎస్టీలకు కేటాయించే సౌకర్యం కూడా ఉంది. బాలూనాయక్, రామచంద్రునాయక్ తదితరులు ఈ వర్గం నుంచి మంత్రి పదవిని ఆశిస్తున్నారు. రామచంద్రునాయక్‌ను డిప్యూటీ స్పీకర్ పోస్టుకు గత సంవత్సరంలోనే ఖరారు చేశారు. కానీ అది శాసనసభలో ఎంపిక జరగలేదు. గత అసెంబ్లీ సమావేశాల సమయంలో డిప్యూటీ స్పీకర్ కార్యాలయాన్ని కూడా అసెంబ్లీ సిద్ధం చేశారు. కానీ సోదరుల విషయంలో అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకొనే అవకాశమున్నట్లు అర్థమవుతుంది. మంత్రివర్గంలో అవకాశం కోసం ఎదురు చూస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్‌రావు కూడా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టలేదు. క్యాబినెట్ హోదాలో ఈయనను ఛైర్మన్‌గా నియమిస్తూ ఇంతకముందే ఉత్తర్వులిచ్చారు.మల్‌రెడ్డి రంగారెడ్డి, మదన్‌మోహన్ రావు, రామ్మోహన్‌రెడ్డి మంత్రివర్గంలో చోటుకోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు మంత్రివర్గంలో ఉన్న వారిలో కొందరి పనితీరుపై అధిష్ఠానం అసంతృప్తితో ఉందని, ఒకరిద్దరిని మార్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఒకవేళ మార్చితే అదే సామాజిక వర్గం నుంచి మరొకరికి అవకాశం కల్పించవచ్చు. ఈ విషయంలో కొన్ని కీలక శాఖల్లో మార్పు జరగవచ్చని కూడా ప్రచారం ఉంది. హోం శాఖను ఓ సీనియర్ మంత్రికి అప్పగించవచ్చని, ఇతరుల శాఖల్లో కొన్ని మార్పులుండ వచ్చు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి తెలంగాణ క్యాబినెట్‌లో ప్రాతినిథ్యం లేదు. మరోవైపు ఉమ్మడి



File Photo

అది మధ్యలోనే ఆగిపోయింది. మరో స్థానం కోసం ఎవరిని ఎంపిక చేస్తారనేది ప్రశ్నార్థకంగా ఉంది.ఉమ్మడి నిజామాబాద్ నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేరు. మాజీ మంత్రి సీనియర్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సంక్షేమ-అభివృద్ధి పథకాల అమలుకు సలహాదారుగా క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్నారు.

మంత్రివర్గ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితునిగా ఉన్నారు. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవడానికి చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ పలు కారణాల వల్ల గతంలో అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. మళ్లీ ఆయన పేరు ముందుకు రావొచ్చు. ఇదే జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మంత్రివర్గంలో భాగం కల్పిస్తారనే ప్రచారం ఉన్నా కూడా 'మా ఇద్దరి (సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్ కుమార్‌గౌడ్) ఆధ్వర్యంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. గతంలో వైఎస్-డీఎస్ లాగా మా జోడి పని చేస్తుంది అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సభల్లో పేర్కొన్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.మంత్రివర్గ విస్తరణలో తనకు తప్పక అవకాశం లభిస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అంటున్నారు.

ఇప్పుడు ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రిగా ఉన్నారు. ఇద్దరికీ మంత్రివర్గంలో చోటు కల్పించడానికి రాహుల్ వ్యతిరేకత వ్యక్తం చేశారని గతంలోనే ప్రచారం జరిగింది. అయితే కోమటిరెడ్డి ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, సీతక్క మంత్రులుగా ఉన్నారు. నిజామాబాద్ నుంచి సీనియర్ ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం క్యాబినెట్ హోదాలో ప్రభుత్వ సలహాదారుగా ఉన్నారు.

ఆయనను మంత్రిగా తీసుకుంటారా లేక ఇదే జిల్లాకు చెందిన పీసీసీ చీఫ్, రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు అయిన మహేశ్‌కుమార్ గౌడ్‌కు మంత్రి పదవి దక్కుతుందా అనేది ఆసక్తికరంగా మారింది.

అయితే రేవంత్ మాత్రం మహేష్ గౌడ్‌ను పార్టీ పరంగానే ప్రయోజనం కోసం పీసీసీ అధ్యక్షుడిగానే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి విజయం సాధించాలంటే మహేష్ గౌడ్ లాంటి నేత పార్టీ సారథిగా ఉండాలని రేవంత్ భావిస్తున్నారు.మంత్రివర్గ విస్తరణతో పాటు కొన్ని కీలక శాఖల్లో మార్పులు జరగనున్నాయని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డికి అదనపు బారంగా మారిన కీలకమైన హోం శాఖ బాధ్యతను ఒక సీనియర్ మంత్రికి అప్పగిస్తారని పార్టీలోనూ వినిపిస్తోంది. ఇప్పటికే విద్యాశాఖ మంత్రిగా రేవంత్ ఉన్నప్పటికీ.. టెన్త్, ఇంటర్ ఫలితాలు ప్రభుత్వ సలహాదారు కేశవరావు విడుదల చేశారని తెలిసిందే. కేరళ ఎన్నికల ఫలితాల తర్వాతే తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనపై కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. కనుక కేబినెట్ విస్తరణకు మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

## శ్రీ నల్ల పోచమ్మను దర్శించుకున్న తీన్మార్ మల్లన్న

కౌడిపల్లి ప్రజా జ్యోతి మే3 రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న ( నవీన్ కుమార్ ) ఆదివారం మండల పరిధిలోని తునికి నల్ల పోచమ్మ దర్శించుకున్నారు ఆలయ ఈవో రంగారావు స్వాగతం పలికి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ తరపున తీన్మార్ మల్లన్న శాలువాలతో సత్కరించారు కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు .

భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.

ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు, తీన్మార్ మల్లన్న అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967